


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

సోమవారం | 9 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 110

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం, అష్టమి పూర్తి, విశాఖ పూరి, వర్జ్యం మ.12.01 నుంచి 1.46 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

## భారతీయ ప్రవాసులు

# సజీవ వారధులు

- అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచిఉంటారు
- ఈ దేశాన్నిసందర్శిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చుకున్నా
- ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ఫ్రేమ్‌వర్క్ ఆవిష్కరణ
- డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయన్న ప్రధాని
- మలేషియా పర్యటనలో ప్రధాని మోడీకి అరుదైన గౌరవ వందనం..!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్‌లో, ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. తన పర్యటన మొదటి రోజున, ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ఉమ్మడి విలువలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మీరు నన్ను, నా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన తీరుకు, ఈ కొన్ని గంటల్లో సాంప్రదాయ ఆచారాలను పక్కనపెట్టి మలేషియా జీవితాన్ని చాలా అందంగా ప్రదర్శించిన తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు." "మీరు నిర్వహించిన అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచి ఉంటుంది" అని ప్రధాని మోదీ అన్నారు. "దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.




## భూపాలపల్లి జిల్లా

# ఎక్కడికీ పోదు

- విష ప్రచారాలను నమ్మొద్దు
- ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలి
- సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఆత్మగౌరవం పెంచుతాం
- గోదావరి పరివాహకాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదనీ విష ప్రచారాలను నమ్మొద్దని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి బాట బహిరంగ సభలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందినవారని గుర్తు చేశారు. తొలి, మలి తెలంగాణ ఉద్యమాల్లో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారని, తెలంగాణ సాధనలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కర్త, క్రియగా వ్యవహరించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డని, నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు దేశానికే ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పోరాడారని తెలిపారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనే తప్పుడు విష ప్రచారం జరుగుతోందని, రాష్ట్రంలో ఏ జిల్లాను రద్దు చేయడం గానీ, కొత్త జిల్లా ఏర్పాటు గానీ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత

- దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత
- రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం
- మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
- షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం




# మున్సిపోల్స్ టార్గెట్

- ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్
- గడప గడపకు తిరుగుతున్న ఎంఎల్‌ఏలు, పలువురు మంత్రులు
- ఇందిరమ్మ ఇండ్లు సహా అన్ని కార్యక్రమాలను అమలు చేస్తామని భరోసా
- బీఆర్ఎస్ నేతలపై ఘాటు విమర్శలు

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎంఎల్‌ఏలు ముమ్మరంగా ప్రచారం చేస్తుంటే.. ఇటు విపక్షాలు అధికార పార్టీపై కారాలు మిర్యాలు నూరుతు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో వెనక్కి తగ్గబోయేది లేదని అటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం చేస్తుంటే ఇటు ఎంఎల్‌ఏలు తమ వంతుగా ఆయా నియోజక వర్గాలలో చేపట్టిన అభివృద్ధి పై ప్రచారం చేస్తు వస్తున్నారు. ఉదా..నల్లగొండ జిల్లానే తీసుకుంటే అక్కడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండను ఒక సాదాసీదా పట్టణం నుండి అత్యాధునిక 'మహానగరంగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.




# ఇంకా 50 రోజులే

- వామపక్ష తీవ్రవాదం ఏరివేతకు సమీపిస్తున్న గడువు
- 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ




ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఈ డెడ్లైన్ సమీపిస్తున్న వేళ.. ఛత్తీస్గఢ్లోని రాయ్పుర్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## 13 సార్లు భారత్కు

# పాక్ ఏజెంట్




- కాంగ్రెస్ ఎంపీ, ఆయన భార్యతో సన్నిహిత సంబంధాలు
- కాంగ్రెస్ ఎంపీపై అసోం సీఎం కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్కు పాకిస్థాన్తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు బీఆర్ఎస్‌కు

# ఓటు వేయాలా?

- ఈ పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వలేదు
- ప్రతి పైసా పోగు చేస్తాం.. పేదలకు పంచుతాం
- పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం
- అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు
- డిప్యూటీ సీఎం భట్టి

మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారు.. వారికి ఎందుకు ఓటు వేయాలని పట్టణ ప్రజలంతా ప్రశ్నించండి, ఆలోచించండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు వారికి ఓటు వేయాలా? మనందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు వారికి ఓటు వేయాలా అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఇక చాలు వారి పరిపాలన ముగిసిపోయింది అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక ఇల్లు కానీ ఒక ఇంటి స్థలం కానీ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో

# తగ్గేది లేదు

- ఇందిరమ్మ చీరల్లో ఆడబిడ్డల ఆనందం చూస్తే తెలంగాణ ప్రగతి తేజస్సు కనిపిస్తోంది
- పలు సర్వే నెంబర్లలో ఉన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గదుల వసతి సముదాయంతో పాటు ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించగా వారితో కలిసి పాల్గొన్నారు.




## ఎఫ్‌స్టీన్ ఫైల్స్‌లో

# దలైలామా



- ఇంకా ఎన్ని సంచలనాలు వెల్లడి కానున్నాయో?
- కళ్ళముందు కనిపిస్తున్న గొప్ప వ్యక్తుల నీలి లీలలు
- ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఎఫ్‌స్టీన్ వ్యవహారం

వివరాలు-6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మున్సిపోల్స్ టార్గెట్



● ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ● గడప గడపకు తిరుగుతున్న ఎంఎల్ఏలు, పలువురు మంత్రులు
● ఇందిరమ్మ ఇండ్లు సహా అన్ని కార్యక్రమాలను అమలు చేస్తామని భరోసా ● బీఆర్ఎస్ నేతలపై ఘాటు విమర్శలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎంఎల్ఏలు ముమ్మరంగా ప్రచారం చేస్తుంటే.. ఇటు విపక్షాలు అధికార పార్టీపై కారాలు మిర్యాలు నూరుతు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో వెనక్కి తగ్గబోయేది లేదని అటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం చేస్తుంటే ఇటు ఎంఎల్ఏలు తమ వంతుగా ఆయా నియోజక వర్గాలలో చేపట్టిన అభివృద్ధి పై ప్రచారం చేస్తు వస్తున్నారు. ఉదా..నల్లగొండ జిల్లానే తీసుకుంటే అక్కడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండను ఒక సాదాసీదా పట్టణం నుండి అత్యాధునిక 'మహానగరంగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. అందులో భాగంగానే నల్లగొండను కార్పొరేషన్‌గా మార్చుకున్నామని, ఈ అభివృద్ధి యజ్ఞంలో మన భాగస్వామ్యం చారిత్రాత్మకం కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొదటి మహిళా మేయర్ గా చైతన్య శ్రీనివాస్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే శ్వాసగా పనిచేసే బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతుల సేవలు నగరానికి ఎంతో అవసరమని చెప్పారు.

**మన లక్ష్యం – భారీ మెజారిటీ**

నల్లగొండను అంతర్జాతీయ స్థాయి వసతులతో తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. పార్టీ కోసం కష్టపడే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుంది. త్వరలోనే గుమ్ముల మోహన్ రెడ్డికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి రాబోతోంది. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 32వ డివిజన్ ప్రజలు ఏకతాటిపై నిలబడి, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలి. 'మన లక్ష్యం – భారీ మెజారిటీ' అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఓటరు, సంక్షేమాన్ని కోరుకునే ప్రతి ఇల్లూ హస్తం గుర్తుకే ఓటు వేయాలి. నల్లగొండ కార్పొరేషన్ పీఠంపై మహిళా చైతన్యాన్ని ఆశీర్వదించాలి అని మంత్రి అన్నారు. మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరూ చేశామని వచ్చే ఏప్రిల్?లో రెండవ విడత మంజూరు చేస్తామన్నారు. ఇవి కాకుండా మరో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్?లో ఆదివారం'ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో ఆయన పాల్గొని మాట్లారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం ప్రణాళికలు తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తనకు సూచన చేశారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లోని కొన్ని సర్వే నంబర్ల సమస్యలు కొన్ని దశాబ్దాలుగా ఉన్నాయని వందలాది ఎకరాల భూములకు సంబంధించి సరైన సర్వే నంబర్లు, భూపత్రాలు లేక భూ యజమానులు వాటిని విక్రయించే విషయంలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యలకు ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించబోతోందని ప్రకటించారు. ఇది మీరు ఎన్నుకున్న ప్రభుత్వం అని మీకు సంక్షేమ పథకాలు ఇచ్చాం కాబట్టే మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఇచ్చారని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ మీ దీవెనలు మా ప్రభుత్వంపై ఉండాలని కోరారు.

# రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ దుకాణం బంద్



● అధికారంలోకి వచ్చేది గులాబీ పార్టీ ● రాష్టంలో దుర్మార్గ పాలన సాగుతుంది ● బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తాండూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): రాష్టంలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందనున్నట్లు,తమ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ లో జరిగిన స్ట్రీట్ కార్నర్ సభలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా కేటీఆర్ మాట్లాడుతూ...... రాష్టంలో దుర్మార్గం పాలన నడుస్తుంది అని మండిపడ్డారు.పాలనను గాలికి వదిలేసి ప్రభుత్వ పెద్దలు ఎవరికీ వారే అందినంత మేరకు దోచుకుంటున్నారు అని పేర్కొన్నారు.ఎన్నికల ఆరు గ్యారంటీ లు,420హామీలు ఇచ్చి ఏవి సక్రమంగా నెరవేర్చడం లేదు అని, హామీల గురించి ప్రశ్నిస్తే లాగుల్లో తొండలు ఇడుస్తా,గుడ్లు పీకుతా అంటూ సీఎం రేవంత్ అంటున్నారు అని పాలన చేతగాకనే దిగజారుతూ లాగుల తొండల రెడ్డి ఇలా అంటున్నారు అని కేటీఆర్ చమత్కరించారు.సీఎం ఇచ్చిన హామీలలో ఏవి కూడా సక్రమంగా అమలు కావడం లేదు అన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందనున్నట్లు,కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నిన బెదరొద్దు అని పార్టీ శ్రేణులకు ఉద్బోదించారు.ఇక రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ దుకాణం బంద్ ఖేల్ ఖాతాం అని, అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని కేటీర్ పేర్కొన్నారు.ఆరు గ్యారంటీలకు ఆశ పడితే ఇప్పుడు అడుగు అడుగున ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది అని,కాంగ్రెస్ పార్టీ చెప్పే బుటకపు మాటలు నమ్మి మరో సరి మోసపోయి ఘోష పడొద్దు అని కేటీర్ అన్నారు.సీఎం రేవంత్ కు ప్రతి రోజు కెసిఆర్ ను తిట్టకుండా ఉండలేకపోతున్నారు అని అన్నారు. సీఎం రేవంత్ ఎప్పుడైనా బీజేపీ పార్టీలోకి వెళ్లడం ఖాయంఅని పేర్కొన్నారు.తాండూరులో పాలన అందకరంగా తయారైంది అని, గతంలో రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరిగింది అని కేటీర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నుండి మున్సిపల్ చెర్మన్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పట్లోళ్ల నర్సిములు, నేతలు శ్రీశైల రెడ్డి,రాజు గౌడ్, శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు.



# కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వాల్సిందే

● టియుడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ● సంఘీభావంగా ఒకరోజు ప్రసారాలు నిలపాలని వినతి
● కొన్ని గంటల పాటు కేబుల్ ప్రసారాలు ఆపుతామన్న ఎంఎస్ఓలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వచ్చేవరకు ఈ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అండగా ఉంటుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫిరెన్స్ లో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల సంఖ్యను భారీగా తగ్గించడానికి 252 జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చి తీరని అన్యాయం చేసిందని, గతంలో 239 జీవో ద్వారా 23 వేల అక్రిడిటేషన్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు ఇస్తే ఆ సంఖ్యను పదివేల దాకా తగ్గించే దిశగా ఈ నూతన జీఓ వచ్చిందని ఆరోపించారు. అనేక పోరాటాలు చేసిన అనంతరం సవరణ జీవో 103 తీసుకువచ్చినప్పటికీ జర్నలిస్టులందరికీ న్యాయం జరగలేదని, కేవలం విభజించి పాలించాలన్న డెస్క్, బ్యూరో జర్నలిస్టులకు ఒకే రకమైన కార్డు మాత్రం ఇస్తామని ప్రకటించినప్పటికీ కేబుల్ జర్నలిస్టులకు సవరణ జీవోలో కూడా ఏమాత్రం న్యాయం జరగకపోవడం అన్యాయం అన్నారు. గతంలో ఐ అండ్ పి ఆర్ ద్వారా దాదాపు 44 కేబుల్ చానల్స్ కు రాష్ట్ర స్టయిల్ 12 కార్డులు చొప్పున జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ సంఖ్యను సున్నాకు పరిమితం చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. కేబుల్ రిపోర్టర్లకు న్యాయం జరిగే విషయంలో అవసరమైతే కోర్టుమెట్లు ఎక్కుతామని ప్రకటించారు. కేబుల్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సంఘీభావంగా మల్టీ సిగ్నల్ ఆపరేటర్లు ఒకరోజు కేబుల్ ప్రసారాలను కొన్ని గంటలపాటు నిలుపుదల చేసి తమ నిరసన తెలపాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో ముందుకు సాగుతోందని జర్నలిస్టులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వచ్చిన సందర్భం లేదని చెప్పారు. కేబుల్ చానల్స్ ను, శాటిలైట్ ఛానల్స్ ను వేరుగా చూడరాదని, అన్ని చానల్స్ లో పనిచేసేది జర్నలిస్టులే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు ఎరగాలన్నారు. ఎం ఎస్ ఓ ల సంఘం నాయకులు కొల్ల కిషోర్ మాట్లాడుతూ మల్టీ సిగ్నల్ ఆపరేటర్ల దృష్టిలో శాటిలైట్ ఛానల్ అయినా కేబుల్ ఛానల్ అయిన ఒకటే అని, అన్ని చానళు కూడా వార్త ప్రసాదాలు అందిస్తాయన్నారు. కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ కు అన్యాయం జరిగితే ఒకరోజు కేబుల్ ప్రసారాలను నిలుపుదల చేసి తమ సత్తా ఏంటో చాటుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేబుల్ చానల్స్ నిర్వాహకులు,నాయకులు కడకంచి వెంకట్ ,చారి, శివ, భరత్ మాట్లాడుతూ తమకు న్యాయం జరిగే విషయంలో ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి సంఘీభావం తెలపాలని కోరారు.




# బీసీలకు బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయించాలి




● బీసీ సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించాలి ● బీసీ గురుకులాలు బీసీ హాస్టల్స్ సంఖ్యను పెంచాలి
● బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీలకు నేరుగా రుణాలు ఇవ్వాలి ● ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బడ్జెట్‌లో బీసీలకు పెద్ద పీట వేయాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ మారేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఏపీ బీసీ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ సందీప్ అధ్యక్షతన. స్వరాజ్ మైదానం లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలోని బీసీలు జనాభా దామాషా ప్రకారం 20 వేల కోట్ల కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్యాంకు లతో సంబంధం లేకుండా బీసీలకు నేరుగా రుణాలు అందజేయాలని కోరుతున్నాము రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాల సంఖ్య 100 నుండి 200 గురుకులాలకు పెంచాలని వాటికి సొంత భవనాలు నిర్మించాలని కోరుతున్నాము బీసీ సంక్షేమ హాస్టల్స్ సంఖ్యను బీసీల జనాభా కనుగుణంగా పెంచి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాము. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని పారిశ్రామిక రంగానికి సంబంధించి చిన్న తరహా మధ్యతరహా పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సాహాలు అందజేయాలని కోరుతున్నాము. బీసీ సబ్ ప్లాన్ లో కేటాయించిన బడ్జెట్ కేవలం బీసీ వర్గాలకు మాత్రమే వినియోగించేలా చూడాలని కోరుతున్నాము బీసీ మహిళలకు స్వయం ఉపాధి కింద రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నాము బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్పు పెరిగిన ఖర్చులకు అనుగుణంగా పెంచాలని విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులకు రీసెర్చ్ ఫెలోషిప్పు అందజేయాలని కోరుతున్నాము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కులవృత్తులను ఆదుకోవడానికి టాస్క్ ఫోర్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాము ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి అర్హత ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరుతున్నాము విద్యారంగానికి ఆరోగ్య రంగానికి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరుతున్నాము ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్ల బాబు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లకు వారి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల రక్షణ చట్టం బిల్లుకు చట్టరూపం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు. యార్లగడ్డ సందీప్ఎన్టీఆర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు రాధారపు ఎల్ల బాబు, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి. వెంకటరమణ ( బిసిసంఘం సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు ) రొయ్యూరు వాసు ( తూర్పు నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు ) కుమార్ భవ్య, పి.దుర్గాప్రసాద్ , శంకర్ , సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా మీ రైజింగ్ తెలంగాణ



● ప్రభుత్వం సంపద సృష్టించాలి ● భవిష్యత్ తరాలకు బాటలు వేయాలి
● ప్రభుత్వ భూములు అమ్మితే మిగిలేది శూన్యమే ● ప్రభుత్వ హాస్టళ్ళు గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి
● విద్యార్థుల కోర్ కమిటి సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ భూములు వేలం వెయ్యరదని ఇట్టి స్థలాలు హాస్టళ్ళు గురుకులాలు స్వంత భవనాలు కట్టడానికి వినియోగించాలని, అదనంగా 150 బి.సి కాలేజీ హాస్టళ్ళు మంజూరు చేయాలనీ జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు, నేడు బషీర బఘ్ సైన్ క్లబ్ లో జరిగిన విద్యార్థుల కోర్ కమిటి సమావేశానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన వహించారు. హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ హాస్టళ్ళ నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యం మార్చుకోవాలని ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మిందాలని డిమాండ్ చేశారు. ఇది బీసీ/ఎస్సీ / ఎస్టి కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు, నిర్మించాలని డిమాండ్ చేశారు. పేదలకు పందాలని కోరారు. హాస్టళ్లకు, గురుకులాలకు ఇచ్చిన తరువాత అమ్మకాలకు పోవాలన్నారు. హాస్టళ్ళు అద్దె భవనాలలో యున్నవి. వీటికి స్వంత భవనాలు నిర్మించాలి. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అయితే భవన నిర్మాణాలకు 80 శాతం గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. అలాగే మల్టీ నేషనల్ కంపెనీల నుంచి జూ= ఫండ్స్ తీసుకొని భవనాల నిర్మించాలి. దీనికి మేము పార్లమెంట్ సభ్యులము కృషి చేస్తామని అన్నారు. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీచాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. హాస్టల్ గదులు కిక్కిరిసిపోయాయి. 5మంది విద్యార్థులు యుండవలసిన గదులలో 20 నుంచి 30 మంది ఉంటున్నారు. కొత్త బిల్డింగులు తీసుకోవడం లేదు. ఒకే భవనంలో 3 హాస్టళ్ళను నడుపుతున్నారు. విద్యార్థుల సౌకర్యం కల్పించాలనే కోణంలో చూడకుండ ప్రభుత్వానికి డబ్బు ఎలా మిగిల్చాలని అధికారులు చూస్తున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. జాతి సంపద దెబ్బ తింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 325 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళు ్ళ ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత పేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం.

**డిమాండ్లు** : హాస్టల్స్ 8 నెల మెస్ బిల్లులు బకాయిలు వెంటనే చెల్లించాలి. బిల్లులు చెల్లించకపోతే కాంట్రాక్టర్లు నిత్యావసర వస్తువులు సప్లయ్ ఆపిస్తారు.
అద్దె భవనాలు బకాయిలు కూడా మూడు సంవత్సరాలను చెల్లించడం లేదు. ఖాళీ చేయమని యాజమాన్యాలు వత్తిడి తెస్తున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. కాలేజి హాస్టల్ విద్యార్థులకు బస్ పాస్, ఇతర చిల్లర ఖర్చులకు ప్రతి ఒక్కరికి నెలకు బాలికలకు 1000 బాలురకు రూ॥ 800 పాకెట్ మని మంజూరు చేయాలి. హాస్టల్ కు ముగ్గురు వర్కర్లు సరిపోవడంలేదు. కావున ప్రతి పోస్టలు అదనంగా ఇద్దరు వర్కర్లను మంజూరు చేయాలి. వంద కంటే ఎక్కువ యుంటే ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక వర్కర్ చొప్పున పెంచాలి.
హాస్టళ్ళకు స్వంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మిందాలి. ప్రధానంగా పెద్దరూములు కట్టి, ప్రతి రూములో నలుగురికి నాలుగు మందాలు యుండాలి. అలాగే హాస్టల్ కు డైనింగ్ హాల్, లైబ్రరిహాల్, టీ.వి. హాల్, లైబ్రరి నిర్మించాలి.
ఇంజనీరింగ్/యంబి.ఎ. / యం.సి.ఎ. / ఫార్మసీ/ పి.జి/డిగ్రీ/ఇంటర్ కోర్సులు చదివే బి.సి. విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలి. ఈ కోర్సుల ఫీజుల గరిష్ట పరిమితి ఎత్తివేసి, గతంలో మాదిరిగా పూర్తి ఫీజులు ఇవ్వాలి.
అదనంగా ఇంకా 150 బి.సి కాలేజీ హాస్టళ్ళు మంజూరు చేయాలి.
బి.సి.లకు 240 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలి.
ప్రతి హాస్టల్లో ఇంజనీరింగ్ / యం.బి.ఏ./ యం.సి.ఎ., విద్యార్థులు యున్నచోట సంఖ్యను బట్టి 4 నుంచి 10 కంప్యూటర్లు లైబ్రరి బుక్స్ మంజూరు చేయాలి. ఈ సమావేశంలో నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, అనంతయ్య, రాజేందర్, శివ కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌ను గెలిపించండి

**భువనగిరి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఘనంగా గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగరాలి

**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో బీఆర్ఎస్, 12 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసి చూపించిందని, కరీంనగర్‌కు లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. అధికారంలో ఉన్న పార్టీకి మేయర్ అయితేనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు డబ్బులతో ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఆరోపించిన మంత్రి, ప్రజలు అట్టి మోసాలకు లొంగకుండా అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో డప్పులు కొట్టిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

# బీజేపీకి విశేష స్పందన

● మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అధిక స్థానాలు ఖాయం ● ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కాపాడిందెవరు? ● వారిని ఫోన్ టాపింగ్ కేసులో అరెస్టు చేయడం లేదు
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఆరోపణలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి వాతావరణం అనుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం ఖాయం అని అన్నారు. బీఆర్ఎస్– కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకారం అందించుకుంటూ, తమ వైఫల్యాలు, అవినీతి, అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై అనవసర విమర్శలు చేస్తున్నాయన్నారు. ఆనాడు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ రక్షించింది. అదే కారణంగా ఈరోజు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కేసుల్లో బీఆర్ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని కేవలం ఒక ప్రమాదంగా చూసి వదిలేయలేం. రాష్ట్రాన్ని కుదిపేసిన పలు కీలక కేసులకు సంబంధించిన హార్డ్‌డిస్కులు, పెన్‌డ్రైవ్‌లు, డీఎన్ఏ రిపోర్టులు, వాయిస్ సాంపిల్స్, డిజిటల్ ఎవిడెన్స్.. ఇవన్నీ అక్కడే ఉండటం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తోందన్నారు. అనేక కేసులకు సంబంధించి ఆధారాలు, వివరాలు, ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ఉన్న చోటే అగ్నిప్రమాదం జరగడం, ఫైళ్లు కాలిపోవడం వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా సెక్రటేరియట్‌లో అగ్నిప్రమాదం జరిగి అనేక కీలక ఫైళ్లు తగలబడ్డాయి. ఆధారాలు లేకుండా చేసే ప్రయత్నం అప్పుడూ జరిగింది. ఈ రెండు అగ్నిప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో రెండేళ్లు దాటుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో ఈ వ్యవహారాన్ని సాగదీస్తోంది తప్ప, అసలు దోషులను ఇప్పటివరకు పట్టుకోలేదు. దీనివల్ల తెలంగాణ ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పక్కదారి పట్టించడానికే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం కుట్ర పూరితంగా జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అనేక మంది బిజెపి నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడమే కాకుండా, మా పార్టీ రాష్ట్ర నాయకులపై, జాతీయ నాయకులపై కూడా తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో కాంగ్రెస్ పార్టీకి నష్టమేమీ లేదన్న భావనతోనే, ఈ అగ్నిప్రమాదాన్ని కుట్రగా నిర్వహించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

# 'రుద్ర' గ్రంథావిష్కరణకు మెగాస్టార్ చిరంజీవి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: శివ పురాణంపై యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుష్మిత పటేల్ రచించిన 'రుద్ర' పుస్తకాన్ని మెగాస్టార్ చిరంజీవి ఆవిష్కరించారు.
ఆధ్యాత్మిక విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని యువతకు చేరువ చేసేలా ఇలాంటి పుస్తకం రూపొందించడం చాలా సంతోషంగా ఉందని, నేటి తరానికి ఇలాంటి విలువైన గ్రంథాలు అవసరమని మెగాస్టార్ కొనియాడారు.
భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు అందించాలని ఆకాంక్షించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన చిరంజీవికి కొండా సురేఖ కృతజ్ఞతలు తెలియజేశారు.




# భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు

- విష ప్రచారాలను నమ్మొద్దు ● ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలి
- సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఆత్మగౌరవం పెంచుతాం
- గోదావరి పరివాహకాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భూపాలపల్లి సూర్యప్రతినిధి/ గణపురం రూరల్, ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదనీ విష ప్రచారాలను నమ్మొద్దని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి బాట బహిరంగ సభలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందినవారని గుర్తు చేశారు. తొలి, మలి తెలంగాణ ఉద్యమాల్లో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారని, తెలంగాణ సాధనలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కర్త, క్రియగా వ్యవహరించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డని, నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు దేశానికే ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పోరాడారని తెలిపారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనే తప్పుడు విష ప్రచారం జరుగుతోందని, రాష్ట్రంలో ఏ జిల్లాను రద్దు చేయడం గానీ, కొత్త జిల్లా ఏర్పాటు గానీ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. జిల్లా పునర్విభజన అంశంపై అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదని స్పష్టంగా చెప్పారు.

సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్‌ఫిట్ బోర్డును రద్దు చేస్తామని, వారసత్వ ఉద్యోగాలపై జరుగుతున్న విష ప్రచారాలను కార్మికులు నమ్మొద్దని సీఎం సూచించారు. 217 డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులదేనని, వారికి నష్టం కలిగించే పని ఎప్పటికీ చేయమని స్పష్టం చేశారు. గత పాలకులు డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు, మొత్తం రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తోందని, వచ్చే బడ్జెట్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

సరస్వతి పుష్కరాలు, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలను అద్భుతంగా నిర్వహించామని, జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళ్లు అందించే ప్రయత్నం చేస్తామని సీఎం పేర్కొన్నారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు రూ.3--4 వేల కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.17,442 కోట్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ.6,116 కోట్లు, భూపాలపల్లి మున్సిపాలిటీకి రూ.92 కోట్ల నిధులు మంజూరు చేశామని సీఎం తెలిపారు. ఇందిరమ్మ చీరలను ప్రతి సంవత్సరం తప్పకుండా అందిస్తామని, మహిళల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అవసరమని చెప్పారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.205 కోట్ల బ్యాంకు లింకేజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు డా. కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంఘం చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ నిర్లక్ష్యం మనుగడకే ప్రమాదం

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణాన్ని మనం ఎంతగా నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవసానాలు మానవ జాతి మనుగడకు అంత ప్రమాదకరంగా పరిణమిస్తాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పాత వ్యవసాయ పద్ధతులను పరిరక్షించుకోవడం వల్ల భూసారం, మనుషుల ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రజలు చైతన్యం పెంచుకోవాలని కోరారు. పశు సంపదను పెంచు కోలేకపోతే వచ్చే 5 ఏళ్లలో మన భూమి,మన వ్యవసాయం మనకు కాకుండా పోతాయని ఆయన హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసుపల్లి లో ని ఎర్త్ సెంటర్ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తాధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగ ముగింపు సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సమావేశంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ మాజీ అధ్యక్షుడు అచలేందర్ రెడ్డి తదితర ముఖ్యులు పాల్గొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దేశీ విత్తనాల గ్రేడింగ్ తో ప్రకృతి వ్యవసాయం లో కూడా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... దేశీ విత్తనాలు దేశ సంపద అని, వాటి విస్తృత వినియోగానికి ప్రోత్సాహం ఇచ్చే రీతిలో ప్రణాళికా బద్ధమైన ప్రభుత్వ విధానాలు అవసరం అన్నారు. రైతు ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఈ విధానాలు రూపొందాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇస్తేనే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వినియోగం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ విధానాలలో మార్పు వచ్చినప్పుడే ప్రకృతి వ్యవసాయం సాధ్యమవుతుందని ఏపీ మాస్ వ్యవస్థాపకులు సీఎస్ రెడ్డి ఆన్నారు.

రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు ఈ ఉద్యమం లో కీలక పాత్ర ఉందన్నారు. దేశీ విత్తనాల తో పంట దిగుబడి తగ్గుతుందనేది కేవలం ఒక అపోహేనని , వాటి వినియోగం వల్ల భూమి, మనుషుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అనుగుణమైన ప్రత్యా మ్నాయ విత్తన వ్యవస్థ ను బలోపేతం చేయాలన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్త దొంతి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో హైబ్రిడ్, దేశీ విత్తన వ్యవస్థల మధ్య సంఘర్షణ జరుగుతుందన్నారు. అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ప్రయోజ నాలతో కూడిన విత్తన వ్యవస్థను రైతులు సవాలు చేస్తూ ప్రకృతి వ్యవసాయ ప్రయ త్నాలు చేస్తున్నారని తెలిపారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ భాగస్వామ్యం తో విత్తన పండుగను విజయవంతంగా నిర్వహించామ న్నారు. లక్ష్యం దిశగా ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా ఉందని, మరింత స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామని ఆమె చెప్పారు.

### సమ్మక్క-సారలక్క జాతర హూండీల లెక్కింపు

## నాలుగు రోజుల్లో రూ.10.71 కోట్ల ఆదాయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమ్మక్క--సారక్క జాతర--2026 సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హూండీల లెక్కింపు నాల్గో రోజు కూడా హనుమకొండలోని టిటిడి కళ్యాణ మండపంలో కొనసాగింది. దేవాదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యుల పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియ సాగుతోంది. జాతరకు సంబంధించి మొత్తం 828 హూండీలు ఏర్పాటు చేయగా, అందులో 780 ఇనుప హూండీలు, 45 వస్త్ర హూండీలు, 3 బియ్యం హూండీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నాల్గో రోజు భాగంగా 200 హూండీలను తెరిచి లెక్కించగా, వాటి ద్వారా రూ.2,64,75,757/- ఆదాయం లభించినట్లు వెల్లడించారు. ఇంతకుముందు. ఫిబ్రవరి 5న 125 హూండీల లెక్కింపులో రూ.2,49,65,000/-, ఫిబ్రవరి 6న 160 హూండీల లెక్కింపులో రూ.3,54,25,200/తో పాటు విదేశీ కరెన్సీ మార్పిడి ద్వారా రూ.63,436/-,ఫిబ్రవరి 7న 140 హూండీల లెక్కింపులో లిలిరూ.2,01,21,440/-లిలితో పాటు విదేశీ కరెన్సీ మార్పిడి ద్వారా రూ.71,283/- ఆదాయం లభించింది.నాలుగు రోజుల వ్యవధిలో మొత్తం 625 హూండీలను లెక్కించగా, కలిపి రూ.10,71,22,116/- ఆదాయం సమకూరినట్లు అధికారులు స్పష్టం చేశారు. నాల్గో రోజు లెక్కించిన నగదులో నుంచి రూ.2,64,75,757/- మొత్తాన్ని పర్యవేక్షణాధికారుల సమక్షంలో బ్యాంకు అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. బంగారం, వెండి కానుకలను వేర్వేరుగా ఇనుప హూండీలలో భద్రపరచి తాళాలు వేసి ఉంచినట్లు పేర్కొన్నారు. నాణేల లెక్కింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని వెల్లడించారు.

## రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు

# బీఆర్ఎస్‌కు ఓటు వేయాలా?

- ఈ పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వలేదు ● ప్రతి పైసా పోగు చేస్తాం.. పేదలకు పంచుతాం
- పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం ● అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారు.. వారికి ఎందుకు ఓటు వేయాలని పట్టణ ప్రజలంతా ప్రశ్నించండి, ఆలోచించండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు వారికి ఓటు వేయాలా? మనందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు వారికి ఓటు వేయాలా అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఇక చాలు వారి పరిపాలన ముగిసిపోయింది అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక ఇల్లు కానీ ఒక ఇంటి స్థలం కానీ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల క్రితం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలే పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాయి తిరిగి ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని.. ఈ విషయాన్ని పేదల ఇంటికి సంబంధించిన ఏ ఇటుక పెళ్ళని అడిగినా చెబుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర వనరులు, ఆస్తులు, వ్యవస్థలు, ప్రజల కోసం ఖర్చు పెడతామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి పోయింది అన్నారు.పేదలు బడుగుల బాధలు అర్థం చేసుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వచ్చాకే పేదలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవించేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఖర్చు చేస్తున్నావ్ రాష్ట్రంలో మొదటి దశలో నాలుగున్నర లక్షల నిర్మాణం జరుగుతుంది ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం వారు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించేలా చేస్తామన్నారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలం పాలనలో పేదలు రేషన్ కార్డు కోసం తిరిగి తిరిగి అలిసిపోయారు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డులను మంజూరు చేశాము రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.02 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం తినలేక కోళ్ళ దానాకు ఉపయోగించేవారు కానీ నేడు కిలో 50 రూపాయల ఖరీదు చేసే సన్నబియ్యాన్ని మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. వృద్ధులు కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే ఆస్తులు పుస్తెలు తాకట్టు పెట్టుకునే పరిస్థితి ఇబ్బంది నుంచి పేదలను బయటపడేసేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ఎంతటి ఖర్చుకైనా ప్రజా ప్రభుత్వం వెనుకాడ బోధని తెలిపారు. మహిళలను మహాలక్ష్మి గా చూసుకునే సంప్రదాయం మనది వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తామని ప్రకటించాం, మేం ప్రకటించగానే ఇది సాధ్యమా అని కొందరు ఎద్దేవా చేశారు మరి కొందరు హేళనగా నవ్వారు కానీ మేం ఇచ్చిన మాటను నెరవేర్చడమే కాదు అంతకుమించి మొదటి సంవత్సరంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి పైసా పోగేస్తాం పేదలకు పంచుతామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మహిళలు రాష్ట్రంలోని ఒక మూల నుంచి మరో మూలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించాం మహిళల పక్షాన ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు.



డబ్బులు మిగిలితే ఇంట్లో ఇల్లాలు పిల్లల అభివృద్ధి కోసం ఖర్చు పెడతారు అన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం విద్యుత్ సంస్థలకు ప్రతినెల పేదల పక్షాన ప్రభుత్వమే చెల్లిస్తుంది అని తెలిపారు. పది సంవత్సరాలు గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు, పిల్లలు చదువుకునే ఉద్యోగాల్లో స్థిరపడతారని పేద తల్లిదండ్రులు కూలి నాలి చేసి డబ్బులు పంపితే మీరు పది సంవత్సరాలు పరీక్షలు నిర్వహించలేకపోయారు అని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం రాగానే గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడమే కాదు ప్రజల సమక్షంలో ఉద్యోగ పత్రాలు అందజేశామని, అదేవిధంగా గ్రూప్ టు త్రీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు రెండు సంవత్సరాల కాలంలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వాన్ని తెలిపారు.

**వైరా పట్టణ అభివృద్ధి బాధిత తీసుకుంటా :** వైరా ప్రాంతవాసిగా డిప్యూటీ సీఎం గా తాను వైరా పట్టణ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని, వైరా పట్టణ అభివృద్ధిని ఎవరు అడ్డుకుంటారో చూస్తామని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు అందరినీ గెలిపించాలని డివిడి సీఎం కోరారు. రోడ్లు డ్రైనేజీలు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకొని భవిష్యత్తు తరాలకు ఒక మోడల్ వైరా పట్టణాన్ని అందిద్దామని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.ఈ మున్సిపల్ ఎన్నికలు వైరా పట్టణ అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి చేసుకుందామా? లేదా? గత పది సంవత్సరాల మాదిరిగానే పట్టణాన్ని వదిలేద్దామా అనేది ఓటర్లు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. వైరా పట్టణంలో జరిగిన ఏ అభివృద్ధి కార్యక్రమం శంకుస్థాపన, ప్రారంభం అన్ని కాంగ్రెస్ హయాంలో జరిగినవి 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు చేసిన కొత్త పని ఒకటి లేదన్నారు. శాంతి కాలనీ ఎస్సీ ఎస్టీ కాలనీ అన్ని కాంగ్రెస్ హయాంలో ఏర్పడినవే అన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

### శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభోత్సవం



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రంగా గొడవటంచను అభివృద్ధి చేస్తామని రూ.86 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులు, అలాగే రూ.74.15 కోట్లతో చేపట్టనున్న అతిథి గృహాలు, అంతర్గత రహదారులు తదితర అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రావి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి, పర్యాటక అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**AU SMALL FINANCE BANK LIMITED**
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
(A Scheduled Commercial Bank)
(CIN:L36911RJ1996PLC011381)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

ఏలయనగా, సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ప్రయోజనాల అమలు చట్టం, 2002 (2002లోని 54వ చట్టం) ప్రకారం, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాలు, 2002లోని [నియమం 3]తో కలిపి చదవబడిన సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, **ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)** యొక్క అధీకృత అధికారి అయిన నేను, రుణగ్రహీతలైన **వేములవాడ బ్రహ్మం, వేములవాడ మేరీ, (లోన్ ఖాతా నెం. 2263000017880)కు 23-సెప్టెంబర్-2024** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులలో పేర్కొన్న **రూ. 10,35,771/- (పది లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

మరియు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి విలీన పథకం ప్రకారం, 1వ ఏప్రిల్ 2024 నుండి **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌లో** విలీనం చేయబడింది. ఈ విలీన పథకం ప్రకారం, పైన పేర్కొన్న రుణ ఖాతా, మీరు పొందిన సదరు క్రెడిట్/ఆర్థిక సహాయానికి సంబంధించి మీరు చెల్లించవలసిన మొత్తం, మరియు తాకట్టు పెట్టిన ఆస్తికి సంబంధించిన అంతర్లీన సెక్యూరిటీ మరియు సెక్యూరిటీ ప్రయోజనాలతో సహా, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడింది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారు మొత్తం చెల్లించడంలో విఫలమైనందున, ఈ ప్రకటన ద్వారా రుణగ్రహీత/తాకట్టుదారుకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమేమనగా, దిగువ సంతకం చేసిన వారు, 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలలోని నియమం 8తో కలిపి చదవబడిన చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, **2026వ సంవత్సరం ఫిబ్రవరి 04వ తేదీన** దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారు మరియు సాధారణ ప్రజలు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది మరియు ఆస్తితో జరిపే ఏవైనా లావాదేవీలు, **13-సెప్టెంబర్-24 నాటికి రూ. 10,35,771/- (పది లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** మొత్తానికి మరియు పూర్తి చెల్లింపు జరిగే వరకు దానిపై వడ్డీ మరియు ఖర్చులకు సంబంధించి AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)** యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

"సురక్షిత ఆస్తులను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయం, అంటే ఈ సమాచారం అందిన తేదీ నుండి 30 రోజులకు సంబంధించి, నియమం 8 (6)తో కలిపి చదవబడిన చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనల వైపు రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది."

**స్థిరాస్తి వివరణ**

సర్వే నెం. 2000, ప్లాట్ నెం. 160/7, విస్తీర్ణం 117.55 చదరపు గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ ప్లాన్ అనుమతి ప్రకారం నిర్మిత విస్తీర్ణం 716.36 చదరపు అడుగులు, పాత జి.పి. ప్రశాంత్ నగర్, సిద్దిపేట, జిల్లా: సిద్దిపేట- 502103 వద్ద ఉన్నది, స్థలం యొక్క సరిహద్దులు:
**తూర్పు: 15 అడుగుల రహదారి, పశ్చిమ: కొమ్మరాజుల యాదగిరి ప్లాట్, ఉత్తరం: హరీష్ రావు నగర్ ప్లాట్లు, దక్షిణం: 50 అడుగుల రహదారి**

తేదీ : 04/ఫిబ్రవరి/2026
స్థలం : సిద్దిపేట్, తెలంగాణ

సం/-
అధీకృత అధికారి
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



## కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్

- మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారు ● కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచిందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డితో కలిసి ఆదివారం గజ్వేల్ పునరావాస కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా మంత్రి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. అయితే ప్రాజెక్టుల నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఈ అంశం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు చెప్పారు. ప్రాజెక్టుల పేరిట కేసీఆర్, హరీష్, కేటీఆర్ లు దండుకున్నరని ఆరోపించారు. అయినప్పటికీ తన వంతు ప్రయత్నంగా సమస్యలన్నింటికీ కృషి చేయడంతో పాటు వారిని అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే నిర్వాసితులను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మిగిలిన రూ. 450 కోట్ల నష్ట పరిహారాలను, ప్యాకేజీలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న సాగర్ పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అందినంత దోచుకున్నట్లు స్పష్టం చేశారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగింది. అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాని కేసీఆర్ అభివృద్ధి పేరిట రూ.వేల కోట్లు దండుకోగా, కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు మాత్రం కట్టబెట్టినట్లు విమర్శించారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు పెడుతుండగా, ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ పథకాలను పేదలకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ కార్యకర్తల కృషితో సర్పంచులను గెలిపించు కున్నట్లుగానే, గజ్వేల్ మున్సిపల్ ను దక్కించుకుందామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని, రూ.21వేల కోట్లను మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తుండగా, ఉచిత బస్సు కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇస్తుండగా, ఇటీవల రూ 18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.



## బీఆర్ఎస్‌వి బూటకపు మాటలు

- రైతాంగం వారిని నమ్మరు ● రెచ్చగొట్టే వ్యాఖ్యలతో దిగజారుడు రాజకీయం
- యూరియా యాప్ ద్వారా 2.64 కోట్ల బస్తాల యూరియా కొనుగోలు ● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యూరియా కోసం రైతులు క్యూ లైన్లో ఉన్నారని పదే పదే బీ.ఆర్.ఎస్ చేస్తున్న ప్రచారం పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. రైతులకు గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా రైతులను గోస పెట్టారో తెలంగాణ రైతాంగానికి మొత్తం తెలుసు మేము వచ్చిన ఈ రెండు సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుసని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సిద్దిపేట, గజ్వేల్ లో ఎరువుల కోసం క్యూ లైన్లు ఉన్న సందర్భాలు, క్యూ లైన్లలో రైతులు మరణించిన సందర్భాలు మరిచి ఇప్పుడు నీచముగా రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల సాంకేతిక సమస్యలతో యేర్పడ్డ రద్దీని కూడా రాజకీయంగా వాడుకొనే పరిస్థితికి వచ్చారన్నారు. రైతులు కొనుగోలు చేయకుండానే 7.60 లక్షల టన్నులు యూరియా ఈ యాసంగిలో అమ్ముడుపోయాయా? అని నిలదీశారు. వరి బోనస్ గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు ఉందా..? వరి వేస్తే ఉరి అని అన్నారు కదా అని గుర్తు చేశారు. గత వానాకాలం కేంద్ర నుండి తగిన సమయంలో ఎరువులు అందక కొన్ని రోజులు పడిన ఇబ్బందులును రాజకీయ లబ్ధికోసం మీరు వాడుకున్నప్పటికి పంచాయతీ ఎన్నికలలో రైతులు కర్రుకాల్చి వాత పెట్టారన్నారు . మొక్కజొన్న వద్దు, కంది వద్దు, పత్తి వద్దు అనే పరిమితులు పెట్టారు. ఏవో పంటకాలనీలు అన్నారు. ఎరువులు ఫ్రీ అన్నారు కదా అని గుర్తు చేశారు . యూరియా యాసంగి మొత్తానికి 10.40 లక్షల మెట్రిక్ టన్నులు అవసరముంటే ఇప్పటికే 8.42 లక్షల మెట్రిక్ టన్నులు ఈ రోజు నాటికి తెప్పించగా 7.60 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు అందించామన్నారు . పది సంవత్సరాలు అధికారంలో ఉన్న నాయకులకు ఎరువుల విక్రయాలు ఈ.పాస్ మిషన్ ల ద్వారా జరుగుతాయన్న విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఈ వానాకాలం పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ను విజయవంతం కావడంతో, అదే ప్రాతిపదికన యూరియా యాప్ ను తీసుకువచ్చి పరిశీలిస్తుంటే బిఆర్ఎస్ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏంటో వారికే తెలియాలన్నారు . యాప్ అమలులో ఉన్న జిల్లాల రైతులను మీరు అడిగి తెలుసుకోండి. మిగతా అన్ని జిల్లాల్లో రైతులకు అవసరం మేరకు యూరియా బస్తాలు సరఫరా చేస్తూ ఉంటే, తిరిగి రైతులలో ఆందోళన సృష్టించడానికి రోజుకొకరు యూరియా అని, యాప్ అని, మాట్లాడుతుంటే రైతులు నవ్వుకుంటున్నారన్నారు. మీరు యాగియాగి చేస్తున్న యాప్ ద్వారా 22 జిల్లాల రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే 2.64 కోట్ల బస్తాల యూరియాను కొనుగోలు చేశారు. యూరియా అంటే తెలియని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా దాని గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా రైతుల సౌకర్యార్థం ఒక యాప్ తీసుకొస్తే ఊరారా తిరిగి దాని మీదా లేని పోని అపోహాలు సృష్టించినా రైతులు వారిని నమ్మలేదన్నారు. ప్రాసలతో కల్లబొల్లి మాటలు చెప్పినా, ఎల్లకాలం నమ్మరన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ గ్రహించినట్లు లేరన్నారు. ఈ ప్రభుత్వం మీద రైతులకు పూర్తి నమ్మకముంది. అదీ రైతుభరోసా ఐనా, రైతు భీమా ఐనా, పంటల కొనుగోళ్ళు ఐనా, బోనస్ ఐనా, పంటనష్ట పరిహారం ఐనా, యాంత్రీకరణ ఐనా ఇలా ఏ పథకం చూసినా మా చిత్తశుద్ధిని నిరూపించు కొన్నాము. ఇది రైతు ప్రభుత్వం అని ఇప్పటికే రుజువు చేసుకొన్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు.

**HARIOM — హరిఓం పైప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్**
**CIN: L27100TG2007PLC054564**
నమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ లేన్ ప్రక్కనపిల్లర్ నెం. 125, హైదరాబాద్ అత్తాపూర్, కె.వి. రంగారెడ్డి, రాజేంద్రనగర్, తెలంగాణ, ఇండియా 500048
వెబ్‌సైట్: www.hariompipes.com; ఇమెయిల్: cs@hariompipes.com; ఫోన్: 040-24016101
**డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సారాంశం.**
(ఇపిఎస్ మినహా మిగిలిన అంకెలు లక్షలలో ఉన్నాయి)

| క్ర. సం ఖ్య | వివరములు | స్టాండ్ఎలోన్ | | | | | | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మూడు నెలల అంతానికి | | | ఆరు నెలలు ముగిశాక | | సంవత్సర అంతానికి | మూడు నెలల అంతానికి | | | ఆరు నెలలు ముగిశాక | | సంవత్సర అంతానికి |
| | | 31.12.2025 | 30.09.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 | 31.12.2025 | 30.09.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 |
| | | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్ అయిన | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్ అయిన |
| 1. | మొత్తం ఆదాయం | 36,434.85 | 33,676.93 | 30,036.58 | 1,16,346.65 | 95,979.54 | 1,35,994.35 | 36,434.85 | 33,676.93 | 30,036.58 | 1,16,346.65 | 95,979.54 | 1,35,994.35 |
| 2. | EBITDA | 4,523.82 | 4,272.21 | 3,962.51 | 14,554.39 | 12,657.50 | 17,542.61 | 4,523.74 | 4,271.99 | 3,962.51 | 14,552.95 | 12,657.50 | 17,542.61 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం). | 1,558.43 | 1,429.17 | 1,539.44 | 6,208.60 | 5,964.79 | 8,310.22 | 1,556.17 | 1,428.95 | 1,539.44 | 6,204.96 | 5,964.79 | 8,310.22 |
| 4. | పన్ను తర్వాత నికర లాభం/ (నష్టం). | 1,161.47 | 1,041.56 | 1,122.96 | 4,564.43 | 4,448.58 | 6,172.60 | 1,159.21 | 1,041.34 | 1,122.96 | 4,560.79 | 4,448.58 | 6,172.60 |
| 5. | 5. కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం | 1,161.24 | 1,041.32 | 1,123.97 | 4,563.72 | 4,451.63 | 6,171.66 | 1,158.98 | 1,041.11 | 1,123.97 | 4,560.09 | 4,451.63 | 6,171.66 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 | 3,096.73 |
| 7. | ఇతర ఈక్విటీ | | | | 58,545.51 | 52,997.26 | 54,170.69 | | | | 58,809.88 | 52,997.26 | 54,170.698 |
| | ఒక్కో షేరుకు 8 ఈమింగ్స్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10/-) (కార్యకలాపాలను కొనసాగించడం మరియు నిలిపివేయడం కోసం) ప్రాథమిక (రూ.) | 3.75 | 3.36 | 3.68 | 14.74 | 14.59 | 20.25 | 3.74 | 3.36 | 3.68 | 14.73 | 14.59 | 20.25 |
| | డైల్యూటెడ్ (రూ.) | 3.75 | 3.36 | 3.63 | 14.74 | 14.37 | 19.93 | 3.74 | 3.36 | 3.63 | 14.73 | 14.37 | 19.93 |

గమనికలు:
1. డిసెంబర్ 31, 2025, సెప్టెంబర్ 30, 2025 మరియు డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికాలకు మరియు డిసెంబర్ 31, 2025 మరియు డిసెంబర్ 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలలకు EPS వార్షిక ప్రాతిపదికన లెక్కించబడలేదు.
2. ఆడిట్ చేయని స్టాండ్అలోన్ మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలు, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 కింద తెలియజేయబడిన వర్తించే భారతీయ అకౌంటింగ్ ప్రమాణాల (Ind AS) ప్రకారం నిర్దేశించిన గుర్తింపు మరియు కొలత సూత్రాలకు అనుగుణంగా తయారు చేయబడ్డాయి. ఈ ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు తదనంతరం ఫిబ్రవరి 07, 2026న జరిగిన దాని సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షను నిర్వహించి, పై ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలపై ఎటువంటి మార్పులు లేని ముగింపును జారీ చేశారు.
3. పైది SEBI (లిస్టింగ్ బాధ్యతలు మరియు వెల్లడి అవసరాలు) నిబంధనలు, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ నుండి సేకరించిన సారాంశం.

ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్‌లలో అంటే www.bseindia.com/www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.comలో అందుబాటులో ఉన్నాయి.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు తరపున
హరిఓమ్ పైప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
రూపేష్ కుమార్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00540787

తేది: ఫిబ్రవరి 07, 2026
స్థలం: హైదరాబాద్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 9 ఫిబ్రవరి 2026

suryaeditpage@gmail.com

# రుక్మిణీదేవితో శ్రీకృష్ణుడి విరసోక్తు, ఊరడింపు



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం|| చదివెదడి భాగవతమిది,
చదివించును కృష్ణ, దమ్మెతయారి పోతనయుల్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిరస్నిష్ఠతో 'జ్వాలా' మతిగై

## శ్రీ మహాభాగవత కథ-72



ఒక రోజున శ్రీకృష్ణుడు రుక్మిణీదేవి అంతఃపురంలో కూర్చున్నాడు. ఆ సమయంలో అంతఃపురమంతా ఆహ్లాదకరంగా వుంది. రుక్మిణీదేవి తన అంతఃపురానికి వచ్చిన శ్రీకృష్ణుడిని సమీపించింది. ఆయనకు మెల్లగా వింజామర వీవసాగింది. రుక్మిణిని చూసి మందహాసం చేస్తూ శ్రీకృష్ణుడు ఒక ప్రశ్న అడిగాడు. ఆమె తండ్రి, అన్న, అందరూ ఆమెను శిశుపాలుడికిచ్చి పెళ్లి చెయ్యాలనుకుంటే ఆమె ఎందుకు తనను వరించిందని అడిగాడు. తామేమో ఎప్పుడూ సముద్ర మధ్యలో వుండేవారమని, నిధి నిక్షేపాలేవారమని, రహస్యంగా జీవించే వాళ్ళమని, గుణం లేని వాళ్ళమని, అలాంటి తనను ఆమె ఎందుకు కోరిందని అడిగాడు. తాను ఆమెకి సరితూగనని తెలిసి కూడా ఆమె పొరపాటు చేసిందని, తనను కోరి పెళ్లి చేసుకుని తప్పు చేసిందని, జరిగిన తప్పును సరిదిద్దుకోవచ్చునని ఆమె తనకు తగిన రాజువెవరినైనా ఎన్నుకుని వివాహమాడమని చెప్పాడు.

కృష్ణుడు ఇంకా ఇలా అన్నాడు. తనకు స్త్రీలపట్ల వ్యామోహం కాని, సంతానం కావాలనే వాంఛ కాని, ధనం సంపాదించాలనే ఆపేక్ష కాని లేదని, కామమోహాలలో కొట్టుకుపోయేవాడిని కాదని, దేహ గేహ పట్ల ఆపేక్షలేని వాడినని, అలాంటి నిష్క్రియుడైన తనను పతిగా ఎంచి కష్టాల పాలకావద్దని అన్నాడు. ఇలా అంటూ, భగవంతుడైన శ్రీకృష్ణుడు, తానే 'పతికి ప్రియురాలినని, పైగా పట్టపు దేవేరినని' గర్విస్తున్న రుక్మిణీదేవి అహంకారాన్ని క్షణంలో మటుమాయం చేసి మౌనం ధరించాడు. ఈ అప్రియమైన మాటవిన్న రుక్మిణీదేవి దుఃఖంతో నలిగి పోయింది. ముఖం వాడిపోయింది. తనువు వణికిపోతూ తూలిపోయింది. తలదించుకుని శోకమూర్తిలా నిలబడిపోయింది. కాంతిహీన అయిపోయి నేలమీద పడిపోయింది. అప్పుడు రుక్మిణీదేవి దగ్గరికి కృష్ణుడు వచ్చాడు. మెల్లగా లేవనెత్తాడు. ఆమెను సేద దీర్చాడు. ఓదార్చాడు. కిందపడ్డ నగలతో ఆమెను అలంకరించాడు. రుక్మిణీదేవి దుఃఖం పోయే విధంగా ఆమెను తన కౌగిలిలో చేర్చుకున్నాడు.

ఆ తరువాత ఆమెను పానుపు మీద చేర్చి తియ్యటి మాటలతో మృదువుగా అనునయించాడు. అప్పుడు రుక్మిణీదేవి ఆయన్ను పరిపరి విధాల స్తుతించింది. భగవత్ తత్త్వాన్ని వివరించింది. తనతో అన్న మాటసత్యమేనా అని అడిగింది. ఆయనకు తాను తగినదానిని కాదా అని ప్రశ్నించింది. సాక్షాత్తు ధర్మ స్వరూపుడైన ఆయన అలా ఎందుకన్నాడని అడిగింది. రుక్మిణీదేవి మాటలకు శ్రీకృష్ణుడు సంతోషించాడు. తాను నవ్వులాటగా అన్న మాటలకు మనస్సులో అంతగా కలత చెందాల్నా? అని అన్నాడు. వేటలో కాని, యుద్ధంలో కాని, కలహంలో కాని, రతివేళకాని, బాధపడేట్లు మాటలన్నా వాటిని దూషణగా తీసుకోకూడదన్నాడు. ఆమె మనస్సు తెలుసుకోవడానికి అలా అన్నానని చెప్పాడు.

రుక్మిణి పతివ్రతా శిరోమణి అని, సద్గుణ కలదని, వివేకవతని, నిర్మల స్వభావం కలదని, ధర్మ నిరతని, ఆమె మనస్సులో ఎప్పుడూ తన సేవల గురించే ఆలోచన చేస్తుందని, ఆమెను నిందించినందుకు క్షమించమని అన్నాడు శ్రీకృష్ణుడు రుక్మిణీదేవితో. ఈ అనునయమైన మాటలకు, భర్త ప్రణయ సంభాషణకు రుక్మిణి అమితంగా సంతోషించింది. ఆయన్ను మళ్లీ స్తుతించింది. శ్రీకృష్ణుడు ఆమెను గౌరవాదరాలతో సన్మానించాడు. ఆ తరువాత కోరికతీరే విధంగా పరస్పర ప్రేమాతిశయంతో విహరించారు. శ్రీకృష్ణుడు రుక్మిణీదేవి మన్మథ క్రీడలలో తేలియాడారు. వారిద్దరికీ ప్రద్యుమ్నుడు, చారుదేష్ణుడు, చారుదేవుడు, సుదేష్ణుడు, సుచారువు, చారుగుప్తుడు, భద్రచారువు, చారుభద్రుడు, విచారువు, చారువు అనే పదిమంది కొడుకులున్నారు. అలాగే సత్యభామకు, జాంబవతికి, నాగ్నజితికి, కాళిందికి, లక్షణకు, మిత్రవిందకు, భద్రకు ఒక్కొక్కరికి పదిమంది చొప్పున కొడుకులున్నారు. పదహారువేల మంది భార్యలకు ఒక్కొక్కరికి పదిమంది చొప్పున పుట్టడంతో శ్రీకృష్ణుడి వంశం అభివృద్ధి చెందింది. ఆ విధంగా యాదవ వంశం వృష్ణి, భోజ, అంధక మొదలైన పేర్లతో నూట ఒక్క శాఖగా విస్తరిల్లి వర్ధిల్లింది. ఆ రాజకుమారులకు మూడుకోట్ల ఎనిమిది వేల మంది గురువులుండేవాళ్లు. ఆ భోజ విద్యా వివేకాలు, విభూతుల్ని వర్ణించడం బ్రహ్మదేవుడికి కూడా సాధ్యం కాదు. ఆ రాకుమారులలో రుక్మిణీ కృష్ణుల పుత్రుడైన ప్రద్యుమ్నుడు రుక్మి కుమార్తె రుక్మవతిని వివాహమాడాడు. వారికి అనిరుద్ధుడనే కుమారుడు కలిగాడు. రుక్మి మనుమరాలిని అనిరుద్ధుడు వివాహమాడాడు. అనిరుద్ధుడు, రుక్మి మనుమరాలి వివాహ సమయంలో చోటు చేసుకున్న స్వల్ప బాధా కర సంఘటనలలో, జూదం ఆట పుణ్యమా అని, తనను ఆక్షేపించిన రుక్మిని బలరాముడు చితకబాది లేవకుండా చేశాడు. బలరాముడి ధాటికి రుక్మి చనిపోయాడు. శ్రీకృష్ణుడు తన బావ మరణం చూసి కూడా మౌనం దాల్చాడు. ఆ తరువాత యాదవులిరువురు ప్రయాణం కట్టారు. ద్వారకా నగరంలోకి పోయారంతా.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## నువ్వే గుర్తు కొస్తావు...!



ప్రియ వదనా...!
నువ్వే.. గుర్తుకొస్తావు
ప్రశాంత వాతావరణంలో
నా ఏకాంత బిగి కౌగిలింతలో..!
నా గుండెలో చెరిపేసిన
నీ తొలుత గురుతులను
తలపుల నీళ్లను చల్లి
మళ్లీ రంగవల్లులు వేస్తావు..!
నీ అడుగుల సవ్వడులు లేక
వలపు వాకిట తలుపును తట్టి
నా కట్టెదుట ప్రత్యక్ష మౌతావు
ప్రణయ గీతాలాపనలు చేసి
ప్రేమాభిషేకాన్ని చూపిస్తావు...!
ఆరుకాలాలు కష్ట పడి మనం
వలపు పంటలను పండించుకున్నా
ప్రేమ ఫలితం పరులకు దక్కింది..!
నష్ట జాతకులుగా మిగిలాం
మన విఫల ప్రేమని బుడగాలా చేసి
పదేపదే గొంతులో ఊదుతూ
నా హృదయాన్ని మరలా బరువెక్కిస్తావు..!
నువ్వు మాత్రం నా కళ్లకు ఇప్పటికీ
నా తొలి ప్రేయసీ లాగే కన్పిస్తావు
నేను ఏకాంత వనంలో పడినపుడు
చిక్కని నీ చిరునవ్వులు కోసం
వెతుకు తుంటాను.. తెరిచిన
నా ప్రేమైక హృదయముతో...!

**జి.సూర్యనారాయణ, 6281725659**

## ఒంటరి పడవ



ఎన్నో వసంతాలుగా ఈ నిరీక్షణ,
కాలానికి నా కనుపాపలను అతికించి,
నిశ్చలమైన సముద్రంలా ఎదురుచూస్తున్నాను.
నీవు ఏ దిక్కు నుంచి,
ఏ వేషంలో వస్తావో తెలియదు,
కానీ నా గుండెలోని ప్రతి చప్పుడు
నీ అడుగుల సవ్వడి కోసమే
నా ఒంటరితనం ఓ పాటై,
ప్రతిరోజూ కన్నీటి రాగమై ప్రవహిస్తోంది.
ఈ జీవనగీతం కాకుండా,
నన్ను గూడు లేని పక్షిలా మార్చేస్తోంది.
నీ రాకకై నా ప్రాణమే ప్రతిరోజూ
ఓ విరహ గీతం పాడుతోంది.
ప్రేమ ఊసుల పూలమాలతో
నీ కోసం ఎదురుచూస్తున్నాను.
సుందరమైన స్వప్న నదులపై
మెత్తగా కురుస్తున్న మంచు చినుకుల్లా
నా ఆలోచనలు కవాతు చేస్తున్నాయి
కానీ, వాటి ప్రయాణం
నన్ను ఓదార్చలేకపోతోంది.
మాటలు వికసించలేక,
తమను తాము తెలుసుకోలేక,
పదబంధాల బాహువుల్లో ఒదిగిపోతున్నాయి.
నా ఆశలు మేఘాలతో చెలిమి చేసినా
నా జీవితం కన్నీటి కాల్వలా
మలుపులు తిరుగుతోంది.
ఆలోచనల సుడిగుండంలో చిక్కుకున్న
అక్షరాల పడవను నేను.
ఎత్తుపల్లాల గమ్యం తెలియక
సతమతమవుతున్న సరంగును నేను.
ఈ ఒంటరితనంలో
ఇక నేను శ్వాసించలేను.
అద్భుతమైన,
అమోఘమైన ఈ నేల
లేత పుప్పొడి పరిమళాలను
వెదజల్లుతోంది.
అవి మన ఇద్దరి కోసమే
ఎదురుచూస్తున్నాయి.
మనం కలిసి శ్వాసిద్దాం,
మధురోత్సవాలు చేసుకుందాం.
త్వరగా రా, నా సఖుడా!
ఈ ఒంటరి పడవకు
గమ్యం చూపి,
నా జీవితాన్ని ప్రేమతో నింపు.

**-విల్సన్ రావు కొమ్మువరపు**
**8985435515**

## ప్రశ్న?



అమూల్య అక్షర సముదాయం
వెల కట్టలేని పదబంధం
మానవ నాగరికతకు చిహ్నం
మానవ మేధస్సు సజీవ రూపం
మానవ జీవితపు సంకేతం
ప్రసవ సమయంలో
మానవుడు పెట్టిన తొలి కేక
చరిత్ర పుట్టించిన కాక
మానవ మస్తిష్కపు మొలక
ఆనంత ఆలోచనల పిలక
నిత్య మానవ సంఘర్షణ
మంచి చెడుల ఘర్షణ
బదులకు తల్లి భావికి చెల్లి
ఉదయించే సూర్యుని తొలి కిరణం
సశాస్త్రియతకు మూలం
విజ్ఞాన బీజం జ్ఞాన నిలయం
మానవ ఉచ్వాస నిశ్వాసం
మానవ విశ్వాసం
మానవ ఉద్వేగం
మానవ జీవన పరిణామం
చీకటి పరిహాసం
వెలుగుల ప్రవాహం
వేకువకి ఓంకారం
అంధకారం అంతిమ ప్రయాణం
ప్రశ్న ప్రగతి
గతి తార్కికం
భౌతికం, ఆధ్యాత్మికం, రసాత్మకం
ఒకటేమిటి ప్రశ్న సర్వం
ప్రశ్న సృష్టి, స్థితి, లయ
ప్రశ్నయే ప్రశ్న
ప్రశ్న లేని చోట సర్వం శూన్యం
ఈ అక్షరాలవరుస అక్షరాలా నా సొంతం

**రాళ్లబండి సంగం నాయుడు**
**9490935258**

## నా కవన కదనంలో



నా కవనములో
నా గమనములో
నా భావనలో
నా జీవనలో
నా వ్రాతలో
నా చేతలో
నేనెప్పుడూ ఒంటరినే
వారెప్పుడూ జంటగానే
ఒకటి..
కరుణ శరణాలను
దారుణ మారణ హోమాలను
చవిచూచిన
నాటి నేటి చరితల
కాగితపు ముక్క
మరొకటి...
నవ నవోన్వేష నవోజ్వల
జీవితాల పన్నీరును
హీన ధీన బానిస
దాస జనుల
చరితల కన్నీరును
నింపుకున్న సామ్యవాద
సిరా చుక్క
లోకం నిదురిస్తున్న వేళ
శోకం ఆదమరచిన వేళ
చీకటి చిక్కగా
మూలుగుతున్న వేళ
భూమి ఉక్కబట్టి
ఏడుస్తున్న వేళ
నేనొక్కడినే.....
ఒంటరిగా నా మది గదిలో..
మండే గుండెల సొదలో..
అయితే నాకు జోడుగా
నా మనసు రాపిడిలో
నా తలపు తాకిడిలో
నాకు తోడునీడగా అవి
మేము ముగ్గురం...
మూలపుటుమ్మలం
ఒంటరి పోరాటంతో నేను
జంటగా ఆరాటంతో అవి
నాలో నేనే మేల్కొంటూ
గతాన్ని నేర్చుకుంటూ
నేటిని కూర్చుకుటూ
రేపటిని పోల్చుకుంటూ
ముందే తెలిసినట్లుగా
మందికి తెలియనట్లుగా
బ్రతుకు రెప్పల మాటున
మెతుకు తిప్పల చాటున
నింగి విరిగి నేలకొరగదని
నేల ఎగిరి నింగినంటదని
ఏడ్చిన ఉరిమినా
ప్రభుత్వ పద్ధతి మారదని
తుమ్మినా దగ్గినా
యధా రాజా తథా ప్రజా
నినాదం ఊడదని
వ్రాస్తూనే ఉన్నా....
ఎంత రాసినా...
నా కాగితపు ముక్కలో
పుష్పక విమానములా
ఇంకా ఖాళీ ఖాళీ
కనిపిస్తూనే ఉంది
ఎంతగా
కలికాలపు దారుణాలను
చూసి కాసి రోసి కల
కన్నీరు కార్చుతున్నా
ఉన్న ఆ ఒక్క సిరా చుక్క
తరగడం లేదు
నా అక్షరాలు
కన్నీటి జలపాతాలయినా
నా లక్ష్యాలు
ప్రజాశక్తుల ఉప్పెనలయినా
నా దేశ ధరిత్రి గుండెలపై
నా జన జాగృతి కొండలపై
ప్రగతి వసంతాల
జాతి మందార పూలు
పూయించగలనా!?
జగతి దిగంతాల
నిజ ప్రజాస్వామ్యాన్ని
చూడగలనా!?
నా కవన కదనంలో...
నా జీవిత గమనంలో..

**రాఘవ మాస్టారు కేదారి**
**6362973252**

## చదివించే నవల విద్యార్థి




బాల సాహిత్యంలో బాలల నవల ఒక విశిష్టమైన ప్రక్రియ. పిల్లల ఊహాశక్తిని పెంచుతూ, వినోదాన్ని, విజ్ఞానాన్ని అందిస్తుంది. సాధారణంగా కథల కంటే నవల నిడివి ఎక్కువగా ఉండి పాత్రల చిత్రణలోతుగా ఉంటుంది. సరళమైన భాషతో ఉత్కంఠ భరితమైన కథనంతో సాహసాలు,వీరోచితాలు, అద్భుతాలు కలగలిపి ధైర్య సాహసాలను బాలల్లో పెంచడానికి ఉపయుక్తమైనవి నవలలు. బాలలు నవలలు చదవడం వల్ల పఠనాశక్తి పెరుగుతుంది. భాషా పరిజ్ఞానం ఏర్పడి సమస్యను ఎదుర్కొనే శక్తి, సృజనాత్మక ఆలోచనలు కలుగుతాయి.

కీ.శే వియోగి (కోపల్లి విజయ ప్రసాద్) గారి కలం నుండి జాలువారిన విద్యార్థి నవల చదవడానికి మొదలు పెడితే విడవకుండా చదివింపజేస్తుంది. విద్యార్థి ఎంత చురుకుదనంతో ఉండాలో రవిచంద్ర పాత్ర ద్వారా రచయిత తెలియజేస్తాడు. సామాజిక బాధ్యత విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలని ఈ నవల తెలియజేస్తుంది.

గోపి,సీత పాత్రల ద్వారా 21 శతాబ్దంలో కూడా చదవని పిల్లలు ఉన్నారని తెలుస్తుంది. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ఇందులోని తల్లిదండ్రుల పాత్రలను బట్టి తెలుసుకోవచ్చు. రవిచంద్ర అమ్మ నాన్నేమో రవిని పట్టించు కోలేనంత బిజీ జీవితంలో ఉంటారు. ఆస్తిమంతులు. గోపి నాన్నేమో పేదరికంతో గోపి పనికివెళ్లి తెచ్చిన దాంతో గడిపే తాగుబోతు నాన్న. సీత తల్లిదండ్రులేమో ఆడపిల్లకు చదవక్కరలేదని ఎక్కువ చదివితే ఎక్కువ చదివిన సంబంధమే కావాలి, ఎక్కువ కట్నం ఇవ్వాల్సి వస్తుందని బడి మాన్పించే తల్లిదండ్రులు. చివరికి రవిచంద్ర గోపినీ, సీతను ఎలా బడికి పంపించాడన్నదే మలుపులతో సాగే విద్యార్థి నవల.

కథాకథనంలోకి వెళితే రవిచంద్ర గొప్పింటి విద్యార్థి. అతని దగ్గర ఉన్న బంగారాన్ని దోచుకుని కాళ్లు చేతులు కట్టేసి రైల్వే ట్రాక్పై పడవేస్తారు దొంగలు. దానిని గమనించిన గోపి కాపాడుతాడు. గోపి చదువుకోవడం లేదని తెలుసుకుంటాడు రవి. తను చదివిస్తానంటాడు. తను చదువుకుంటే ఇల్లు గడవదని వదిలేయమని పంచర్ బంక్ లో పనిచేసే గోపి చెబుతాడు.

తన తరగతి చదివే సీత బడిమానివేస్తుందని తెలుస్తుంది రవికి. సీత అంటే రవికి చాలా ఇష్టం. సీత వాళ్ళ ఇంటికి వెళ్లి చదివించండని అడుగుతాడు. పెద్ద చదువు చదివించి పెద్ద కట్నాలివ్వలేమని చెబుతోంది సీత వాళ్ళమ్మ. గోపిని కలిసి పుస్తకాలు ఇస్తాడు రవి. ఆ పుస్తకాలను చూసిన వాళ్ళ నాన్న గోపిని తిడతాడు. మరో మారు తీసుకురాకంటాడు. అవి చదవడం వల్ల ఎదిరించడం నేర్చుకున్నాడని ఆయన అభియోగం. మరోసారి పుస్తకాలు కనిపిస్తే చంపేస్తానంటాడు. చదివించకపోతే నిరాహార దీక్ష చేయమంటాడు సీతను. ఆమె అలాగే చేస్తుంది. గోపికి మరల పుస్తకాలు ఇస్తాడు రవి. గోపి వాళ్ళ నాన్న చావకొడతాడు గోపిని. ఆసుపత్రి పాలౌతాడు గోపి. రవి హాస్పిటల్ ఖర్చు లు భరించి వైద్యం చేయిస్తాడు.రవి ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చేలోపు తల్లిదండ్రులు తమతో పాటు విహార యాత్రకు తీసుకెళ్తారు. సీత అన్నం మానివేయడం వల్ల ఆరోగ్యం విషమిస్తుంది. ఆసుపత్రిలో చేర్పిస్తారు.అదే హాస్పిటల్లో ఉంటాడు గోపి. చదువుకోవడం కోసం ఇంతటి పనిచేస్తున్న విద్యార్థుల గురించి మాట్లాడుకుంటున్నారు అందరూ అక్కడ. గోపి సీత దగ్గరికి వెళ్తాడు. రవి ఇద్దరినీ ప్రోత్సహిస్తున్నాడని తెలుసుకుంటాడు. ఆ తర్వాత కథనంలో సీత కిడ్నాప్ కు గురి కావడం గోపి రవిచంద్ర ఎలా రక్షించారో తెలుసుకోవాలంటే నవలను చదవాల్సిందే. వెల : రూ 120

**ప్రతులకు :** టి.కే విశాలాక్షిదేవి / కోపల్లె విజయప్రసాద్ , ఇం నెం : 87-468, శ్రీనగర్ కాలనీ, బీ క్యాంప్, కర్నూలు -2 - 9963926610

**సమీక్ష : ఆవుల చక్రపాణి యాదవ్ , 9963350973**

### మనుగడ ప్రశ్నార్థకమే



పుడమి తల్లి
విలవిలలాడుతోంది
వికృత చేష్టల విఘాతంతో
తనను అఘాతంలోకి
తోస్తున్నారని
నిలువెల్లా దహించిపోతోంది
ప్రకృతిమాత
కొట్టుమిట్టాడుతోంది
వైపరిత్యాల మానవ మేధస్సులో
పచ్చదనం కోల్పోతున్నానని
పొగిలి పొగిలి ఏడ్చింది
కాలాలు గతి తప్పి
కాలుష్యపు పొగమంచులో
వ్యవస్థ మగ్గి పోతుంటే
ధరణి మాత అంగలార్చింది
మగత నిద్రలో చైతన్యం
గప్పున మేలుకోకపోతే
పచ్చదనపు హీనతలో
మనిషి మనుగడ ప్రశ్నార్థకం
అవుతుంది

**- నెల్లుట్ల సునీత**
**7989460657**

### చూడు చూడు పిట్ట గూడు



చూడు చూడు పిట్ట గూడు
ఎంత గొప్పగా అల్లిందో
మనుషులెవరు అల్లలేరు
అల్లిక కళ పుట్టుకతో అబ్బింది
సూది లేదు దారం లేదు
యంత్రమైతే అసలు కాదు
నార నార తెచ్చి పొట్టి ముక్కుతో
జిగిబిగిగా గట్టిగా అల్లింది ల చెట్టు
కొమ్మకు వేలాడిన గూడు
కింద పడదు ఊయల వలె లాలీ
ఊగుచుండు
బ్రహ్మదేవుడికైనా ఆశ్చర్యం
ఆనందం
పాపలకైతే పట్టలేనంత సంబరం

**- కందాళై రాఘవాచార్య**
**8790593638**

### కల్తీ లడ్డు



'ఆగండి స్వామీ,తినకండి'
'ఏం దేవీ? ఏముంది?'
'లడ్డు కల్తీ'
'ఆ.. పరవాలేదు చల్తీ '
'లేదు లేదు చేస్తుంది అజీర్తి '
'పసిపిల్లల పాలు కల్తీ
ప్రాణం నిలిపే ఔషదాలు కల్తీ
నీళ్ల కల్తీ, తినే తిళ్ళు కల్తీ
కొత్తగా ఏముంది లే దేవీ '
అయినా కలియుగ దేవతా మూర్తి ని
తెలియని దేమి? '
' అయినా వలదు స్వామీ.
ప్రసాదం చుట్టూ రాజకీయ వాసనలు
ఎటూ తెగని వాద ప్రతి వాదనలు '
(బదులుగా స్వామి
నవ్వాడు.దేవుళ్ళకు,ప్రజా దేవుళ్ళకు
తెలియనిది ఏముంది?)

**డా.డి.వి.జి. శంకరరావు,**
**మాజీ ఎంపీ. 9440836931.**

## పుస్తకాల తోటలో (77) డా: అమ్మిన @ 77298 83223




నేటి ఆధునిక తెలుగు బాల సాహిత్యంలో పిల్లల కోసం పిల్లలే రాసుకుంటున్న వికాస దశలో మనం ఉన్నాం, విద్యాలయాల వేదికగా సాగుతున్న ఈ కృషిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న గార్లపాటి కృష్ణ మనోహర్ అనే విద్యార్థి తన గురువులు అందించిన ప్రేరణ, స్ఫూర్తితో ప్రకృతి సాయం కథా సంపుటి రచయిత అయ్యాడు,

ఈ బాలల కథా సంపుటిలో మొత్తం 13 కథలు ఉన్నాయి, చెప్పుడు మాటలు వినడం వల్ల కలిగే ప్రమాదం గురించి కళ్లకు కట్టినట్టు చెప్పిన చెప్పుడు మాటలు కథ మొదలు పిల్లల ఇష్టానికి చేయూత ఇవ్వడం వల్ల వారి లక్ష్యసాధన ఎలా ఉంటుందో నరేష్ జీవితంకు అన్వయిస్తూ చెప్పిన కథ అనుకున్నది సాధించాలంటే.. వరకు సాగిన ఈ బుల్లి కథల పయనంలో బాల రచయిత కృష్ణ మనోహర్ అక్షర విన్యాసం ఔరా...!! అనిపిస్తుంది.

తాతగారి వృక్ష ప్రేమ మనవడికి ఎలా ప్రేరణ కలిగించిందో చెబుతూ ఈర్ష్య గుణం గల పక్కింటి పాపయ్యకు చెట్లు ఎలా బుద్ధి చెప్పాయో తెలియాలి అంటే ప్రకృతి సాయం కథ చదవాలి, ఇదే కోవకు చెందిన మరో నీతికథ ఈర్ష్య ఉండకూడదు ఎన్ని తెలివితేటలున్నా విజ్ఞాన సమాచార సంపద కలిగి ఉన్నా వాటిని ఏ విధంగా ఎంతవరకు ఉపయోగించాలో అంతవరకే ఉపయోగించాలి తప్ప మితిమీరి వినియోగిస్తే మొదటికే మోసం వస్తుంది, అనే నిండు నిజాన్ని ఆవిష్కరించిన చక్కని కథ సిద్దు సూపర్ గ్యాడ్జెట్,

కష్టాల్లో తోడు నిలిచేవారే నిజమైన స్నేహితులు అన్న నిజాన్ని చాటిన కథ లో ... సాయి అనే స్నేహితుడు తన యొక్క సహజమైన సహన గుణం సాయంగా తన మిత్రుడు సందీప్ లో పరివర్తన రావడానికి ఏం చేశాడు? ఎలా ఫలితం సాధించాడు, తెలుసుకోవాలి అంటే నిజమైన స్నేహం కథ ఆసాంతం చదవాలి,నిత్యం తన అల్లరి గుణంతో పక్షులను జంతువులను హింసించే అల్లరి శీను చిలుక మరణానికి ఎలా కారణం అయ్యాడో చెప్పి అతనికి కాకులు తమ ఐకమత్యం సాయంగా ఎలా గుణపాఠం చెప్పాయో తెలుసుకోవాలి అంటే మారిన శీను కథ తప్పకుండా చదవాలి,

మనలోని మంచి గుణం ద్వారా సాయం చేయడం వల్ల చెడ్డ గుణంగాల మూర్ఖుల్లో సైతం పరివర్తన కలిగి మంచిగా మారుతారు అనే సందేశం నిండిన మరో మంచి కథ తప్పు తెలుసుకున్న ధనవంతుడు, ధనం ఉందనే అహంకారంతో పేదవాడైన తోటి మిత్రుడు రామును నిత్యం అవహేళన చేయడమే కాక జాతరలో అందరి ముందు దొంగగా చిత్రించి పోలీసు శిక్షపడేట్టు చేస్తాడు ధనవంతుడైన సోము, అయినా రాము తనదైన నిజాయితీ మంచి బుద్ధితో పోలీసుల చెర నుండి బయటకు రావడమే కాక ఒకానొక సందర్భంలో పాముకాటుకు గురైన సోమును రక్షించి ప్రాణాలు కాపాడి తనదైన మానవత్వం చాటుకుంటాడు రాము ఈ కథలో...

నేటి ఆధునిక తరం పిల్లల ఆలోచనలకు తగినట్టు రాసిన చక్కని యుక్తి ప్రధానమైన కథ సమయస్ఫూర్తి

దీనిలో జున్ను అనే అబ్బాయి తన సైంటిస్ట్ ఆలోచనతో కొత్తరకం మోటార్ సైకిల్ తయారుచేయడం దాన్ని దొంగలు దొంగలించడం జున్ను మళ్ళీ రోబో తయారుచేసి తెలివిగా దాని సాయంతో దొంగలను పట్టి పోలీసులకు అప్పగించి పోయిన మోటారు సైకిళ్ళు పొందటం ఈ కథలో ఇతివృత్తం, నేటితరం పిల్లలు ఇలాంటి కథలను ఇష్టపడుతున్నారు అని చెబుతూనే.. పాతకాలపు రెక్కల గుర్రం, ఒంటి కన్ను రాక్షసుడు, బోడిగుండు మాంత్రికుడు, కథలు ఇక వద్దు అనే సందేశంతో అలాంటి పాత పద్ధతి కథలు రాసేవారికి చక్కని సూచన సైతం చేశాడు ఈ బాల కథా రచయిత కృష్ణ మనోహర్. కూరగాయలు పాత్రలుగా పాత పద్ధతిలో రాసిన మరో నవ్వుల కథ మహిమగల చిలుక, దేశం కోసం, వంటి కథలు కూడా మనం ఇందులో చదివి మంచి సంతృప్తి పొందగలం, ఆధునిక బాల సాహిత్యం ఇష్టపడే వారంతా ఈ కథల పుస్తకం విధిగా చదవాలి.

(ప్రకృతి సాయం (పిల్లల కథలు) పేజీలు: 56, ధర: 100 రూ/- ప్రతులకు: సాహితీ లోగిలి- ఖమ్మం, సెల్: 94947 73969.

## రగిలే అక్షరాలను కవాతు చేయిస్తున్న కవి దాదా ఖలందర్

(రాయపాటి శివయ్య, - 8074238508)

(గతవారం తరువాయి)

**గీత సారాంశాన్ని ఉర్దూలో రాసి / ఖురాన్ లో చొప్పించాలని ఉంది / బైబిల్ ఉద్దేశ్యాన్ని హిబ్రూ నుండి తీసి/ భగవద్గీతగా అనువదించాలని ఉంది/ అన్య మతాల ధర్మాలన్నీ క్రోడీకరించి / ఒక మానవధర్మాన్ని రచించాలని ఉంది.** మతప్రసక్తి లేని దేశాన్ని ఆవిష్కరించడానికి తాపత్రయ పడతాడు. అభ్యుదయ, లౌకిక మార్గాలలో నిలవాలనే కాంక్షతో ఇలా చెబుతాడు.

**మతమెరుగని ప్రసవం కోసం/ మందిరం,మసీదు, చర్చిలన్నీ ఎండమావులుగా/ నిలపాలనుకుంటున్నాను** అని కవి ప్రకటిస్తాడు. అంతటితో ఆగకుండా అధికారం కోసంమనల్ని మనకు కాకుండా చేస్తున్న రాజకీయ నాయకుల కుయుక్తులను తరిమికొట్టాలని పిలుపిస్తు న్నాడు.

**మన ఓటుతో మనల్ని పొడిచిన/ ప్రతి పోటుకు బదులు తీర్చుకుందాం** అంటూ విజ్ఞతతో ఆలోచించాల్సిన అవసరాన్ని ప్రజలందరికీ గుర్తుచేస్తాడు కవి. ప్రతి వ్యక్తికీ తనకు మాత్రమే సొంతమయ్యే, ప్రత్యేకమయ్యే జీవిత ప్రయాణం ఒకటి ఉంటుంది. ప్రతి ఒక్కరికీ చెందిన అలాంటి ఒక విభిన్న జీవనయాన అనుభవాలను నీ దారి నీదే కవితలో కవి స్ఫూర్తిని నింపే వాక్యాలను వెలిగి స్తాడు.

**నువ్వు వాలిన చోటంతా / జ్ఞాపకాల మైలు రాళ్ళను నాటుకుంటూ /నీదైన చిరునవ్వుల స్తూపాన్ని సంకల్పంతో కట్టు / నీ దారంతా పుస్తకమే / నువ్వే ఉపాధ్యాయుడు నువ్వే విద్యార్థి/ నీ అభ్యాసాలన్నీ నీ ప్రయాణ అనుభవాలే ఎప్పటికీ అవి నీవి మాత్రమే.** అంటూ స్వానుభవం మనిషిని పరిపూర్ణుడిగా మార్చుతుందన్న సత్యాన్ని ఈ కవితలో చూపించాడు.

అమ్మ అందరి జీవితాలను వెలిగించి, తాను త్యాగాల కోసమే తన జీవితం అన్నంతగా జీవిస్తుంది. అలాంటి అమ్మను కవిత్వం చేయకుండా ఉండగలరా? దాదా రాసిన అమ్మీజాన్ కవిత కూడా అమ్మలోని గురువును, సంస్కర్తను,ఆర్థికవేత్తను,మార్గదర్శిని,స్ఫూర్తిదాతను ఎంతో ఉదాత్తమైన కవితాక్షరాలతో శిల్పంగా చెక్కాడు. ముడతలు పడిన మోముతో ఇప్పటికి కూడా **మా స్వభావ మడతలు ఇస్త్రీ చేసి నడవడిక పాఠాలను అలవోకగా / పొగగొట్టంతో వంటిల్లి నుండి ఊది ఊది/ మా వ్యక్తిత్వాన్ని వండుతూ ఉంటుంది.** ఈ మాట చాలు అమ్మ ప్రతి బిడ్డను,ప్రతి కుటుంబాన్ని ఎంతగా సంస్కరిస్తుందో, ఎంతలా మార్గనిర్దేశం చేస్తుందో తెలుసుకోవడానికి.

కవి మళ్ళీ కింది ఈ చక్కని వాక్యాలతో కవిత్వానికి జీవం పోస్తాడు. **అమ్మీజాన్ నాకెప్పుడూ /ఒక రంజాన్ పాయసం ఒక బక్రీద్ ఖుర్బానీ /** ఈ చివరి స్టాన్జా తో మొత్తం కవితకు లోతైన, గొప్ప పోలికను ఇచ్చి అమ్మ త్యాగాన్ని చిత్రీకరణ చేయడం బాగుంది.

మనుషుల్లో దాగిన నిజాన్ని, నైజాన్ని పసిగట్టడం అనుభవం ద్వారానే సాధ్యం. తనకు ఎదురుగా నిలిచిన అనేక సంఘటనల ఫలితాలు మనిషికి ఎదుటివారి తత్వం, మన స్తత్వం తేటపడేలా చేస్తాయి. అలాంటి ఒక జీవిత సత్యాన్ని కవి దాదా ఆ తలను తీసి వెళ్ళండి కవితలో నర్మగర్భంగా చిత్రీకరించాడు.

**నాకిప్పుడు ప్రతి కదలిక తెలిసిపోయింది/ అందరి నడవడిక గుర్తుపట్టగలను/ సాయమనే చేతికి మొలిచిన గోర్లు/ అయ్యో పాపమనే నోటిలో దాగిన పళ్ళు/ ఎప్పుడు ఏ రూపాంతరం చెందుతాయో/ నాకు అంతా తెలిసిపోయింది.** సాధారణ వాక్యాలతోనే సులభరీతిలో సత్యాన్ని బహిర్గతపరుస్తాడు కవి.

మన జీవితాలకు వెలుగు బాటలు పరిచిన గురువును స్తుతించకుండా ఉండగలమా మన కవి దాదా కూడా మాస్టారు - మా మాష్టారు కవితతో తన గురువును ఇలా సత్కరిస్తున్నాడు.

**మా కలలన్నీ గీసేది మీ ఊహలనే / కలలా విరబూసేది మీ కలలతోనే / సుద్ద ముక్కలా మీరు అరిగినా విరిగినా / ఎప్పటికీ మా తప్పులకు డస్టర్ మీరే/ మా పురోగతికి నిర్దేతలు మీరే** విద్యార్థుల ఊహ లకు రెక్కలిచ్చి స్వేచ్ఛగా ఎగరేసి రంగురంగుల జీవితాన్ని విరబూయి స్తాడు గురువు. అంతటి గొప్ప గురువును వర్తమాన కాలంలో చుల కన భావం స్ఫురించేటట్లు చిత్రీకరిస్తున్న ఉదంతాలను చూసి మనం విచారిస్తు న్నాం.గురువు పాఠమే కాదు గుణపాఠం కూడా చెప్పగలడు.



కవి తనకు చదువు చెప్పిన గురువు గొప్పదనాన్ని గుర్తు చేసుకుంటూనే, తాను గురువుగా ఎంతోమంది పిల్లలకు జ్ఞానం పంచుతున్నాడు. అలా గురువుగా తన తొలి ప్రయాణం ఆరంభించిన పాఠశాల గురుతుల్ని వదిలొచ్చిన జ్ఞాపకాలు గా చప్పరిస్తాడు ఇలా.../ **ఇంటర్వెల్ లో చప్పని ఛాయ్ తో/ తీయని కబుర్లు కలుపుకుని ఆస్వాదించిన / ఖాళీ గ్లాసుల్లా ఇంకొన్నిసార్లు** అని చక్కని భావుకతతో నెమరేసుకుంటాడు. అయితే కార్పొరేట్ విద్యా వ్యవస్థలో ఉద్యోగిగా తన వృత్తి నుంచి చిన్నచిన్నగా దూరం జరిగి విద్యను వ్యాపారం చేయడానికి తాను ఒక సమిదగా కావడంతో గురువుగా బాధను వ్యక్తం చేస్తాడు.

**నేల నిఘంటువుల్ని తవ్వి / మట్టిమనుషుల్ని పరిచయం చేసి ఎన్నాళ్లయినదో / శూన్యాన్ని తాకి స్తూలాన్ని కనిపెట్టే ఆ ప్రయోగశాలలకు కొత్త కొలతలు నిర్దేశించి ఎన్నేళ్లయిందో!** అని బాధపడుతూ

**ఎంట్రీ ఫీని బట్టి/ ఎవరిక్కావాల్సిన ఆశలను/ తూచి తూచి పాయలుగా విభజించి అమ్ముడమే/ ఇప్పుడు నా పని**

కార్పొరేట్ విద్యావ్యవస్థలో ఉన్న వాస్తవ వ్యాపార దృష్టిని కళ్ళకు కడుతాడు.

ఇజాల పేరుతో మేనరిజం మరిచి కృత్రిమ జీవితాన్ని అల్లుకుని మరబొమ్మల్లా నడయాడుతున్న మనుషుల నైజాన్ని, నిజాన్ని పెళ పెళ విరిసే మెరుపుల వాక్యాలను ఈ కవితాసంపుటిలో ఒంపుతున్నాడు దాదా ఖలందర్. మనిషి కృత్రిమ జీవితానికి అలవాటు పడి తన అనుభవాలకి, ఆనందాలకి కృత్రిమత్వాన్ని తొడుక్కుని, జీవించడాన్ని కోల్పోతున్న క్షణాల్ని మనందరం చూస్తున్నాం. అటువంటి కృత్రిమ జీవితాన్ని అనుసరిస్తున్నటువంటి మానవుల జీవితాన్ని చక్కగా కెమికల్ లైఫ్ అనే కవితలో కవి దాదా ఖలందర్ చాలా చక్కగా వివరిస్తారు.

జీవితం ఎప్పుడూ ఎన్నో అనుబంధాల మిశ్రమాల రసాయన కలయిక అంటాడు. ఇది చాలా గొప్ప భావ చిత్రం. నిజంగానే మనిషి జీవితం ఒక కృత్రిమత్వాన్ని పోగేసుకుని తన నిజమైన జీవనాన్ని కోల్పోతున్నది, కేవలం మనిషి జీవితాన్ని సాగదీస్తున్నాడా లేదా జీవనాన్ని ఆనందిస్తున్నాడా అన్న అనుమానం మనందరికీ కలుగుతుంది. ఎందుకంటే మనిషి తనదైన జీవితాన్ని కోల్పోయి ఇతరుల కోసం మాత్రమే తన జీవితాన్ని కలగంటున్నాడు, కొనసాగిస్తున్నాడు. అందుకే కవి ఇలా అంటున్నాడు యాంత్రికంగా కలుస్తున్న భావ రసాలతో ఆప్యాయత ద్రవం ఏ స్నేహాన్ని బదిలీ చేయనట్టు అన్యోన్యతల జీవనం కాస్త మెట్రో పద్ధతులంటూ ఆర్టిఫిషియల్ దేహం తొడుగుతూ

**ఏ ఆత్మీయ ప్రేమ భావనను / విస్తారంగా హృదయ పాత్రలోకి జారనీయడం లేదు** అని చాలా హృద్యంగా కవి రాస్తున్నాడు.అక్కడితో ఆగకుండా కవి మనిషి యొక్క తత్వాన్ని మళ్లీ ఇలా అంటాడు

**ఇప్పుడు అందరం ఇలాగే బతకాలి / అన్ని కోల్పోయినా... కోల్పోనట్టు / ఏమి కోల్పోకపోయినా... కోల్పోయినట్టు** అంటూ కవి జీవిత వాస్తవ చిత్రాన్ని తప్పదనుకుంటా అనే కవితలో సజీవంగా చిత్రిస్తాడు.

మనిషిలోని మంచితనం మటుమాయమైన ప్రస్తుత పరిస్థితుల్లో మనిషన్నవాడు,మనసున్న వాడు కనిపించ కుండా పోయిన స్థితిగతులనుఎడారి పూల పరిమళం అనే కవితలో చాలా చక్కగా కవి తనదైన శైలిలో వివరిస్తాడు.

**కొందరికి వాక్యమతడు / కొందరికి పుస్తకంలో సందేశమతడు / ఇంకొందరికి ఆచరణతడు / నాకు మాత్రం ఎప్పుడూ చదవని మనిషనే అక్షరమతడు /నేటి ఎడారి జీవనాల్లో ఆత్మీయతను నాటే కలమంటి చెట్టతడు**

అంటూ మనిషి యొక్క జాడను వెతికే క్రమాన్ని, మానవత్వ అవసరాన్ని నొక్కి చెబుతాడు.

ఇలా తన జీవనయానమే తన కవిత్వమై పొద్దు పొడిచింది. తన తొలి కవితాసంపుటితోనే తనదైన నూతన అభివ్యక్తిని పట్టుకున్నాడు. శిల్పం పట్ల కొంచెం శ్రద్ధ అవసరం. భిన్న సమాసాలతో భావ చమత్కృతి కోసం ప్రయత్నం కనిపిస్తుంది. ఈ విషయంలో కూడా కవికి జాగ్రత్త అవసరం. పదునైన గొంతుకగా సాహితీయానం మొదలుపెట్టిన దాదా ఖలందర్ అందమైన అనుభవాల పుటలు కుట్టినందుకు అభినందనలు తెలుపుతున్నాను.

# బిజినెస్

## క్వాల్‌కామ్ భారత్ ప్రపంచ సాంకేతిక కీలక పాత్ర



బెంగళూరులోని బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కేంద్రాల ఇంజినీరింగ్ బృందాల సహకారంతో క్వాల్‌కామ్ అత్యంత సూక్ష్మ స్థాయి అర్ధచాలక చిప్ రూపకల్పనను విజయవంతంగా పూర్తి చేసి, దేశం గ్లోబల్ సాంకేతిక నవోన్నతిలో కీలక కేంద్రంగా ఎదుగుతోందని చూపించింది. రెండు దశాబ్దాలకుపైగా సాగిన పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, వైర్‌లెస్, గణన, కృత్రిమ మేధస్సు, వ్యవస్థ స్థాయి రూపకల్పనలలో లోతైన సామర్థ్యాలు భారత్‌లో బలమైన అర్ధచాలక పర్యావరణాన్ని నిర్మిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ నేతల సందర్శన ఈ పురోగతికి మరింత బలం చేకూర్చగా, దేశీయ ప్రతిభతో ప్రపంచ అవసరాలకు సాంకేతిక పరిష్కారాలు అందించడంలో భారత్ పాత్ర మరింత విస్తరిస్తోందని ఈ ఘట్టం స్పష్టంచేసింది.

## అభ్యాస్ లా ప్రెప్ సిఎల్‌ఏటి విజయంలో అగ్రగామి




హైదరాబాద్‌లో కేంద్రంగా పనిచేస్తున్న అభ్యాస్ లా ప్రెప్ మరోసారి సిఎల్‌ఏటి ఫలితాల్లో విశేష ప్రతిభను ప్రదర్శించి, నలభైకు పైగా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ప్రవేశాలతో తన అకడమిక్ బలాన్ని చాటింది. నల్సార్, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించడంలో సంస్థ యొక్క క్రమబద్ధమైన బోధన విధానం, నిరంతర పరీక్షా విశ్లేషణ, విద్యార్థి కేంద్రిత మార్గనిర్దేశం కీలక పాత్ర పోషించాయి. భావనాత్మక స్పష్టత, విశ్లేషణాత్మక ఆలోచన, నైతిక విలువలపై దృష్టితో భవిష్యత్ న్యాయవేత్తలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సంస్థ నాయకత్వం పేర్కొంటూ, ఈ విజయం హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన న్యాయ విద్యలో అభ్యాస్ లా ప్రెప్ స్థానాన్ని మరింత బలపరిచిందని తెలిపింది.

## ఆక్సిస్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఈలకు సౌర ఆర్థిక మద్దతు



ఆక్సిస్ బ్యాంక్ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్వచ్ఛ శక్తి వైపు మారేందుకు తోడ్పడేలా పైకప్పు సౌర విద్యుత్ ఆర్థిక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా భరోసా అవసరం లేకుండా తక్కువ మొత్తాల నుంచి భారీ మొత్తాల వరకు రుణాలు అందించి, దీర్ఘకాల తిరిగి చెల్లింపు సౌలభ్యాన్ని కల్పిస్తోంది. స్వంత సౌర వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే అవకాశంతో సంస్థలు విద్యుత్ ఖర్చులను తగ్గించుకుని, శక్తి వినియోగంలో స్వావలంబన సాధించడంతో పాటు దీర్ఘకాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుకోవచ్చు. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ సేవలో నాణ్యమైన పరికరాలు, సాంకేతిక భాగస్వామ్యంతో పారదర్శకతను కల్పించి, స్వచ్ఛ శక్తి వినియోగంలో భారత్ లక్ష్యాలకు తోడ్పడాలని బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది.

## నాన్‌వెజ్ ప్రియులకు షాక్.. పెరిగిన ధరలు



ఆదివారంవస్తే చాలు అందరి ఇళ్లలో తప్పక చికెన్ లేదా మటన్ కర్రీ ఘుమఘుమలాడాల్సిందే. కొంతమంది వారానికి ఒకసారి మాత్రమే చికెన్ కర్రీ తింటే మరికొంతమంది మాత్రం వారానికి రెండు మూడు సార్లు అయిన చికెన్ తింటుంటారు. ఈ తరుణంలో ఆదివారం వస్తే మాంసం ప్రియులకు ముక్క లేనిదే ముద్ద దిగదు. సాధారణంగా సండే రోజు చాలా మంది వీకాఫ్, పిల్లలకు స్కూల్ హాలిడే ఉండటంతో చికెన్‌తో స్పైసీగా వివిధ రకాల వంటకాలు చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా తింటుంటారు.

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల మాంసం ప్రియులకు ఊహించని షాక్ తగిలింది. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.270 నుంచి రూ.280 మధ్య ఉండగా.. విజయవాడ , విశాఖపట్నం లో రూ.230 నుంచి రూ.255 వరకు కొనసాగుతోంది. గుంటూరు, తిరుపతిలో స్కిన్ లెస్ కేజీ రూ.220-230 వరకు పలుకుతోంది. ఆదివారం కావడంతో డిమాండ్ పెరిగి ధరలు ప్రభావితమయ్యాయి. ప్రాంతాన్ని బట్టి ఈ ధరల్లో రూ.10 నుంచి రూ.20 తేడా ఉండవచ్చు. వేసవిలో కోళ్ళ ఉత్పత్తి తగ్గడం కూడా ధరలు పెరుగుదలకు కారణం కావచ్చని పలువురు భావిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో మటన్ కేజీ ధర రూ.900-1000 వరకు ఉంది. అయితే చికెన్ ధరలు ఒక్కసారిగా పెరగడంతో మాంసం ప్రియులు షాక్‌కు గురవుతున్నారు.

## జూబ్లీ హిల్స్‌లో బ్రిటైమ్ లండన్ వాచ్‌ల ఆవిష్కరణ




హైదరాబాద్‌లో 1948 నుండి విశ్వసనీయతను సంపాదించుకున్న రమేశ్ వాచ్ కంపెనీ, తన లగ్జరీ విభాగాన్ని విస్తరించుకుంటూ జూబ్లీ హిల్స్ స్టోర్‌లో బ్రిటైమ్ లండన్ వాచ్‌లను ఆవిష్కరించింది. ఈ ప్రారంభంతో బ్రిటైమ్ లండన్ తెలంగాణ మార్కెట్‌లో, ముఖ్యంగా హైదరాబాద్‌లో అధికారికంగా ప్రవేశించింది.

మెకానికల్ ఖచ్చితత్వం మరియు ఆధునిక బ్రిటిష్ డిజైన్‌కు పేరుగాంచిన బ్రిటైమ్ లండన్, పురుషుల కోసం రూపొందించిన ఆటోమేటిక్ వాచ్‌లలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉంది. ఈ వాచ్‌లు ఇన్ హౌస్ ఆటోమేటిక్ యంత్రాంగం, బలమైన ఉక్కు కేసు మరియు సఫైర్ గాజుతో తయారవుతూ దీర్ఘకాలిక నాణ్యతను అందిస్తాయి.

ఈ సందర్భంగా రమేశ్ వాచ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ చుగాని మాట్లాడుతూ, విలువ, నాణ్యత మరియు దీర్ఘకాలిక ఆకర్షణ కలిగిన బ్రాండ్‌లనే తమ సంస్థ ఎంపిక చేస్తుందని తెలిపారు. బ్రిటైమ్ లండన్ తత్వం తమ ఆలోచనలకు అనుగుణంగా ఉండటంతో వినియోగదారులకు ప్రత్యేకమైన లగ్జరీ అనుభవం అందించగలమని ఆయన అన్నారు.

సంస్కృతి టైమ్ గ్రూప్ ప్రతినిధులు కూడా భారతీయ వాచ్ ప్రియుల కోసం ఖచ్చితత్వం మరియు కారిగిరికి ప్రాధాన్యత ఇచ్చే టైమ్‌పీసులను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం బ్రిటైమ్ వాచ్‌లు జూబ్లీ హిల్స్‌తో పాటు హైదరాబాద్‌లోని పది కంటే ఎక్కువ రమేశ్ వాచ్ కంపెనీ స్టోర్లలో అందుబాటులో ఉండగా, ఇది దక్షిణ భారతదేశంలో బ్రాండ్ విస్తరణకు తొలి అడుగుగా నిలుస్తోంది.

ధైర్యమైన డిజైన్, మల్టీఫంక్షనల్ కాంప్లికేషన్స్ మరియు ప్రీమియం మెటీరియల్స్‌తో కూడిన బ్రిటైమ్ కలెక్షన్ ఇప్పుడు రమేశ్ వాచ్ కంపెనీ జూబ్లీ హిల్స్ స్టోర్‌తో పాటు హైదరాబాద్‌లోని 10కి పైగా స్టోర్లలో అందుబాటులో ఉంది. ఇది హైదరాబాద్ మరియు దక్షిణ భారతదేశంలో బ్రాండ్ విస్తరణకు తొలి అడుగుగా నిలుస్తుంది.

## భారీ తగ్గింపుతో పసిడి ధరలు పెట్టుబడిదారులకు ఊరట



అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు స్వల్పంగా పెరిగినప్పటికీ, దేశీయంగా మాత్రం ఇంకా గతంలో నమోదైన అత్యధిక స్థాయికి చాలా తక్కువగానే కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి ఏడవ తేదీ శనివారం నాడు ఇరవై నాలుగు క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర లక్ష యాభై రెండు వేల మూడు వందల యాభై రూపాయలుగా ఉంది. అదే సమయంలో ఇరవై రెండు క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర లక్ష నలభై రెండు వేల ఎనిమిది వందల రూపాయలుగా నమోదైంది. ఈ ధరలు గత గరిష్ట స్థాయితో పోలిస్తే సుమారు ముప్పై వేల రూపాయలు తక్కువగా ఉండటం గమనార్హం.

గడచిన రెండు వారాలుగా పసిడి ధరల్లో గణనీయ-ంమైన తగ్గుదల కనిపించింది. అంతర్జాతీయంగా ధరలు కొంత పుంజుకున్నప్పటికీ, ఇటీవల జరిగిన భారీ పతనం తర్వాతే ఈ స్వల్ప పెరుగుదల వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఒక ఔన్స్ పసిడి ధర ప్రస్తుతం నాలుగు వేల తొమ్మిది వందల పదహారు అమెరికా కరెన్సీ యూనిట్లకు చేరింది. తక్కువ ధరలకు లభిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పెట్టుబడిదారులు పసిడి కొనుగోళ్లపై ఆసక్తి చూపడం వల్లే ఈ స్వల్ప పెరుగుదల చోటు చేసుకుంది.

అయితే మొత్తం మీద గత ఐదు వరుస సెషన్లను పరిశీలిస్తే పసిడి ధరలు దిగజారినట్టే కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా కరెన్సీ బలపడటం చెప్పబడుతోంది. గత రెండు వారాలుగా ఆ కరెన్సీ విలువ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో పసిడిపై ఒత్తిడి పెరిగింది. అయితే తాజాగా ఆ విలువ కొంత తగ్గడంతో పసిడి ధరల్లో స్వల్పమైన ఊరట కనిపించింది.

ఇదిలా ఉండగా, అమెరికా మరియు ఇరాన్ దేశాల మధ్య కొనసాగుతున్న చర్చల్లో స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపుతోంది. ఈ అనిశ్చిత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి వైపు మళ్లుతున్నారు. ప్రముఖ వస్తు లోహాల విశ్లేషకులు చెబుతున్నదాని ప్రకారం, ప్రస్తుతం ధరలు తగ్గినట్టే కనిపించినా భవిష్యత్తులో పెద్ద స్థాయి మార్పులు జరిగితే తప్ప పసిడి మళ్లీ కొత్త గరిష్టాలను తాకే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

## భారీ పతనంతో వెండి ధరలు పెట్టుబడిదారుల్లో ఆందోళన



అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు స్వల్పంగా పెరిగినప్పటికీ, దేశీయంగా మాత్రం ఇంకా గతంలో నమోదైన అత్యధిక స్థాయికి చాలా తక్కువగానే కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి ఏడవ తేదీ శనివారం నాడు ఇరవై నాలుగు క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర లక్ష యాభై రెండు వేల మూడు వందల యాభై రూపాయలుగా ఉంది. అదే సమయంలో ఇరవై రెండు క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర లక్ష నలభై రెండు వేల ఎనిమిది వందల రూపాయలుగా నమోదైంది. ఈ ధరలు గత గరిష్ట స్థాయితో పోలిస్తే సుమారు ముప్పై వేల రూపాయలు తక్కువగా ఉండటం గమనార్హం.

గడచిన రెండు వారాలుగా పసిడి ధరల్లో గణనీయ-ంమైన తగ్గుదల కనిపించింది. అంతర్జాతీయంగా ధరలు కొంత పుంజుకున్నప్పటికీ, ఇటీవల జరిగిన భారీ పతనం తర్వాతే ఈ స్వల్ప పెరుగుదల వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఒక ఔన్స్ పసిడి ధర ప్రస్తుతం నాలుగు వేల తొమ్మిది వందల పదహారు అమెరికా కరెన్సీ యూనిట్లకు చేరింది. తక్కువ ధరలకు లభిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పెట్టుబడిదారులు పసిడి కొనుగోళ్లపై ఆసక్తి చూపడం వల్లే ఈ స్వల్ప పెరుగుదల చోటు చేసుకుంది.

అయితే మొత్తం మీద గత ఐదు వరుస సెషన్లను పరిశీలిస్తే పసిడి ధరలు దిగజారినట్టే కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా కరెన్సీ బలపడటం చెప్పబడుతోంది. గత రెండు వారాలుగా ఆ కరెన్సీ విలువ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో పసిడిపై ఒత్తిడి పెరిగింది. అయితే తాజాగా ఆ విలువ కొంత తగ్గడంతో పసిడి ధరల్లో స్వల్పమైన ఊరట కనిపించింది.

ఇదిలా ఉండగా, అమెరికా మరియు ఇరాన్ దేశాల మధ్య కొనసాగుతున్న చర్చల్లో స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపుతోంది. ఈ అనిశ్చిత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి వైపు మళ్లుతున్నారు. ప్రముఖ వస్తు లోహాల విశ్లేషకులు చెబుతున్నదాని ప్రకారం, ప్రస్తుతం ధరలు తగ్గినట్టే కనిపించినా భవిష్యత్తులో పెద్ద స్థాయి మార్పులు జరిగితే తప్ప పసిడి మళ్లీ కొత్త గరిష్టాలను తాకే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

## ట్రంప్ శిక్షాత్మక సుంకం తొలగింపు భారత్ రష్యా చమురు ప్రభావాలు



ట్రంప్ శిక్షాత్మక సుంకాన్ని తొలగించడంతో అంతర్జాతీయ వాణిజ్య వాతావరణంలో మార్పులు కనిపించవచ్చు. ఈ నిర్ణయం ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలను మళ్లీ సమతుల్యం చేసే ప్రయత్నంగా భావించబడుతోంది. ముఖ్యంగా ఇంధన వనరులపై ఆధారపడే దేశాల నిర్ణయాలు ఈ పరిస్థితిలో కీలకంగా మారుతాయి. భారత్ వంటి దేశాలు తమ ఆర్థిక ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని స్పందించాల్సి ఉంటుంది.

భారత్ రష్యా నుండి ముడి చమురును కొనుగోలు చేయడం ఆపితే ఇంధన ధరలపై ప్రత్యక్ష ప్రభావం పడే అవకాశం ఉంది. తక్కువ ధరకు లభిస్తున్న చమురు లేకపోతే దిగుమతి ఖర్చులు పెరుగుతాయి. దీని వల్ల దేశీయంగా పెట్రోలు డీజిల్ ధరలు పెరిగి సాధారణ ప్రజలపై భారం పడవచ్చు. పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు కూడా పెరిగే ప్రమాదం ఉంటుంది.

రష్యా నుండి కొనుగోళ్లు నిలిపివేస్తే భారత్ ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. పశ్చిమ ఆసియా దేశాలు లేదా ఇతర చమురు ఉత్పత్తి దేశాల వైపు మొగ్గు చూపాల్సి ఉంటుంది. అయితే అక్కడి ధరలు ఎక్కువగా ఉండటం వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతుంది. దీర్ఘకాలంలో ఇంధన భద్రతపై కొత్త వ్యూహాలు అవసరం అవుతాయి.

మరోవైపు రాజకీయంగా కూడా ప్రభావాలు కనిపించవచ్చు. రష్యాతో ఉన్న స్నేహ సంబంధాలు కొంత బలహీనపడే అవకాశం ఉంది. అదే సమయంలో ఇతర శక్తివంతమైన దేశాలతో సంబంధాలు మెరుగుపడవచ్చు. మొత్తంగా చూస్తే చమురు కొనుగోళ్లపై తీసుకునే నిర్ణయం ఆర్థిక రాజకీయ రంగాల్లో విస్తృత ప్రభావాలను చూపే అంశంగా మారుతుంది.

## ఈఎంఐ మిస్ అయినప్పుడు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు




ప్రతి నెల మొదటి తేదీ దగ్గర, లోన్ లేదా వస్తువుల ఈఎంఐ కట్టడం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధాన ఆందోళనగా మారుతుంది. ఆర్థిక అవసరాల కోసం రుణం తీసుకున్నా, వస్తువులను విడతలలో కొనుగోలు చేసినా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి. ఒకసారి చెల్లింపు ఆలస్యం అవ్వడం లేదా మిస్ కావడం వల్ల భారీ వడ్డీలు, రికవరీ చర్యలు, మరియు క్రెడిట్ స్కోరు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అనుకోని పరిస్థితుల్లో ఈఎంఐ చెల్లించకపోతే వెంటనే బ్యాంకులను సంప్రదించడం అత్యంత అవసరం.

ఒకసారి ఈఎంఐ మిస్ అయినా, 30 రోజుల లోపే తిరిగి చెల్లిస్తే దీని ప్రభావం పెద్దగా ఉండదు. బ్యాంకులు కస్టమర్ల చెల్లింపు సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయవు, మరియు క్రెడిట్ బ్యూరోలు గత చెల్లింపులను గమనిస్తాయి. చిన్న పొరపాట్లు ఒకోసారి జరుగుతుంటే, అవి సాధారణంగా ప్రామాణికంగా పరిగణించబడతాయి. కానీ అదే చెల్లింపు మరింత ఆలస్యమైతే, వడ్డీ భారం పెరుగుతుంది, రికవరీ చర్యలు తీసుకుంటారు మరియు క్రెడిట్ స్కోరు కూడా తగ్గుతుంది.

ఈఎంఐ మిస్ అయినప్పుడు వెంటనే బ్యాంకును సంప్రదించడం ముఖ్యమే. మీ ఆర్థిక పరిస్థితిని వివరించాలి, మరియు అవసరమైతే చెల్లింపు తేదీ మార్చడం లేదా తాత్కాలిక ఉపశమనం పొందడం కోసం ప్రయత్నించాలి. మంచి క్రెడిట్ చరిత్ర ఉన్నవారికి బ్యాంకులు సాధారణంగా సహకరిస్తాయి. అయితే, చాలా మంది భయంతో లేదా సరైన సమాచారం లేకుండా బ్యాంకులను సంప్రదించరు, దీని వలన సమస్యలు మరింత పెరుగుతాయి.

తద్వారా, ఈఎంఐ చెల్లించకపోవడం కేవలం జరిమానాలు, వడ్డీలను పెంచుతుంది, భారం ఎక్కువ చేస్తుంది. దీన్ని నియంత్రించడానికి, ఆలస్యం అయినప్పటికీ, సమయానికి స్పందించడం అత్యంత ముఖ్యం. బ్యాంక్‌తో తక్షణం సంప్రదించడం ద్వారా, మీరు క్రెడిట్ స్కోరు దెబ్బతిన్న అవకాశాలను తగ్గించవచ్చు మరియు ఆర్థిక ఒత్తిడి నుండి బయటపడవచ్చు.

## పిఎఫ్ ద్వారా ఉచితంగా రూ.7 లక్షల జీవిత బీమా లాభం



ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల జీతం నుంచి ప్రామాణికంగా పీఎఫ్ ఖాతాకు డబ్బు డిడెక్ట్ అవుతుంది. చాలా మందికి ఈ డబ్బు పొదుపుగా మాత్రమే అనిపించినప్పటికీ, ఇందులో ఒక గోప్యమైన లాభం కూడా ఉంటుంది. ఇపిఎఫ్ఓ ఉద్యోగులకు పెన్షన్, పొదుపు మాత్రమే కాకుండా, ఉచిత జీవిత బీమా కూడా అందిస్తుంది. ఈడీఎల్ఐ (ఎంప్లాయిస్ డిపాజిట్-లింక్డ్ ఇన్సూరెన్స్) పథకం ద్వారా ఉద్యోగి మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక రక్షణ ఇస్తుంది, దీని కోసం ఉద్యోగికి ఒక్క పైసా చెల్లించాల్సిన అవసరం లేదు.

ఈ బీమా మొత్తం ఉద్యోగి జీతం ఆధారంగా నిర్ణయించబడుతుంది. గత 12 నెలల ప్రాథమిక జీతం మరియు డియర్‌నెస్ అలవెన్స్ ఆధారంగా, సగటు జీతానికి 35 రెట్లు లెక్కించబడుతుంది. అదనంగా రూ.1.75 లక్షల బోనస్‌ను జోడిస్తే, గరిష్టంగా రూ.7 లక్షల వరకు లాభం వస్తుంది. జూఫీూ గరిష్ట జీత పరిమితిని రూ.15,000గా నిర్ణయించింది, అందువలన ఎక్కువ జీతం ఉన్నా గరిష్ట కవర్ పరిమితం ఉంది.

పిఎఫ్ ఖాతాదారుడు సర్వీసులో ఉన్నప్పుడు మ-రణిస్తే, వారి నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. ఈడీఎల్ఐ ఫారం 5 ఐఎఫ్, మరణ ధృవీకరణ పత్రం, ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, పుట్టిన తేదీ రుజువు వంటి పత్రాలను సమర్పించాలి. నాన్-కంట్రిబ్యూటరీ వ్యవధిలో కూడా క్లెయిమ్‌లను తిరస్కరించకుండా ఇపిఎఫ్ఓ చూడుతుంది.

ఆలస్యమైతే 12% వార్షిక వడ్డీ చెల్లింపుతో కలిగి ఉంటుంది.

బీమా డబ్బు మొదట పిఎఫ్ నామినీకి వస్తుంది. నామినీ లేకపోతే, జీవిత భాగస్వామి, 25 సంవత్సరాల కింద వయస్సు ఉన్న కుమారులు లేదా పెళ్లికాని కుమార్తెలు క్లెయిమ్ చేసుకోవచ్చు. అందువల్ల, పిఎఫ్ లో ఇ-నామినేషన్ పూర్తి చేయడం చాలా ముఖ్యం. ఇది ఉద్యోగి లేని సందర్భంలో కుటుంబానికి సులభంగా, వేగంగా ఆర్థిక రక్షణను అందిస్తుంది.

కానీ ఈ బీమా లాభం ఉపయోగకరంగా ఉండటానికి కొన్ని ముఖ్య విషయాలను గమనించడం అవసరం.

ఉద్యోగి ప్రీమియం చెల్లించకపోవడం వల్ల, ఈడీఎల్ఐ పూర్తిగా కంపెనీ భారం. కాబట్టి, ఉద్యోగి ఖాతాలో జమ అయ్యే పిఎఫ్ మొత్తానికి ఇది ప్రభావితం అవ్వదు. దీని వలన, ఉద్యోగి డబ్బు పొదుపు, రిటైర్మెంట్ సొమ్ము అలాగే ఉంటుంది.

ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే, ఈడీఎల్ఐ పథకం కింద కవర్ మొత్తం సాధారణంగా ఉద్యోగి మరణించిన సందర్భంలో మాత్రమే చెల్లించబడుతుంది. ఉద్యోగి ఇంకా పని చేస్తున్నప్పుడు లేదా కేవలం ఉద్యోగం విడిచేసిన సందర్భంలో, కవరేజ్ కొనసాగదు. అందువల్ల, జీవిత బీమా యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవడం, కుటుంబానికి భవిష్యత్ ఆర్థిక భద్రత కల్పించడం అవసరం.

తద్వారా, పిఎఫ్ ఖాతా ఉంటే ఉద్యోగికి ఒక అద్భుతమైన సురక్షిత లాభం లభిస్తుంది. ఇది ఉద్యోగి కుటుంబానికి ఆకస్మిక పరిస్థితులలో ఆర్థిక భారం తగ్గిస్తుంది.

ఈడీఎల్ఐ ద్వారా రూ.7 లక్షల వరకు ఉచిత కవరేజ్ పొందడం ఒక అపారమైన అవకాశం. అందుకే, పిఎఫ్ ఖాతా లో ఉన్న ప్రతీ ఉద్యోగి ఈ హిడెన్ లాభాన్ని తెలుసుకొని, అవసరమైన పత్రాలను సకాలంలో సిద్ధం చేయడం అత్యంత అవసరం.

## హైదరాబాద్‌లో అద్దె ఇంట్లో ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు




హైదరాబాద్, బెంగళూరు, పూణే, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఉద్యోగులు అద్దె ఇంట్లో నివసిస్తున్నట్లయితే, కేంద్ర ప్రభుత్వం హెచ్‌ఆర్‌ఏ పన్ను మినహాయింపు విస్తరించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు ఈ ప్రయోజనం ప్రధానంగా నాలుగు మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం అయ్యింది.

కానీ పెరుగుతున్న అద్దెలు, ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఈ నగరాల్లో నివసించే ఉద్యోగులకు సైతం 50 శాతం హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు ఇవ్వడం వల్ల, వారి ఆర్థిక భారం తగ్గుతుంది. ఇది ఉద్యోగులకు ఒక పెద్ద ఉపశమనం.

ప్రస్తుత నిబంధనల ప్రకారం ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నైలో నివసిస్తే జీతం 50 శాతం వరకు హెచ్‌ఆర్‌ఏ క్లెయిమ్ చేయవచ్చు.

ఇతర నగరాల్లో, వీలైన హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు పరిమితి 40 శాతం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదన ద్వారా బెంగళూరు, హైదరాబాద్, పూణే, అహ్మదాబాద్ నగరాలను కూడా మెట్రో వర్గంలో చేర్చాలని సూచించింది.

దీని వల్ల మొత్తం ఎనిమిది నగరాల్లో ఉద్యోగులు 50 శాతం హెచ్‌ఆర్‌ఏ మినహాయింపుకు అర్హులవుతారు.

ఈ మార్పుకు ప్రధాన కారణం ఈ నగరాల జీవన వ్యయం పెరగడం మరియు ఆర్థిక కేంద్రాలుగా మారడం. గత దశాబ్దంలో ఈ నగరాలు సాంకేతికత, తయారీ, సేవా రంగాల్లో ప్రధాన కేంద్రాలుగా మారాయి.

పెరుగుతున్న ఉపాధి అవకాశాల కారణంగా నివాస అద్దెలు విపరీతంగా పెరిగాయి. ఈ పరిస్థితిని గమనించి, కేంద్ర ప్రభుత్వం హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు పరిమితిని 40 శాతం నుండి 50 శాతానికి పెంచే చర్య తీసుకుంటోంది.

పాత పన్ను విధానంలో హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు పొందిన ఉద్యోగులకు ఇది ముఖ్యమైన లాభం. 50 శాతం మినహాయింపు ద్వారా పన్ను విధించదగిన ఆదాయం తగ్గిపోతుంది, తద్వారా జేబులో ఎక్కువ డబ్బు మిగిలిపోతుంది.

కొత్త పన్ను విధానంలో హెచ్‌ఆర్‌ఏ మినహాయింపులు లభించవు, కాబట్టి ఈ మార్పు పాత విధానాన్ని ఎంచుకున్న ఉద్యోగులకు మాత్రమే ఉపయోగపడుతుంది.

## మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ విక్రయాల వృద్ధి

ముంబైలో ఫిబ్రవరి నెలలో మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్‌కు చెందిన వ్యవసాయ పరికరాల వ్యాపారం జనవరి రెండు వేల ఇరవై ఆరు నెలకు సంబంధించిన ట్రాక్టర్ విక్రయ ఫలితాలను ప్రకటించింది. దేశీయ మార్కెట్లో జనవరిలో ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై నాలుగు ట్రాక్టర్లు విక్రయమై గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే నలభై ఆరు శాతం బలమైన వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మరియు ఎగుమతి కలిపిన మొత్తం విక్రయాలు నలభై వేల ఆరు వందల నలభై మూడు యూనిట్లకు చేరాయి. ఎగుమతులు రెండు వేల ఒక వంద యాభై తొమ్మిది ట్రాక్టర్లుగా ఉండి డెబ్బై రెండు శాతం పెరుగుదల చూపాయి. రిజర్వాయర్లలో నీటి మట్టాలు అధికంగా ఉండటంతో రబీ పంటల విత్తనం రికార్డు స్థాయిలో సాగి ఈ వృద్ధికి మద్దతిచ్చిందని, అలాగే ప్రభుత్వ బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి అధిక కేటాయింపులు వ్యవసాయం మరియు యాంత్రీకరణకు రాబోయే నెలల్లో మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని వ్యవసాయ పరికరాల వ్యాపార అధ్యక్షుడు వీజయ్ నక్రా తెలిపారు. జనవరి వరకు సమీకృతంగా చూస్తే దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో కూడా విక్రయాలు గణనీయంగా పెరిగి కంపెనీ బలమైన స్థితిని ప్రతిబింబించాయి.

## ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ అనిశ్చితి నివేదిక

ADITYA BIRLA CAPITAL
LIFE INSURANCE

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ విడుదల చేసిన అనిశ్చిత్ సూచీ రెండు పాయింట్ సున్నా అధ్యయనం ప్రకారం హైదరాబాద్‌వాసులు దేశ సగటుతో పోలిస్తే కొంత తక్కువ అనిశ్చితిని ప్రదర్శిస్తున్నప్పటికీ దక్షిణాది ప్రాంత సగటుతో పోలిస్తే ఎక్కువ ఆందోళనలో ఉన్నారు. నగరానికి సంబంధించిన సూచీ డెబ్బై ఆరు స్థాయిలో ఉండగా, వ్యక్తిగత డేటా భద్రత, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల భద్రత, ఆన్‌లైన్ మోసాలు ప్రధాన ఆందోళనలుగా వెలుగులోకి వచ్చాయి. నేరాల పెరుగుదల, కాలుష్యం, జీవన వ్యయాలపై ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం కూడా నగరవాసులను కలవరపెడుతున్న అంశాలుగా ఉన్నాయి. సామాజిక ఆర్థిక స్థాయిల పరంగా చూస్తే అధిక ఆదాయ వర్గాలతో పోలిస్తే మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గాల్లో అనిశ్చితి ఎక్కువగా కనిపించింది. బీమా పాలసీల సంఖ్య పెరిగే కొద్దీ ఆందోళన గణనీయంగా తగ్గుతుండటం ఆర్థిక సన్నద్ధత ప్రాముఖ్యతను సూచిస్తోంది. వయస్సు, లింగం, కుటుంబ స్థితి ఆధారంగా కూడా అనిశ్చితి స్థాయిల్లో వ్యత్యాసాలు కనిపించాయి. మొత్తం మీద ఆర్థిక బాధ్యతలు, డిజిటల్ భద్రత, ఆరోగ్య ఖర్చులు మరియు జీవనశైలీ ఒత్తిళ్లు హైదరాబాద్‌లోని అనిశ్చితికి ప్రధాన కారణాలుగా ఈ నివేదిక వెల్లడిస్తూ, ముందస్తు ప్రణాళికలు మరియు సరైన భద్రత చర్యల ద్వారా ఆత్మవిశ్వాసం పెంచుకోవచ్చని స్పష్టం చేసింది.

## ఎస్ఐపి 7-5-3-1 రూల్ డబ్బు వృద్ధి వ్యూహం




ఎస్ఐపి ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెంచడం అనేది ప్రతి ఒక్కరి ఆర్థిక లక్ష్యానికి ముఖ్యమైన మార్గం. 7-5-3-1 రూల్ ఈ పెట్టుబడులను సమగ్రంగా ప్లాన్ చేయడానికి సహాయపడుతుంది. దీన్ని పాటించడం ద్వారా చిన్న మొత్తం పెట్టుబడులు కూడా కాలక్రమేణా పెద్దగా మారతాయి. ఈ వ్యూహం నాలుగు ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది: పెట్టుబడి వ్యవధి, డైవర్సిఫికేషన్, మానసిక దృఢత్వం, మరియు ఎస్ఐపి మొత్తంలో క్రమంగా వృద్ధి.

రూల్‌లో మొదటి భాగం కనీసం ఏడేళ్ల పాటు పెట్టుబడి పెట్టడం. మార్కెట్‌లో తాత్కాలిక మార్పులు సాధారణం. దీర్ఘకాలికంగా నిలువబడితే పెట్టుబడులు సమ్మేళనం ద్వారా ఎక్కువ రాబడి ఇస్తాయి. ఏడు సంవత్సరాల వ్యవధి పెట్టుబడులకు సరైన సమయం, ఎందుకంటే డబ్బు స్వయంగా పెరుగడం మొదలవుతుంది. ఎక్కువ కాలం పెట్టుబడి ఉంటే లాభాలు మరింత బలంగా ఉంటాయి.

రెండవ భాగం పెట్టుబడులను ఐదు రకాలుగా విభజించడం. నాణ్యమైన స్టాక్‌లు, విలువ స్టాక్‌లు, జి.ఎ.ఆర్.పి. స్టాక్‌లు, మిడ్ లేదా స్మాల్ క్యాప్స్, గ్లోబల్ స్టాక్‌లు వంటివి ఇందులో వస్తాయి. ఒక రంగం నష్టపోయినా, మిగిలిన రంగాలు మద్దతు ఇస్తాయి. ఇది పెట్టుబడికి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. డైవర్సిఫికేషన్ వల్ల ఏ ఒక్క పెట్టుబడికి ఆధారపడకుండా, మొత్తం పెట్టుబడి సురక్షితంగా ఉంటుంది.

మూడవ మరియు నాల్గవ భాగాలు మానసిక సహనం మరియు ఎస్ఐపి మొత్తంలో క్రమంగా పెంపు. పెట్టుబడిదారు మూడు మానసిక దశలలో ఉంటాడు: రాబడి అధికంగా ఉన్నప్పుడు, తక్కువగా ఉన్నప్పుడు, లేదా ప్రతికూల పరిస్థితుల్లో. ఈ మూడు దశల్లో సహనం అవసరం. అదనంగా, ప్రతి సంవత్సరం ఎస్ఐపి మొత్తాన్ని పెంచడం ద్వారా, పెట్టుబడులు వేగంగా పెరుగుతాయి. ఈ విధానం ద్వారా, పెట్టుబడి లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చు మరియు ఆర్థిక స్వేచ్ఛ సాధ్యమవుతుంది.

## కారు కొరకు డబ్బు సేవ్ చేయడానికి 4 కీలక మార్గాలు



కారు కొనుగోలు చేయడం ప్రతి ఒక్కరి జీవితంలో పెద్ద ఆర్థిక నిర్ణయం. కొందరికి అది సౌకర్యవంతమైన రవాణా సాధనం, మరికొందరికి స్థాయి సూచనగా, మరికొందరికి కుటుంబంతో సుఖంగా సమయాన్ని గడిపే మార్గంగా ఉంటుంది. ఏ కారణంతోనైనా కారు కొనుగోలు చేయడానికి ముందుగా సమగ్రమైన ప్రణాళిక, డబ్బు సేవ్ చేయడం చాలా ముఖ్యం. ఈ గైడ్ నాలుగు ముఖ్యమైన మార్గాలను వివరిస్తుంది, ఇవి మీ డ్రీమ్ కారు కోసం సులభంగా డబ్బు పొదుపు చేయడానికి సహాయపడతాయి.

### బడ్జెట్ ఏర్పరచడం

కారు కొరకు డబ్బు సేవ్ చేయడానికి మొదటి, అత్యంత ముఖ్యమైన దశ బడ్జెట్ రూపొందించడం. మీ ఆదాయం, ఖర్చులను గుర్తించి, ప్రతీ నెల ఎంత సేవ్ చేయగలరో తెలుసుకోవడం అవసరం. కొత్త లేదా పాత కారు కొన్నా పెద్ద పెట్టుబడి అవుతుంది, అందువలన ఆర్థిక ప్రణాళిక అవసరం. బడ్జెట్ తయారు చేయడం ద్వారా సాధ్యమైన సేవింగ్స్ లక్ష్యాలను సెట్ చేసి, ఆర్థిక ఒత్తిడి లేకుండా ఉంటారు.

### డౌన్ పేమెంట్ నిర్ణయించడం

బడ్జెట్ సెట్ చేసిన తర్వాత, డౌన్ పేమెంట్ మొత్తం నిర్ణయించడం ముఖ్యమే. కొత్త కారుకు కనీసం 20%, పాత కారుకు 10% డౌన్ పేమెంట్ ఇవ్వడం మంచిది. ఎక్కువ మొత్తంలో డౌన్ పేమెంట్ ఇవ్వడం వల్ల నెలవారీ చెల్లింపులు తగ్గుతాయి, వడ్డీ ఖర్చులు తగ్గుతాయి, మరియు రుణ పరిస్థితులు మెరుగ్గా ఉంటాయి. అంకితమైన పొదుపు ఖాతా ద్వారా ఎక్కువ మొత్తాన్ని ఒకేసారి చెల్లించడం లేదా పూర్తి కొనుగోలు చేయడం కూడా సాధ్యం.

### కారు సంబంధిత ఖర్చులను పరిగణించడం

కారు ఖర్చు కేవలం కొనుగొన్న ధరతో ముగియదు. ఇంధన ఖర్చులు, బీమా, మంటెనెన్స్, రిజిస్ట్రేషన్ వంటి ఖర్చులను ముందుగానే పరిగణించడం అవసరం. ఇంధన రకం, కిలోమీటరేజ్, బీమా రేట్లు, పాత కార్ల మరమ్మతులు, క్షీణత వంటివి మొత్తం ఖర్చును ప్రభావితం చేస్తాయి. కారు ఎంపికలో వినియోగం, సౌకర్యం, బడ్జెట్ వంటి అంశాలను పరిగణించడం ముఖ్యం.

### విశ్వసనీయ ఆర్థిక ప్రణాళిక ఏర్పాటు చేయడం

కారు కోసం సురక్షితంగా డబ్బు సేవ్ చేయడానికి ప్రత్యేక పొదుపు ఖాతా తీసుకోవడం మంచిది. ఇది ఇతర ఖర్చుల కోసం డబ్బు ఉపయోగించకుండా, లక్ష్యానికి కట్టుబడి ఉండటానికి సహాయపడుతుంది. అంకితమైన ఖాతా ద్వారా లక్ష్యపూర్ణ సేవింగ్, వడ్డీ లభ్యత, ఆర్థిక క్రమశిక్షణ పొందవచ్చు. దీని ద్వారా నెలవారీ కేటాయింపులు సులభంగా నిర్వహించవచ్చు, కారు కోసం కావలసిన మొత్తం త్వరగా చేరుతుంది.కారు కొరకు డబ్బు సేవ్ చేయడం కేవలం మొత్తాన్ని పొదుపు చేయడమే కాక, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో కొలిచే క్రమశిక్షణను ఇస్తుంది. ప్రతి నెల క్రమంగా సేవ్ చేయడం ద్వారా చిన్న మొత్తాలు కూడా పెద్ద మొత్తంగా మారతాయి. అవసరమైతే అదనపు ఆదాయాన్ని కూడా కారు పొదుపు ఖాతాలో చేర్చవచ్చు. ఇలా క్రమబద్ధమైనగా డబ్బు సేవ్ చేయడం వల్ల, రుణం తీసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది మరియు పెట్టుబడి భారం తక్కువగా ఉంటుంది. చివరగా, కారు కొరకు సేవ్ చేయడం ఒక ఆర్థిక అవగాహనను పెంపొందిస్తుంది, ఇది జీవితంలో ఇతర పెద్ద ఖర్చుల కోసం కూడా ఉపయోగపడుతుంది.

# భారతీయ ప్రవాసులు సజీవ వారధులు

● అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచిఉంటారు ● ఈ దేశాన్నిసందర్శిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చుకున్నా ● ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ఫ్రేమ్‌వర్క్ ఆవిష్కరణ ● డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయన్న ప్రధాని ● మలేషియా పర్యటనలో ప్రధాని మోడీకి అరుదైన గౌరవ వందనం..!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్లో, ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. తన పర్యటన మొదటి రోజున, ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ఉమ్మడి విలువలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, “మీరు నన్ను, నా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన తీరుకు, ఈ కొన్ని గంటల్లో సాంప్రదాయ ఆచారాలను పక్కనపెట్టి మలేషియా జీవితాన్ని చాలా అందంగా ప్రదర్శించిన తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు.” “మీరు నిర్వహించిన అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచి ఉంటుంది” అని ప్రధాని మోదీ అన్నారు. “దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని ఆయన అన్నారు.

అంతకుముందు కౌలాలంపూర్లో వేలాది మంది భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారతదేశం-మలేషియా సంబంధాలు నమ్మకం, సంస్కృతి, ఆర్థిక ఆశయాల ద్వారా నడిచే కొత్త యుగంలోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతీయ ప్రవాసులను సజీవ వారధిగా ఆయన అభివర్ణించారు. శతాబ్దాల నాటి తమిళ మూలాలు, ఉమ్మడి సంప్రదాయాలు, సాంస్కృతిక కొనసాగింపును ఆయన జరుపుకున్నారు. మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీంను ఆయన ప్రశంసించారు.

మలేషియా పర్యటనలో ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ఫ్రేమ్వర్కును ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్యం, స్టార్టప్ల నుండి రక్షణ, సాంకేతికత వరకు, భారతదేశ పురోగతి మలేషియా విజయంతో విడదీయరానిదని మోదీ అభివర్ణించారు. 800 మందికి పైగా నృత్యకారులు ప్రదర్శించిన ఈ రికార్డు స్థాయి సాంస్కృతిక ప్రదర్శన రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి సాంస్కృతిక ప్రదర్శనను ప్రశంసించారు. కళాకారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, తాను ప్రధానమంత్రి కాకముందు నుండే స్నేహితులమని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం సంస్కరణలపై దృష్టి పెట్టడం, ఆయన అద్భుతమైన అవగాహన, ఆసియాన్ 2025కు ఆయన సమర్థ అధ్యక్షత వహించడం పట్ల ఆయన ప్రశంసలు కురిపించారు.

గత సంవత్సరం మలేషియాలో జరిగిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాని ప్రధాని మోదీ, త్వరలో మలేషియాను సందర్శిస్తానని హామీ ఇచ్చానని, ఆ వాగ్దానాన్ని నెరవేర్చుకున్నానని అన్నారు. 2026లో ఇది తన తొలి విదేశీ పర్యటన అని ఆయన పేర్కొన్నారు. పండుగల సమయంలో సమాజంతో ఉండటం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సంక్రాంతి, పొంగల్, తైపూసం పండుగలను అందరూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారని ఆశిస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు. శివరాత్రి వస్తోందని, ఆ తర్వాత రంజాన్ ప్రారంభం, హరిరాయ వేడుకలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం కావాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

టూరిజంలో పరస్పర సహకారం..

డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయని వివరించారు. టూరిజంలో పరస్పర సహకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల్లో పరస్పర సహకారంపై ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో ఒప్పందాలు జరిగాయని వివరించారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండో-పసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు.

ఉగ్రవాదంపై రాజీ పడే ప్రసక్తే లేదు..

ఈ వేదికగా ఉగ్రవాదం మీద పోరుపై భారత్ వైఖరిని మరోసారి ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం మీద పోరుపై భారతదేశ సందేశం స్పష్టంగా ఉందని తెలిపారు. ద్వంద్వ ప్రమాణాలు లేవని.. రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. శాంతి కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడం, నిఘా భాగస్వామ్యం, సముద్ర భద్రతలో భారత్ - మలేషియా మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ప్రధాని గౌరవార్థం విందు : ప్రధాని మోదీ గౌరవార్థం మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆయన విందులో, 1975 నాటి బ్లాక్ బస్టర్ తమిళ సినిమా ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) నటించిన “నాలై నమదే”లోని ఒక సాంగ్ ప్లే చేశారు. దీంతో, ప్రధాని మోడీ, అన్వర్ ఇబ్రహీం ఎంజీఆర్ అభిమాని అని గుర్తించారు. దీనిని సోషల్ మీడియాలో పీఎం మోడీ పోస్ట్ చేశారు. అని ప్రధాని మోదీ అన్నారు. “దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని ఆయన అన్నారు.

అంతకుముందు కౌలాలంపూర్లో వేలాది మంది భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారతదేశం-మలేషియా సంబంధాలు నమ్మకం, సంస్కృతి, ఆర్థిక ఆశయాల ద్వారా నడిచే కొత్త యుగంలోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతీయ ప్రవాసులను సజీవ వారధిగా ఆయన అభివర్ణించారు. శతాబ్దాల నాటి తమిళ మూలాలు, ఉమ్మడి సంప్రదాయాలు, సాంస్కృతిక కొనసాగింపును ఆయన జరుపుకున్నారు. మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీంను ఆయన ప్రశంసించారు.



మలేషియా పర్యటనలో ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ఫ్రేమ్వర్కును ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్యం, స్టార్టప్ల నుండి రక్షణ, సాంకేతికత వరకు, భారతదేశ పురోగతి మలేషియా విజయంతో విడదీయరానిదని మోదీ అభివర్ణించారు. 800 మందికి పైగా నృత్యకారులు ప్రదర్శించిన ఈ రికార్డు స్థాయి సాంస్కృతిక ప్రదర్శన రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి సాంస్కృతిక ప్రదర్శనను ప్రశంసించారు. కళాకారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, తాను ప్రధానమంత్రి కాకముందు నుండే స్నేహితులమని

“నా స్నేహితుడు, ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఏర్పాటు చేసిన విందులో ఒక పాట, లెజండరీ ఎంజీఆర్ నటించిన సినిమా నాలైనమదే లోనిది. భారత్లో చాలా మందిలాగే, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా ఎంజీఆర్కు పెద్ద అభిమాని” అని ట్వీట్ చేశారు. సినిమాలు, సంగీతం, ముఖ్యంగా తమిళ సినిమాల ద్వారా రెండు దేశాలు మరింత దగ్గరవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు మోడీ చెప్పారు.

ఎంజీఆర్ తమిళ చలనచిత్ర చరిత్రలో, రాజకీయ రంగంలో ఒక ఐకాన్గా నిలిచారు. అన్నాడీఎంకేను స్థాపించి ముఖ్యమంత్రి అయ్యాయి. 1987లో ఆయన మరణించినప్పటికీ, తమిళనాడుతో సహా దేశంలో చాలా ప్రాంతాల్లో ఆయన అభిమానులు ఉన్నారు. మలేసియా-భారత్ మధ్య చోళుల కాలం నుంచే సంబంధాలు ఉన్నాయి. మలేషియాలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద భారత సంతతి ప్రజలు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది తమిళులే. అక్కడి పాఠశాలలు, మీడియా, సాంస్కృతిక రంగాలల్లో తమిళ భాషకు స్పష్టమైన స్థానం ఉంది.

# 13సార్లు భారత్‌కు పాక్ ఏజెంట్

● కాంగ్రెస్ ఎంపీ, ఆయన భార్యతో సన్నిహిత సంబంధాలు ● కాంగ్రెస్ ఎంపీపై అసోం సీఎం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్కు పాకిస్థాన్తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు. ఆదివారం గువాహటిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొయ్, ఆయన సతీమణి, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2011లో అమెరికా నుంచి పాకిస్థాన్కు వెళ్లింది. అక్కడ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఆ తర్వాత భారత్కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. ఎలిజబెత్ భారత్లోని ఒక సంస్థలో పనిచేస్తూ దేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పాకిస్థాన్కు చేరవేశారు. ఆమె భారత్లోని రెండు సంస్థల్లో పనిచేస్తున్న సమయంలో తొమ్మిది సార్లు పాక్కు వెళ్లిందని అన్నారు' అని హిమంత బిశ్వ శర్మ తెలిపారు.

ఆ చిత్రం ఫొటోషాప్ అనుకున్నా : బిశ్వ శర్మ అలీ తౌఖీర్ షేక్ 2010 నుంచి 2013 మధ్య కనీసం 13 సార్లు భారత్ను సందర్శించారని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ప్రధాని మోదీ అధికారం చేపట్టాక అలీ తౌకీర్ షేక్ భారత్కు రావటం మానేసినట్లు తెలిపారు. పాకిస్థాన్కు చెందిన ఉన్నతస్థాయి బృందాలతో కలిసి అలీ తౌఖీర్ షేక్, భారత పర్యటనకు వచ్చేవాడని చెప్పారు.'నేను సింగపూర్లో ఉన్నప్పుడు ఎంపీ గౌరవ్ గోగోయ్, కొంతమంది యువకులను పాకిస్థాన్ దౌత్య కార్యాలయానికి తీసుకెళ్తున్న ఫొటో వైరల్ అయింది. అప్పట్లో అబ్దుల్ బసిత్ భారత్లో పాకిస్థాన్ హై కమిషనర్గా ఉన్నారు. ఒక విధంగా గోగోయ్ పాకిస్థాన్ను చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించారు. ఈ విధంగా మరే కాంగ్రెస్ నేత కూడా పాకిస్థాన్కు ప్రతినిధి బృందంతో వెళ్లినట్టు నాకు తెలియదు. మొదట ఈ చిత్రాన్ని ఫొటోషాప్ అనుకున్నా. కానీ కాంగ్రెస్ నేతలు దాన్ని సమర్థించడంతో నిజమని అర్థమైంది. అందుకే పూర్తి దర్యాప్తును ప్రారంభించాం' అని అసోం సీఎం అన్నారు.

గౌరవ్ రహస్యంగా పాకిస్థాన్కు : బిశ్వ శర్మ గౌరవ్ గొగోయ్ తన వివాహానికి ముందు 2013లో రహస్యంగా పాకిస్థాన్ వెళ్లారని హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ఆ సమయంలో ఆయన అసోం సీఎం నివాసంలో ఉండేవారని అన్నారు. లాహోర్కు మాత్రమే వెళ్లేందుకు వీసా జారీ అయినప్పటికీ ఇస్లామాబాద్, కరాచీ సందర్శించినట్లు తెలిపారు. ఈ పర్యటన గురించి అసోం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. తాను బస చేసిన 10 రోజుల పాటు డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉన్నారని ఆరోపించారు. అక్కడ ఆయనకు ఏదో రకమైన శిక్షణ ఇచ్చారని అనుమానిస్తున్నామని అన్నారు. ఆ పర్యటన తర్వాత ఆయన పార్లమెంటులో రక్షణ పరికరాలు, అణు విద్యుత్ ప్లాంట్లపై ప్రశ్నలు అడిగినట్లు పేర్కొన్నారు.

'కేంద్ర దర్యాప్తు సంస్థలకు బదిలీ చేస్తాం' : సిట్టింగ్ ఎంపీ, కాంగ్రెస్ ఉపనేత ఇలాంటి ఆరోపణల్లో ఉండటం చాలా తీవ్రమైన విషయమని అసోం సీఎం అన్నారు. 'ఈ కేసును అసోం పోలీస్ సిట్ దర్యాప్తు చేసింది. దీనిపై సీఐడీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. శనివారం ఆ దర్యాప్తు నివేదికను పరిశీలించిన కేబినెట్ ఈ అంశంపై జాతీయ స్థాయి సంస్థలు దర్యాప్తు చేయాలనే అభిప్రాయానికి వచ్చింది. ఈ కేసు దర్యాప్తును కేంద్ర హోంశాఖకు నివేదించాలని నిర్ణయించాం. హోం శాఖ నుంచి ప్రత్యుత్తరం రాగానే ఈ కేసును కేంద్రానికి బదిలీ చేస్తాం' అని అన్నారు.

సీఎం ఆరోపణలను ఖండించిన గొగోయ్ :మరోవైపు ఈ ఆరోపణలను గొగోయ్ ఖండించారు. దీనిని సూపర్ ఫ్లాప్ సూపర్ ఫ్లాప్ ప్రెస్ కాన్ఫరెన్స్ అని అభివర్ణించారు. ' ఈ శతాబ్దంలోనే అత్యంత ఘోరమైన ప్రెస్ కాన్ఫరెన్స్ను చవిచూసిన దిల్లీ, అసోం జర్నలిస్టులపై నాకు జాలి ఉంది . ఇది సి-గ్రేడ్ సినిమా కంటే దారుణంగా ఉంది. రాజకీయ చాకచక్య ముఖ్యమంత్రిగా పిలిచే వ్యక్తి ఇచ్చే అత్యంత బుద్ధిహీనమైన, బూటకపు పాయింట్లు. ఈ సూపర్ ఫ్లాప్ మా జోమోయ్ పరివర్తన్ యాత్రకు విరుద్ధంగా ఉంది. ఇది ముఖ్యమంత్రి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన 12,000 బిఘాల భూమిని వెలికితీయడంలో విజయవంతమైంది” అని కాంగ్రెస్ ఎంపీ గొగోయ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.



# ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో దలైలామా

● ఇంకా ఎన్ని సంచలనాలు వెల్లడి కానున్నాయో? ● కళ్ళముందు కనిపిస్తున్న గొప్ప వ్యక్తుల నీలి లీలలు ●ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఎఫ్ స్టీన్ వ్యవహారం

న్యూఢిల్లీ : భ్రమలు క్రమంగా తొలగిపోతున్నాయి. గొప్ప వ్యక్తుల నీలి లీలలు కళ్ళముందు కనిపిస్తున్నాయి. ప్రపంచాన్ని శాసించే వ్యక్తులు.. ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని పొందే వ్యక్తులు.. ప్రపంచ అధినేతలుగా ఉన్న వ్యక్తులు.. ఇలా అందరూ కూడా ఈ భాగోతంలో ఉన్నారు. కాకపోతే పేర్లు వచ్చినప్పుడు మాత్రమే వారంతా భుజాలు తడుముకుంటున్నారు.అమెరికాలో జరిగిన ఎఫ్ స్టీన్ వ్యవహారం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. బిల్ గేట్స్, ట్రంప్.. ఇంకా చాలామంది వ్యక్తులు ఈ నీలి వ్యవహారంలో ఉన్నట్టు తెలుస్తోంది. బిల్ గేట్స్ ఇష్టానుసారంగా అనైతికమైన పనులకు పాల్పడ్డారు. ఆ క్రమంలో ఆయనకు సుఖ వ్యాధులు సోకాయి. దీంతో తన వ్యాధిని దాచిపెట్టి భార్య మిలిందాకు అత్యంత శక్తివంతమైన యాంటీబయాటిక్స్ ఇవ్వడం మొదలుపెట్టారు. చివరికి ఈ వ్యవహారం తెలియడంతో మిలిందా అతడి నుంచి దూరం జరిగింది. ఇప్పుడు బిల్గేట్స్ వ్యవహారం బయటపడడంతో.. అతడి మీద ఇప్పటివరకు జానం పెట్టుకున్న నమ్మకాలు మాయమవుతున్నాయి. బిల్ గేట్స్ వ్యాపారి కాబట్టి కక్కుర్తి పడి అలా చేశాడు అనుకోవచ్చు. ట్రంప్ స్త్రీ లోలుడు కాబట్టి ఆవేశపడ్డాడు అనుకోవచ్చు. కానీ ఈ ఫైల్స్ లో బౌద్ధ గురువు దలైలామా పేరు వినిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏకంగా ఆయన పేరును 169 సార్లు ఎఫ్ స్టీన్ ప్రస్తావించడం కలవరానికి గురి చేస్తోంది. దలైలామా బౌద్ధమత వ్యాప్తికి కృషి చేస్తున్నారు. టిబెట్ ను చైనా ఆక్రమించడాన్ని నిరసిస్తూ ఆయన కొంత కాలంగా చైనా తీరును తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో చైనా నుంచి ఆయనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో ప్రవాస జీవితాన్ని గడుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన పేరు ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో రావడంతో చర్చ మొదలైంది...

ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో దలైలామా పేరు రావడంతో ఆయన కార్యాలయం స్పందించింది.. ” ఎఫ్ స్టీన్ ఫైల్స్ తో దలైలామాకు ఎటువంటి సంబంధం లేదు. ఆయన వ్యక్తిత్వ గౌరవానికి భంగం కలిగించే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విధానం సరైనది కాదు. ఆయన ఎన్నడు కూడా ఎఫ్ స్టీన్ ను కలవలేదు. ఏ విషయం గురించి కూడా చర్చించలేదు. ఆయన ప్రస్తావన కూడా దలైలామా తీసుకురాలేదు. అనవసరంగా ఈ వివాదాల్లోకి ఆయనను లాగి ఇబ్బందికి గురి చేయకూడదని” దలైలామా కార్యాలయం పేర్కొంది.మరోవైపు ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో పెద్ద పెద్ద వ్యక్తుల పేర్లు తెరపైకి వస్తున్న నేపథ్యంలో విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ స్థాయిలో పేర్లు బయటికి వస్తున్న క్రమంలో ఆ పెద్ద వ్యక్తులు ఏ స్థాయిలో అకృత్యాలకు పాల్పడ్డారోనని ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలైంది. అయితే పెద్ద వ్యక్తులు మొత్తం ఇటువంటి చీకటి పనులు చేశారని.. ఇన్నాళ్లకు వారి అసలు నీలి వ్యవహారం బయటపడుతోందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

# బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత.. కనుమరుగవుతున్న మహిళా నేతలు!

● దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత ● రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం ●మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు ● షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం

ఒకప్పుడు దక్షిణాసియాలో మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన బంగ్లాదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. దశాబ్దాల పాటు ఇద్దరు మహిళా దిగ్గజాల చుట్టూ తిరిగిన దేశ రాజకీయాల్లో ఇప్పుడు తీవ్రమైన శూన్యత నెలకొంది. 2024లో జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యం అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పటి మహిళా ప్రధానులు షేక్ హసీనా (ప్రస్తుతం ప్రవాసంలో ఉన్నారు), ఖలీదా జియా (ఇటీవల మరణించారు) లేని లోటు రాజకీయపరంగా తీర్చలేనిది. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా బంగ్లాదేశ్ రాజకీయాలను ఇద్దరు మహిళా నేతలు శాసించారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ)కి నాలుగు దశాబ్దాలు నాయకత్వం వహించి, మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన ఖలీదా జియా డిసెంబర్ 2025లో కన్నుమూశారు. మరోవైపు, ఐదుసార్లు ప్రధానిగా రికార్డు సృష్టించిన షేక్ హసీనా, 2024 జులైలో జరిగిన ప్రజా తిరుగుబాటు తర్వాత పదవీచ్యుతులై ప్రస్తుతం ప్రవాసంలో జీవిస్తున్నారు. ఈ ఇద్దరు కీలక నేతలు తెరమరుగు కావడంతో దేశ రాజకీయాల్లో మహిళల స్థానం ప్రశ్నార్థకంగా మారింది.

ఈ పరిణామం దేశంలో పెరుగుతున్న తీవ్రవాదం, మత ఛాందసవాదానికి అద్దం పడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 12న ఎన్నికలు జరగనున్నాయి. దేశంలోని 300 పార్లమెంటరీ స్థానాలకు గాను మొత్తం 1,981 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా, వారిలో మహిళలు కేవలం 76 మంది మాత్రమే ఉండటం గమనార్హం. ఇది మొత్తం అభ్యర్థుల్లో 4 శాతం కన్నా తక్కువ. తీవ్రవాద శక్తుల నుంచి వస్తున్న బెదిరింపులు, భయానక వాతావరణం కారణంగానే రాజకీయ పార్టీలు మహిళలకు టికెట్లు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ముఖ్యంగా, దేశంలోని అతిపెద్ద ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాత్-ఎ-ఇస్లామీ ఒక్క మహిళా అభ్యర్థిని కూడా నిలబెట్టకపోవడం ఈ ధోరణికి నిదర్శనంగా చెబుతున్నారు. హసీనా అనంతర యుగంలో ఛాందసవాద శక్తుల ప్రభావం పెరగడంతో మహిళలను రాజకీయంగా అణచివేస్తున్నారని, వారిని కించపరిచేలా ప్రచారం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.”ఒకప్పుడు ఇద్దరు మహిళా నాయకులు దేశాన్ని నడిపించడం చూసి



గర్వపడ్డాను. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మహిళా నేతలను అంచెలంచెలుగా పక్కకు నెట్టేస్తున్నారు” అని బంగ్లాదేశ్కు చెందిన ఓ కొత్త ఓటరు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితం ఎవరికి అనుకూలంగా వచ్చినా, రాబోయే రోజుల్లో బంగ్లాదేశ్ను దాదాపు పూర్తిగా పురుషులే పాలించబోతున్నారన్నది స్పష్టం. పార్లమెంటులో మహిళల కోసం 50 సీట్లు రిజర్వ్ చేసినప్పటికీ, ప్రత్యక్ష ఎన్నికల్లో వారి ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గడం దేశ ఉదారవాద స్వభావానికే ప్రమాద సంకేతంగా మారింది.




# ఇంకా 50 రోజులే

●వామపక్ష తీవ్రవాదం ఏరివేతకు సమీపిస్తున్న గడువు ●'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ



న్యూఢిల్లీ : ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఈ డెడ్లైన్ సమీపిస్తున్న వేళ.. ఛత్తీస్గఢ్లోని రాయ్పుర్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.“భద్రతా వ్యూహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మావోయిస్టుల ఆర్థిక నెట్వర్కును దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలు ఇచ్చాయి” అని అమిత్ షా తెలిపారు. నిర్దేశించుకున్న గడువులోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అధికారులు, కేంద్ర సంస్థలు, భద్రతాబలగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మావోయిస్టులపై కేంద్రం కొన్నేళ్లుగా ఉక్కుపాదం మోపుతోంది. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు తీవ్రతరం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది జనవరి నుంచి ఛత్తీస్గఢ్లో ఆయా ఎన్కౌంటర్లలో నంబాల కేశవరావు వంటి అగ్ర నేతలు సహా 500 మందికిపైగా మావోయిస్టులు హతమయ్యారు. అదే వ్యవధిలో రాష్ట్రంలో దాదాపు 1,900 మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. 2,500 మందికి పైగా లొంగిపోయారు.

# పదవీ విరమణ చేస్తా

● సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే వైదొలుగుతా ● ఆర్ ఎస్ ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు ● తన పనిని కొనసాగించమంటూ సంఘ్ కోరిందన్న భాగవత్




న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. =రూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు-నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు.”నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్కు తెలియజేశాను. కానీ సంస్థ నన్ను పనిని కొనసాగించమని కోరింది. సంఘ్ ఎప్పుడు పదవి నుంచి వైదొలగమని అడిగితే అప్పుడు నేను వైదొలుగుతాను. కానీ పని నుంచి విరమణ మాత్రం ఎప్పటికీ ఉండదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్సంఘ్చాలక్ను నియమిస్తారు. సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా పని చేయాలని అంటారు.” అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ --మోహన్ భాగవత్, చెప్పారు.

హక్కుల కోసం అక్కడి హిందువులు పోరాడితే మద్దతు ఇస్తాం: ఆర్ఎస్ఎస్ బంగ్లాదేశ్లో హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్లో దాదాపు కోటిన్నర మంది హిందువులు ఉన్నారని, వారంతా అక్కడే ఉండి పోరాటం చేయాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి సాయం చేస్తారని అన్నారు.దేశ జనాభాలో మార్పులపై గత ప్రభుత్వాలు అంతగా పనిచేయాలేదు: ఆర్ఎస్ఎస్ గత ప్రభుత్వాలు దేశ జనాభాలో వచ్చిన మార్పులపై ఆశించినంతగా పనిచేయలేదని విమర్శించారు. కానీ చొరబాటుదారులను మనం గుర్తించవచ్చు. వారి భాషను చూసి గుర్తించవచ్చు. అతడు విదేశీయుడిని మాకు అనిపిస్తోంది, దర్యాప్తు చేయాలని పోలీసులకు చెప్పండి. విదేశీయులకు ఉద్యోగాలివ్వం. ముస్లిం అయినా మనదేశం వారికే ఇస్తాం.” అని , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ --మోహన్ భాగవత్ అన్నారు.

# భారత్-ఫ్రాన్స్ మధ్య రాఫెల్ డీల్

114 జెట్‌లను కొనుగోలు చేసే అవకాశం



న్యూఢిల్లీ : భారత్, ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ నెల చివర్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ పర్యటన ముందు డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ దీనికి పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతగా ఉన్న డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ రాబోయే రోజుల్లో సమావేశం కానుంది. రక్షణ కార్యదర్శి నేతృత్వంలోని రక్షణ సేకరణ బోర్డు గత నెలలో ఇప్పటికే రాఫెల్ కనుగోలు ప్రతిపాదనను ఆమోదించింది.ఈ రాఫెల్ డీల్ ఓకే అయితే, భారత్ చరిత్రలోనే అతిపెద్ద యుద్ధ విమానాల సేకరణల్లో ఒకటిగా మిగులుతుంది. దీని విలువ సుమారుగా రూ. 3.25 లక్షల కోట్లు. ఇండియన్ ఎయిర్ఫోర్స్ తీవ్రమైన స్క్వాడ్రన్ల కొరతను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఈ డీల్ కుదిరితే భారత వాయుసేన సామర్థ్యం మరింత పెరుగుతుంది. పశ్చిమ, ఉత్తర సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. భారత్కు 42 స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలు కావాలి, కానీ ప్రస్తుతం 29 మాత్రమే ఉన్నాయి.ఈ డీల్లో 18 విమానాలను ఫ్లై అవే స్టేటస్లో కొనుగోలు చేసే అవకాశం ఉంది, మిగిలిన వాటిని భారత్లో తయారు చేస్తారు. దాదాపు 80 శాతం విమానాలను దేశీయంగా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. మేక్ ఇన్ ఇండియా ఫ్రేమ్ వర్క్ కింద స్వదేశీ కంటెంట్ 60 శాతానికి చేరే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, 88 సింగిల్ -సీట్, 26-ట్విన్ సీట్ వేరియంట్లను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చేర్చుకుంటుంది. దస్సాల్ట్ ఏవియేషన్ స్థానిక తయారీ కోసం, భారతీయ ప్రైవేట్ రంగ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.రాఫెల్ జెట్లలో అధునాతన రాడార్స్, సెన్సార్లు ఉన్నాయి. ఇవి లాంగ్ రేంజ్ దాడి సామర్థ్యాన్ని కల్పిస్తాయి. మెటియోర్ బియాండ్ విజువల్ రేంజ్ క్షిపణి, స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణుల్ని రాఫెల్తో అనుసంధానించవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ సామర్థ్యం ప్రత్యక్షంగా చూశారు.




## పట్టణాల్లో నివసించే పేదలకు సొంత ఇల్లు

- ఇందిరమ్మ ఇళ్ల పథకంలోకి చేర్చాలని నిర్ణయం
- (గ్రౌండ్ ఫ్లస్ టు) గృహాలు నిర్మించి ఇస్తామన్న భట్టి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పేదల కు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు. హైదరాబాద్ పేదలకు సొంత ఇల్లు కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమందికి ఉపయోగపడుతుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అయితే ఈ పథకాన్ని ఇప్పటివరకు గ్రామాల్లో అమలు చేశామని.. ఇకనుంచి పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తాజాగా ప్రకటించారు. పట్టణాల్లోనూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. అయితే పట్టణాల్లో స్థలం లేని వారికి జి ం టు (గ్రౌండ్ ప్లస్ టు) గృహాలు నిర్మించి ఇస్తామని ఆయన తాజాగా ప్రకటించారు. అయితే పట్టణ ప్రాంతాల్లో భూమి కొరత ఉన్న కారణంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి నిర్మించామని.. త్వరలోనే మున్సిపాలిటీలోనూ ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని.. నాణ్యమైన మెటీరియల్ వాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా తాగునీరు, విద్యుత్, రహదారుల వంటి మౌలిక సదుపాయాలను కూడా ఆయా ప్రాంతాల్లో వేసేందుకు ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తూ వస్తుంది. ఇప్పటికే చాలామంది గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకున్నారు. వీరికి బిల్లులు కూడా సక్రమంగా మంజూరు అవుతున్నట్లు తెలుపుతున్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో సమస్యలు ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా కూడా ఎక్కువ మొత్తంలో ఇల్లు నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఇసుకను ఉచితంగా ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇసుకను పొందేందుకు ఇటీవల ప్రత్యేకంగా యాప్ ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించే వారికి ప్రత్యేకంగా ఆప్షను కూడా ఏర్పాటు చేసింది. అన్ని వర్గాల సంక్షేమమే ప్రధానంగా వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లా నిర్మాణంలో మాత్రం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటుంది. ఇప్పటికే చాలావరకు ఇల్లు నిర్మించినప్పటికీ... రెండో విడత కూడా మంజూరు చేస్తున్నట్లు ఇటీవల మంత్రులు ప్రకటిస్తున్నారు. అంతేకాకుండా పట్టణాల్లోనూ నిరుపేదలకు ఇల్లు అందించేలా ప్రణాళికలు వేస్తున్నారు. స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతోపాటు ఎలాంటి స్థలం లేని వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## రామగుండం... ఎవరికి గండం

- బీఆర్ఎస్ హవాకు హస్తం గండి?
- పట్టునిలుపుకుని సత్తా చాటేందుకు కారుపార్టీ రెడీ
- విలక్షణ తీర్పుకోసం ఎదురుచూస్తున్న మినీ ఇండియా

రామగుండం : తెలంగాణలో కీలక మున్సిపాలిటీల్లో రామగుండం ఒకటి. ఇక్కడ ఎప్పుడు ఎన్నికల్లో విలక్షణ తీర్పు వస్తుంది. మినీ ఇండియాగా గుర్తింపు పొందిన ఎన్టీపీసీ ఇక్కడే ఉంది. అన్నివర్గాల ఓటర్లు ఇక్కడే ఉంటారు. గ్రామ, పట్టణ, పారిశ్రామిక ప్రాంతం కలగలిపిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. పదేళ్లు ఇక్కడ బీఆర్ఎస్ అధికారంలో ఉంది. ఫిబ్రవరి 11న జరగనున్నాయి. 198 గ్రామాల విలీనంతో ఓటర్ల సంఖ్య 1.90 లక్షలకు పెరిగింది. ఎన్టీపీసీ, సింగరేణి పారిశ్రామిక క్లస్టర్ల కారణంగా ఈ ప్రాంతంలో యువత, కార్మికులు ఎక్కువ. రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక సంక్షేమ పథకాలతో ప్రజల మద్దతు సేకరించుకుంది. 2020 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిక్యంతో మేయర్ స్థానం దక్కించుకున్నా, రాష్ట్ర స్థాయి మార్పులతో ఇప్పుడు పరిస్థితి మారింది.

**కాంగ్రెస్‌కు ఎడ్జ్..** ఈసారి రామగుండం హస్తగతం అవుతుందని అంచనా. సర్వేల ప్రకారం.. కాంగ్రెస్ 35--45 డివిజన్లలో విజయాన్ని సూచిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారం, ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుల పంపిణీలు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంత్రి శ్రీధర్‌బాబు రామగుండం హస్తగతం కావడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారు.

**రెండో స్థానంలో బీజేపీ..** బీజేపీ ఈసాగి బలం పుంజుకునే అవకాశం ఉంది. ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు ఈసారి బీజేపీవైపు కూడా చూస్తున్నారు. దీంతో బీజేపీ ఈ ఎన్నికల్లో 12 నుంచి 18 కార్పొరేషన్లలో మలమైన పోటీ ఇస్తుంది. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారు. అది బీజేపీకి ప్లస్ పాయింట్. కందుల సంధ్యారాణి కూడా కీలకంగా ఉన్నారు.

**మూడో స్థానానికే బీఆర్ఎస్..** గత అధికార పార్టీ బీఆర్ఎస్ బలహీనపడింది. 4--7 డివిజన్లలో మాత్రమే పోటీ ప్రభావవంతంగా ఉంటుంది. భూ కబ్జాలు, గుండాగిరి ఆరోపణలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఎఫ్‌సీఐలో ఉద్యోగాల పేరుతో బీఆర్ఎస్ నేతలు చేసిన చీటింగ్‌తో చాలా మంది మోసపోయారు. దీంతో బీఆర్ఎస్‌పై పూర్తిగా వ్యతిరేకత ఉంది. సింగరేణిలో కూడా టీబీజీకేఎస్ గుర్తింపు హోదా కోల్పోయింది.

## కెవి రమణా చారి ఐఏఎస్‌లకు ఆదర్శం

**షారోన్ చిల్డ్రన్ హోమ్‌లో పూర్వ ఐఏఎస్ డాక్టర్ రమణాచారి జన్మదిన వేడుకలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని షారోన్ చిల్డ్రన్ హోమ్ నందు పూర్వ ఐఏఎస్ రమణచారి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సహకారంతో ఆదివారం చిల్డ్రన్ హోమ్ లో చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోప్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శివప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బత్తూరి మోహన్ రావు లు మాట్లాడుతూ పూర్వ ఐఏఎస్ డాక్టర్ రమణచారి జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం పిల్లల మధ్య జరుగుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. రమణాచారి ఎంతోమంది పేదలకు నివేశస్థలాలను మంజూరు చేశారని వారు కొనియాడారు. ఎంతోమందికి ఆయన సహాయ సహకారాలకు అందించారని వారు అన్నారు. చిన్నపిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని మంచి ఉద్యోగాలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా మీరు ఉన్నత స్థాయిలో వెళ్ళినప్పుడు అనాధ పిల్లలకు సహాయ సహకారాలు అందించి వారి భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పిల్లలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తగ్గేది లేదు

- ఇందిరమ్మ చీరల్లో ఆడబిడ్డల ఆనందం చూస్తే తెలంగాణ ప్రగతి తేజస్సు కనిపిస్తోంది
- పలు సర్వే నెంబర్లలో ఉన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఆదివారం నిర్వహించిన పర్యటనలో భాగంగా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,, కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. దేవతామూర్తులను దర్శించుకొని తీర్థప్రసాదాలు, పండితుల వేదాశీర్వచనాలను స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గదుల వసతి సముదాయంతో పాటు ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించగా వారితో కలిసి అందులో పాల్గొన్నారు.

**ఆడబిడ్డల ముఖాల్లో ప్రగతి తేజస్సు కనిపిస్తోంది:** చెల్పూరులో జరిగిన ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సభకు ఇందిరమ్మ చీరలను కట్టుకొని వచ్చిన ఆడ బిడ్డలను చూసి ఆనందం చూస్తే వారి ముఖాల్లో తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రగతి తేజస్సు కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి, వారి భద్రతకు భరోసానిచ్చేందుకు ప్రజాప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అంతేకాకుండా అభివృద్ధి పనులను చేపడుతూ వాటిని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి పేర్కొన్నారు.

**గత పాలకులు పట్టించుకోలేదు:** గత పదేళ్ల పాలనలో పేదల ఆత్మగౌరవ చిహ్నామైన ఇండ్లను కట్టించే విషయాన్ని పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరిగిందన్నారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభమవు తుందని ప్రకటించారు. ఆ తరువాత కూడా మరో మూడు విడతల్లో అర్హులైన పేదలకు సొంతిల్లు ఇస్తామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తగ్గేది లేదని స్పష్టం చేశారని పేర్కొన్నారు. వందకు వంద శాతం పట్టణాలు, గ్రామాల్లోని అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం తన భుజాలపైకి ఎత్తుకుందన్నారు.

**భూవివాదాలను పరిష్కరిస్తాం:** రాష్ట్రంలోని కొన్ని జిల్లాలతో పాటు, మున్సిపాలిటీలో కూడా దశాబ్దాలుగా కొన్ని సర్వే నెంబర్లలో భూ వివాదాలు ఉన్నాయన్నారు. వాటికి సరైన పత్రాలు లేక సంబంధిత భూమి కలిగిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూ యజమానులు సమస్యలను ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. అటువంటి భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చటాన్ని తీసుకొచ్చామని వివరించారు. అంతేకాకుండా లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి ఇప్పటికే సర్వేలు ప్రారంభించామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. త్వరలోనే భూసమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రజాప్రభుత్వం తరపున హామీనిచ్చారు. ప్రజలంతా చల్లని దీవెనలు ప్రజాప్రభుత్వంపై ఎల్లప్పుడూ కురిపించి ఘన విజయాలను అందించి దీవించాలని మంత్రి మనస్ఫూర్తిగా కోరారు.

# కేసీఆర్ వల్లే అజహరుద్దీన్‌కు మంత్రి పదవి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్
- సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీష్
- మమ్మల్ని బూతులు తిడితే జనం కడుపు నిండదని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేం ప్రశ్నించినందుకే అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కిందని కేసీఆర్ ఫొటోకు అజారుద్దీన్ దండం పెట్టాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అజారుద్దీన్‌కి మంత్రి పదవి వచ్చి మూడు నెలలు అయిందని, కానీ ఇంకా ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇంకో 3నెలల్లో ఎంఎల్‌సీ కాకపోతే అజారుద్దీన్ పదవి పోతుందన్నారు. ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన హరీశ్?రావు పోలీసులపై హాట్ కామెంట్స్ చేశారు. కొంత మంది పోలీసుల అధికారులు తమ వారిని ఇబ్బంది పెడుతున్నారని అలాంటి అధికారులందరి పేర్లు పింక్ బుక్కులో రాసుకుంటున్నామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక అలాంటి వారిని ఎవరిని వదిలిపెట్టేది లేదని అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకు తనపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని, ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడేది లేదని హరీష్ రావు స్పష్టం చేశారు. తనకు వంద నోటీసులు ఇచ్చినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపనని, ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల పక్షాన బిఆర్ఎస్ గొంతుక వినిపిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే మైనారిటీ నేతలకు జరుగుతున్న అన్యాయాన్ని కూడా ఎండగడతామని ఆయన హెచ్చరించారు.

**బూతులు తిడితే కడుపు నిండుతుందా?**

మా వాళ్ల జోలికి వస్తున్న పోలీసులు ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ తొత్తులుగా మారితే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్?కు ఓటు వేయకపోతే ఇంటి బిల్లులు రావు, పర్మిషన్లు రావని బెదిరిస్తున్నారట. ఇదేమైనా మీ అబ్బ జాగీరా? ఓటేస్తేనే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తామని బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచన. రేవంత్ రెడ్డికి పాలన చేతకాదు కానీ బూతులు మాత్రం బాగా వచ్చు. నన్ను, కేసీఆర్ ని, కేటీఆర్ గని బూతులు తిడితే పేదోడి కడుపు నిండుతుందా? కేసీఆర్ ను తిడితే మీకు కడుపు నిండదు.. రైతుబంధు వేస్తే రైతుల కడుపు నిండుతుంది అని హరీష్ రావు అన్నారు.

# ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదం సీఎం పనే

- ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకోవడానికే ఇలా చేశారని అనుమానం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎఫ్ఎస్ఎల్ లో అగ్నిప్రమాదం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనే అన్నారు. ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకోవడానికే ఇలా చేశారని అనుమానం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ బిజీగా ఉన్నారు.. ఇదే అదునుగా భావించి కుట్ర చేశారని కేటీఆర్ ఆరోపించారు. పక్కా ప్లాన్‌తో ఆధారాలు మాయం చేశారని మండిపడ్డారు. తాను తప్పించుకోవడానికి మిగతా కేసులకు సంబంధించిన ఆధారాలు కూడా దెబ్బతినేలా ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటనపై ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ తూతూ మంత్రంగా వివరణ ఇచ్చారని విమర్శించారు. అగ్ని ప్రమాద ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మూడు అంతస్థుల భవనంలో మంటలను ఆర్పేందుకు మూడు గంటల సమయం పడుతుందా? అని ప్రశ్నించారు. దాంతో పాటు ప్రమాద సమయంలో డ్యూటీలో కూడా ఎవరూ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. స్వయంగా సీఎం చేతిలో ఉన్న శాఖలో ఇలా జరగడం చరిత్రలో తొలిసారి అన్నారు. విచారణ చివరి దశకు చేరుకోవడంతో సాక్ష్యాలు మాయం చేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలాచీ లేకపోతే దీనిపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు.

**అధికారుల వివరణ.. :** అగ్నిప్రమాదంపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. ప్రమాదానికి గల కారణాలపై వారు దర్యాప్తు చేపట్టారు. జరిగిన నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు. దీనిపై స్పష్టత వచ్చాక వివరాలు వెల్లడిస్తాం. ఈ ప్రమాదంపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయినట్లు దుష్ప్రచారం జరుగుతోంది. ఆయా కేసులకు సంబంధించిన సామగ్రిని గతంలోనే కోర్టుకు అప్పగించాం. 2015 నాటి ఏసీబీ కేసు విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసులోనూ ఆధారాలు కోర్టుకు సమర్పించాం. 2024 వరకు సేకరించిన 136 ఆధారాల్లో 7 మినహా మిగతావన్నీ న్యాయస్థానానికి ఇచ్చేశాం. అన్ని ఆధారాలు, పరికరాలను ఎఫ్ఎస్ఎల్ సురక్షితంగా ఉంచుతుంది. ఏదైనా జరిగితే మా టీమ్ సమాచారాన్ని పునరుద్ధరిస్తుంది అని శిఖా గోయల్ చెప్పారు.

# బీసీల ఓటు బీసీలకే వేసుకుందాం

- జనరల్ స్థానాలలో బడుగులను పార్టీలకు అతీతంగా గెలిపిద్దాం
- బీసీలను గెలిపించడమే మన రాజకీయ ఐక్యతకు నిదర్శనం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలంటే అత్యధికంగా బీసీలను గెలిపించాలి
- అవకాశవాద పొత్తులు, చీకటి ఒప్పందాలతో రాజకీయాలు భ్రష్టు
- బీసీలకు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో రాజకీయ పార్టీల అతీతంగా జనరల్ స్థానాలలో ఎన్నికల బరిలో నిలబడిన బీసీలను గెలిపించాలని బీసీ జేఏసీ నిర్ణయించినట్లు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం బీసీ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అధ్యక్షతన, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి సమన్వయంతో జరిగింది. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలలో మూడు కార్పొరేషన్ లలో జరుగుతున్న ఎన్నికలలో ఓటు మనదే సీటు మనదే, బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీసీ బిడ్డలను గెలిపించి తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయ ఐక్యతను, సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు అమలవుతుండగా, పది శాతం ఉన్న అగ్రకులాలు 50% జనరల్ స్థానాలలో పోటీ చేస్తున్నారని, జనరల్ స్థానాలు అంటే రెడ్డి రావుల వి కావని ఆయన అన్నారు 60 శాతం ఉన్న బీసీలకు 28 శాతమే రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లు లేని చోట జనరల్ స్థానాలలో నిలబడిన బీసీలను గెలిపించడం ద్వారా బీసీలకు రాజకీయంగా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల లాగానే ఈ మున్సిపల్ ఎన్నికలలో కూడా బీసీలు ఓటు అనే ఆయుధంతో అగ్రకులాలను ఓడించి తెలంగాణ లో బీసీ రాజ్యాధికారానికి పునాదులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ రాజకీయ పార్టీకి సిద్ధాంతాలు లేవని ఒకవేళ సిద్ధాంతాలు ఉంటే నైతిక విలువలతో ఏ పార్టీకి ఆ పార్టీ ఇతరులతో పొత్తు లేకుండా ఎన్నికల్లో పోటీ చేసేవని కానీ నేడు విచిత్రంగా బద్ధ విరోధులమని చెప్పుకునే పార్టీలు అపవిత్ర అక్రమ పొత్తులతో గెలవాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం టిఆర్ఎస్ సిపిఐ సిపిఎం చివరికి కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి ఇలా పొత్తులు ని సిగ్గుగా పెట్టుకుని రాజకీయ వ్యభిచారంతో వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేయాలని చూశాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి బుద్ధి చెప్పాలంటే మున్సిపల్ ఎన్నికలను ఒక వేదికగా చేసుకుని బీసీలు రాజకీయ పార్టీలను చూసిన నేర్చుకోవాలని, వారు సిద్ధాంతాలు తప్పి పో త్తులు పెట్టుకుంటే లేని తప్పు బీసీలకు ఎందుకని అందుకే ఎన్నికలలో రాష్ట్రంలోని 136 కులాల బీసీలు సోదర ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలు పొత్తు పెట్టుకుని బీసీలను అత్యధికంగా గెలిపించుకుని బీసీల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, జేఏసీ నేతలు మాదేశి రాజేందర్ గంగపుత్ర, గజ్జల సత్యరాజ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గోదా రవీందర్ మహేష్ మేరు, నయనంపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాషాయ ప్రభంజనం

- బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ రూ.100 కోట్ల డీల్
- బీజేపీ నేతలకు ఇల్లు, కుటుంబం ముఖ్యం కాదు... దేశం, ధర్మమే ముఖ్యం
- కాంగ్రెస్, ఎంఐఎంతో రహస్య సమావేశం పెట్టుకుంది
- నిర్లక్ష్యం చేస్తే... కరీంనగర్ సర్వనాశనమయ్యే ప్రమాదం
- ఒక్కొక్కరు ఒక్కో బస్తీని దత్తత తీసుకుని గంప గుత్త ఓట్లను బీజేపీకి వేయించండి
- కదం తొక్కిన 50 వేల మంది కాషాయ కార్యకర్తలు



'విజయ సంకల్ప ర్యాలీ"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్ః మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్తాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని తేలడంతో కబడ్డీ కప్ బీజేపీ గెలుచుకోవడం తథ్యమని తేలడంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదిరిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ లోని మీడియా, సోషల్ మీడియాసహా యువకులంతా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న కుట్రలను వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో భారీ ఎత్తున "విజయ సంకల్ప ర్యాలీ" నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జీ, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనతీ కౌర్ ముఖ్య ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం, ర్యాలీలో ఆద్యంతం వారు ఉత్సాహంగా నడుస్తూ జై బీజేపీ, జై మోదీ, జైజై బండి సంజయ్ అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ కాషాయ సంద్రమైంది. కరీంనగర్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రతిమ మల్టిప్లెక్స్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్ దాకా నిర్వహించిన ఈ ర్యాలీ ఒక ప్రభంజనంగా మారింది. అనంతరం టవర్ సర్కిల్ వద్ద కాషాయ ప్రభంజనాన్ని ఉద్దేశించి బండి సంజయ్, నవనీత్ కౌర్ ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... అభివృద్ధి నినాదంతో మేం ప్రజల వద్దకు పోతే కరీంనగర్ ఎన్నికలకు వెళితే ఏం జరుగుతోందో... ఏ విధంగా కాషాయ సంద్రమైందో చూస్తున్నారు కదా... కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోందని సర్వేలన్నీ తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైంది.అందుకే ఒవైసీ నిన్న రాత్రి కరీంనగర్ కు వచ్చి ఎంఐఎం గేర్ మారుస్తుందని మాట్లాడుతున్నడు.

అరే ఒవైసీ.. కరీంనగర్ లో ఆల్రెడీ కబడ్డీ ఆట మొదలెట్టినం బేటా.. మా కరినగర ప్రజలంతా... బీజేపీ .. బీజేపి అనే కూత కూస్తున్నారు. బైరి కొస్తున్నారు. ఆ కూత పాత బస్తీదాక వినపడే సరికి భయపడి నువ్వు కరీంనగర్ కి ఉరికొచ్చినవ్ బిడ్డా.. నీకు నీ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న కాంగ్రెస్. . పార్టీకి, కరీంనగర్ లో బండి సంజయ్ కార్పొరేషన్ లో ఆడుతున్న కబడ్డీ ఆట గుర్తొచ్చి.. ఒకరి వెనుక ఇంకొకరు ఇక్కడికి ఉరికొచ్చింద్రు.. కదా..! కరీంనగర్లో బీజేపి ఆడుతున్న కబడ్డీ ఆటకు నీ చోటా బాయి రేవంత్ రెడ్డి ఈడకు రాలేక చొప్పదండి నుండే పారిపోయి నిన్ను పంపిండా?

ఈ కబడ్డీ ఆటలో ఇండియా టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే... పాకిస్తాన్ టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎం కలిసి అడుతున్నయ్. బీజేపీ టీంను ఓడించేందుకు నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల (డీల్) మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నరు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి అయినా సరే ఓట్లు కొనుగోలు చేసి బీజేపీని ఓడించాలని కుట్రకు ప్లాన్ చేశారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసిన ఈనెల 11న జరిగే ఫైనల్ లో బీజేపీ టీం కబడ్డీ కప్ గెలుచుకోవడం తథ్యం.

బండి సంజయ్ కు, బిజెపి వాళ్లు వాళ్ల భార్యల కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నడు. అరే ఓవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే.. దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణం లో రాముడికి ఎప్పుడు రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతం లో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా. ఈ బండి సంజయ్ కు కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏం గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు. నా కరీంనగర్ ప్రజలారా... ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేనుంటా. మీ జెండాలను పక్కన పెట్టండి. అందరూ ఒక్కటై ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండి. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది మోదీ ప్రభుత్వం. ముస్లిం మహిళలు సైతం ఎంఐఎంను ఛీ కొట్టి బీజేపీవైపు నడుస్తుంటే... ఓర్వలేక ఎంఐఎం నేతలు కాంగ్రెస్ తో కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్, టవర్ సర్కిల్ మీద పొరపాటున మజ్లిస్ పచ్చ జెండా ఉంటే ఎట్లుంటదో ఆలోచించండి. అదే సమయంలో ఈ కార్పొరేషన్, టవర్ సర్కిల్ పై కాషాయ జెండా రెపరెపలాడుతుంటే ఎంతటి కనువిందు చేస్తుందో ఆలోచించాలని కోరుతున్నా. అన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఉన్నది రెండ్రోజులే. మీడియా, సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు యువకులంతా ఈ రెండ్రోజుల సమయం మాకు ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా బీజేపీని గెలిపించండి. ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేను ఉంటా. వాడవాడలా, బూత్ బూత్ లో తిరిగి ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను, మతం పేరుతో మారణ హోమం సృష్టించడానికి జరుగుతున్న కుట్రలను వివరించండి. బీజేపీని గెలిపించండి.

కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా, కుట్రలు చేసినా ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని నిరూపించండి. నరేంద్రమోదీ ఎదుట గల్లా ఎగరేసి చెప్పుకునే అవకాశం ఇవ్వండి. కులాలు, వర్గాలు, వర్ణాల, డివిజన్ల పేరుతో విడిపోతే పచ్చ పార్టీ గెలిస్తే కరీంనగర్ పరిస్థితి ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచించండి. ఈ నెల 11 న జరిగే పోలింగ్ నాడు దేశాన్ని, ధర్మాన్ని, మన హిందూ సమాజాన్ని గుర్తు చేసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నా..



# శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవం

## శివ నామస్మరణతో మార్మోగుతున్న అరణ్యం
## లక్షలాదిగా తరలి వస్తున్న భక్తగణం

**నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాఆంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. 18వ తేదీ వరకు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాఆధ్యాత్మిక మహోత్సవంగా నిలచేలా ఏర్పాట్లు చేసారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తుహాజరయ్యే ఈ ఉత్సవాలను ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందది. ఇప్పటికే క్షేత్రం అంతటా ఉత్సవ శోభ మొదలైందని చెప్పకతప్పదు. శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవాల గురించి ఓ సారి చూద్దాం.**

దట్టమైన నల్లమల అడవుల్లో, కృష్ణానది ఒడ్డున.. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకేచోట వెలసిన భూలోకకైలాసమే శ్రీశైలం. ఇక్కడ పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున లింగం రూపంలో కొలువైతే, పార్వతీదేవి అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన భ్రమరాంబికా దేవిగా దర్శనమిస్తోంది. మహాశివరాత్రి సమయంలో ఇక్కడ జరిపే బ్రహ్మోత్సవాలనూ, శివ పార్వతుల కల్యాణాన్నీ చూసేందుకు సుమారు పదిలక్షల మంది భక్తువస్తారని అంచనా. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఎందరో శివభక్తుపాద యాత్ర చేసి మరీ శ్రీగిరిని చేరుకునేందుకు ఆసక్తి చూపించడం విశేషం.

శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాశైవ సంప్రదాయాల సజీవ రూపంగా స్తాయి. లింగోద్భవం, మహా రుద్రాభిషేకా, ప్రత్యేక అర్చన, వాహన సేవ, సాంస్కృతిక కార్య క్రమాఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా స్తాయి. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులతో శ్రీశైలం క్షేత్రం భక్తి తరంగంలో మునిగిపోతుంది. ప్రతి ఘట్టం శివతత్త్వాన్ని ప్రతిబిం బించేలా నిర్వహించడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. భక్తులకు ఎలాంటి ఇబ్బందు తలెత్త కుండా అన్ని విభాగాఅప్రమత్తంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాజారీ చేశారు. తాగునీరు, వసతి, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరా, క్యూ లైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిం చారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికఅమచేయాలని కూడా ఆదేశించారు. ఈ ఏడాది మహా శివరాత్రి ఉత్సవాభక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉల్లాసానికి ప్రతీకగా నిలవనున్నాయి. శివనామ స్మరణతో, రాత్రంతా జరిగే పూజ, జాగరణ, సేవలతో శ్రీశైలం-- మహానంది క్షేత్రాభక్తులతో నిండిపోనున్నాయి. శివభక్తులకు ఇది అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించే మహోత్సవ సమయం కానుంది.



### .రెండుసార్లు బ్రహ్మోత్సవాలు

భూలోక కైలాసంగా గుర్తింపు పొందిన శ్రీక్షేత్రంలో ఏడాదికి రెండుసార్లు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తే... మొదటి ఉత్సవాలను సంక్రాంతి సమయంలో... రెండోసారి మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి సమయంలో నిర్వహిస్తారు.

### ముఖ్య ఘట్టాల షెడ్యూల్



ఫిబ్రవరి 8: యాగశాల ప్రవేశం, ధ్వజారోహణ.
ఫిబ్రవరి 9 – 14: భృంగి, హంస, మయూర, రావణ, గజ వాహన సేవ.
ఫిబ్రవరి 12: ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ.
ఫిబ్రవరి 15 (మహాశివరాత్రి): ప్రభోత్సవం, నందివాహన సేవ, లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పాగాలంకరణ మరియు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం.
ఫిబ్రవరి 16: రథోత్సవం మరియు తెప్పోత్సవం.
ఫిబ్రవరి 18: పుష్పోత్సవం, శయనోత్సవంతో ముగింపు.

మొదటి రోజు సాయంత్రం ధ్వజారోహణ, భేరీ పూజ చేసి దేవతలను ఆహ్వానించి ఉత్సవాలను ప్రారంభించి, ఆ మర్నాటి నుంచీ ఆదిదంపతులకు రోజుకో వాహనసేవను నిర్వహి స్తారు. మహాశివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో వేద పండితులూ, అర్చకులూ కలిసి మహాన్యాస పూర్వక మహారుద్రాభిషేకం, ఆ తరువాత శివపార్వతుల కల్యాణం... చివరగా ప్రభోత్సవం, తెప్పోత్సవం నిర్వహించి ఈ ఉత్సవాలను ముగిస్తారు.

### అంకురార్పణతో ప్రారంభం

ఆదివారం ఉదయం 9 గంటలకు దేవస్థానం ధర్మకర్తల మండలి, అర్చకు, వేదపండితుయాగశాల ప్రవేశం చేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ ప్రారంభ పూజనిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు భేరీ పూజ, భేరీ తాండవం, సకల దేవతలను ఆహ్వానిస్తూ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.. 9వ తేదీ నుంచి ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు శ్రీస్వామి అమ్మవార్లకు వాహన సేవ, గ్రామోత్సవం జరగనుంది. 18 వరకు బ్రహ్మోత్సవా నిర్వహించనున్నారు. జ్యోతిర్ముడి కలిగిన శివదీక్షా భక్తులకు ఆదివారం నుంచి 12వ తేదీ వరకు శ్రీమల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. ప్రతి రోజూ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించనున్నారు. సాధారణ భక్తులందరూ శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. శివదీక్షా భక్తులకు శిబిరాల్లో జ్యోతిర్ముడుసమర్పించుకునే సదుపాయాకల్పించారు.

### వెదురుచెట్ల గొడుగులు

కాలిబాటన వెళ్తున్నవారికి గొడుగుపడుతున్నట్టు దారికి ఇరువైపులా ఎత్తైన వెదురుచెట్లు పలకరిస్తాయి. ఆ పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ ఎనిమిదికిలోమీటర్లు నడిస్తే నాగూటి వీరభద్రస్వామి ఆలయం వస్తుంది. విజయనగర రాజుల కాలంలో నిర్మించిన ఆలయం ఇది! ఇక్కడిదాకా వచ్చిన భక్తులకు శ్రీశైలం ఆలయ సిబ్బంది రూ.200 శీఘ్రదర్శన టికెట్లు అందిస్తారు. ఈ యాత్రలో తొలి కొండ మెట్లమార్గం ఇక్కడే మొదలవుతుంది. సుమారు వెయ్యి మెట్లుంటాయి ఇక్కడ. ఆయాసంతో ఉక్కిరిబిక్కిరైతేనేం.. ఎప్పటి కప్పుడు చల్లగాలి సేదతీరుస్తూ ఉంటుందీ మెట్ల మార్గం. ఇక్కడి నుంచి ఓ పదికిలో మీటర్లు నడిస్తే.. కొండకింద ‘పెద్దచెరువు’ అన్న గిరిజన గ్రామం వస్తుంది. కర్నూలో మనం ఎనిమిదిగంటలకి బయల్దేరితే.. ఇక్కడికి సాయంత్రం ఆరుగంటలకి చేరుకుం టాం. ఆ తర్వాత అడవిమార్గంలో ప్రయాణించడం



ప్రమాదకరం కాబట్టి ఇక్కడే మజిలీ చేస్తారు భక్తు. వాళ్ల కోసం శ్రీశైలం ఆలయ ట్రస్టు ఉచిత భోజనం సహా అన్ని వసతూ కల్పిస్తుంది. ఇక్కడ చీకటి ముదిరేకొద్దీ అడవిలో కీచురాళ్ల రొదకి జంతువుల అరుపూ తోడై గమ్మత్తైన అనుభూతినిస్తాయి. వేకువనే ఇక్కడి నుంచి బయల్దేరిన కాసేపటికే మెట్లమార్గం ప్రారంభమవుతుంది. ఇవి దాదాపు ఎనిమిదివందల ఏళ్లకిందట కట్టించినవని చెబుతారు. అలా నడుస్తూ అడవి పక్షుల కిలకిలల మధ్య... చీకటి తెరలని తొలగించుకుంటూ వచ్చే ఉదయభానుణ్ణి చూడటం ఓ అద్భుతమైన అనుభవంగా మిగిలిపోతుంది.అక్కడి నుంచి భీముని కొలను మూడుకిలోమీటర్లే కానీ.. అది ఓ పెద్ద లోయ అడుగున ఉంటుంది. చుట్టూ నిండిన పచ్చదనానికి లేత ఎండ అద్దే బంగారు మెరుగూ, మన చుట్టూ చేరి తారట్లాడే మేఘాల పలకరింపూ.. రెండ్రోజుల శ్రమనంతా ఇట్టే మరచిపోలా చేస్తాయి ఇక్కడ. భీముని కొలనులో భీముడి విగ్రహమూ.. ఓ కొలనూ ఉంటాయి. మరో రెండుకిలోమీటర్లు మెట్లమార్గంలో పైకెక్కాక.. శ్రీశైలం కైలాసద్వారం కనిపిస్తుంది. అక్కడి నుంచి అరగంటలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాన్ని చేరుకోవచ్చు

### పాదయాత్ర భక్తులకోసం

పాదయాత్రగా అటవీ మార్గంలో వచ్చే భక్తులకు భీముని కొలను కైలాసద్వారం నుండి పచోట్ల స్వచ్ఛంద సంస్థలచే అన్నదానం, మెడికల్ క్యాంపు, మంచినీరు, సేద తీరేందుకు షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉచిత దర్శనం ప్రత్యేక దర్శనం క్యూలైన్లులో వేచి వుండే భక్తులకు ప్రతినిత్యం మంచినీరు, పా, అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు. పాతాళగంగలో భక్తులకు భద్రత ఘాట్ లలో గజఈతగాళ్ళు అటవీ మార్గం నుండి శ్రీశైల క్షేత్రంలో పచోట్ల జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు.

### భారీ ఏర్పాట్లు

శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అధికారుభారీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యతీసుకున్నారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించడంతో పాటు. భక్తుల రద్దీ దృష్ట్యా వచ్చే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాసిద్ధంగా ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించారు.

### ఉచితంగా లడ్డూల పంపిణీ

అడవి మార్గంలో 48 కిలోమీటర్లు నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారుసహకారం కోరారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించేలా ఆదేశాలిచ్చారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నారు.ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వనున్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యతీసుకోన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఆదేశాఅన్నదాన కార్యక్రమానిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి తగిన స్థలాలను కేటాయించారు. . దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారుపరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యతీసుకున్నారు.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా

ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ఉండడంతో మహిళ భక్తుఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ప్రసాదాల కొరత రాకుండా ముందస్తు చర్యచేపట్టారు. సుమారు 40 లక్షల లడ్డూలను దేవస్థానం సిద్ధం చేసారు.. క్షేత్రంలో పచోట్ల వాహనాల పార్కింగ్ సేద తీరేందుకు జర్మన్ షెడ్లు, పార్కింగ్ లో మంచినీరు, మరుగుదొడ్లు, లైటింగ్ అందుబాటులో ఉంచారు. 15,16 న రెండు రోజువాహనాటోల్ గేట్లు లేకుండా ఉచితంగా అనుమతించనున్నారు.

### భారీ బందోబస్తు

శ్రీశైలం బ్రహ్మోత్సవాల సమయంలో 3వేలమంది పోలీసువిధుల్లో ఉంటారు.. కెమెరా, డ్రోన్లతో నిఘా పెడతారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తారు. భక్తుల నదిలో స్నానం చేసే ప్రాంతంలో వారి రక్షణ కోసం 72మంది గజ ఈతగాళ్లను కూడా నియమించారు. ముందస్తు జాగ్రత్తగా భక్తుస్నానాచేసేచోట ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 18 చోట్ల షవర్స్ ఏర్పాటు చేశారు. భక్తులకు శివ సేవకుసేవఅందిస్తారు. బ్రహ్మోత్సవాల కోసం 38 లక్షఅందబాటులో ఉంచాలని నిర్ణయించారు. లడ్డూ ప్రసాదం విక్రయించేందుకు 30 కౌంటర్లు అందుబాటులో ఉంటాయి.

### చిన్నపిల్లల భద్రత కోసం

అలాగే చిన్నపిల్లల భద్రత కోసం వారి చేతులకు రిస్ట్ బ్యాండ్‌కడతారు.. దానిపై ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. శ్రీశైలంలో 12 హెల్ప్ డెస్క్, 10చోట్ల వైద్యం కోసం శిబిరాఏర్పాటు చేస్తున్నారు. వాహనాపార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా 40 ఎకరాల విస్తీర్ణంలో 12 చోట్ల ఏర్పాట్లు చేశారు. ఆలయం తరఫు నుంచి 12 బస్సు, బ్యాటరీ వాహనా6, కమాండర్ జీపు4 అందుబాటులో ఉంచుతారు. ఉచితంగా నడిచే బస్సు12 చోట్ల ఆగుతాయి.. భక్తుఈ బస్సుల్లో ఆలయానికి వెళ్లొచ్చు.

### క్యూలైన్ల పెంపు

. బ్రహ్మోత్సవాల సమయంలో గంటకు 6 వేల నుంచి 7 వేలమంది భక్తుస్వామివారిని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల సంఖ్యను పెంచి. ప్రణాళికసిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో శివ దీక్ష భక్తులకు స్పర్శ దర్శనం ఉంటుంది తెలిపారు. భక్తుశ్రీశైలం ఆలయ వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. శ్రీశైలం వచ్చే భక్తువన్‌స్టాప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తున్నారు.. అక్కడ సమాచారం మొత్తం అందుబాటులో ఉంటుందంటున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రోటోకాల్ దర్శనానికి వచ్చేవారికి మూడుసార్లు మాత్రమే అవకాశం కల్పించారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు.. మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు.. రాత్రి 7 నుంచి 7.30 గంటల సమయంలో మాత్రమే రావాలని సూచిస్తున్నారు.

### అరగంటలో దర్శనం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటంతో అతిశీఘ్ర (రూ.500), శీఘ్ర దర్శనం (రూ.300) టికెట్లు కొనుగోచేసిన భక్తులకు కేవలం అరగంటలోనే దర్శనం చేసుకునేలా ప్లాన్ చేశారు ఆలయ అధికారు. ఉచిత దర్శనం భక్తుకేవలం 40 నిమిషాల నుంచి గంటన్నరలోపే దర్శనం పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

సత్యగోపాల్
హైదరాబాద్

## శివ-శక్తి ఒకేచోట

కృతయుగంలో శిలాద అనే మహర్షి సంతానంకోసం శివుడిని పూజించాడట. పరమేశ్వరుడు అనుగ్రహించి... ఆ మహర్షికి ఇద్దరు కుమారుకలగడంతో వారికి నందికేశ్వరుడు, పర్వతుడు అని పేర్లు పెట్టాడట. కొంతకాలానికి నందికేశుడు శివుని పూజించి స్వామికి వాహనంగా మారితే, పర్వతుడు కూడా తపస్సు చేసి.. తనపైన కొదీరమంటూ స్వామిని వేడుకున్నాడట. ఆ పర్వతం పైనే శివుడు స్వయంభువుగా వెలిశాడనీ, అదే ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటనీ అంటారు. ఇక, దక్షయజ్ఞం సమయంలో... తండ్రి వల్ల అవమానానికి గురైన సతీదేవి అగ్నిలో దూకి ఆత్మాహుతికి యత్నించగా శివుడు సతీదేవి శరీరాన్ని భుజాన వేసుకుని విలయతాండవం చేశాడు. ఆ ప్రళయాన్ని ఆపడం కోసం మహావిష్ణువు సుదర్శన చక్రంతో సతీదేవి శరీరాన్ని ఖండించడంతో ఆ భాగాపచోట్ల పడి ఆ ప్రదేశాలన్నీ శక్తిపీఠాగా వెలిశాయి. వాటిల్లో మెడ భాగం పడిన ప్రదేశమే శ్రీశైలమనీ... అందుకే ఈ ప్రాంతాన్ని శివశక్తి క్షేత్రమనీ అంటారు.

**ఆదిపరాశక్తి భ్రమరాంబిక :** క్కడి ఆదిపరాశక్తికి భ్రమరాంబిక అనే పేరు రావడం వెనుకా ఒక కథ ఉంది. ఒకప్పుడు అరుణాసురుడు అనే రాక్షసుడు గాయత్రీ మంత్రాన్ని జపించి మరణం లేకుండా వరం పొందాడట. అది తెలిసి



దేవతజగన్మాతను ప్రార్థించడంతో... గాయత్రీమంత్రం జపిస్తున్నంతవరకూ అతడిని ఎవరూ ఏమీ చేయలేరని చెప్పిందట. దేవతఓ పథకం ప్రకారం తమ గురువైన బృహస్పతిని అరుణాసురుడి దగ్గరకు పంపించారు. అలా వెళ్లిన బృహస్పతి తాను కూడా గాయత్రీమాత భక్తుడినని అరుణాసురుడితో చెప్పడంతో... దేవతపూజించే అమ్మవారిని తాను పూజించనంటూ ఆ రాక్షసుడు మంత్ర జపాన్ని ఆపేశాడు. అప్పుడు ఆదిపరాశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంఖ్యాకంగా భ్రమరాలను సృష్టించిందట. అవన్నీ అరుణాసురుడినీ, అతడి సైన్యాన్నీ సంహరించడంతో అమ్మవారికి భ్రమరాంబిక అనే పేరు వచ్చిందనీ చెబుతారు.



## ప్రకృతి ఒడిలో.. పాదయాత్ర

పార్వతి... ప్రకృతి స్వరూపిణి. శ్రీశైలం చుట్టూ ఉన్న అడవి ఆ తల్లి అవతారమనే అంటారు భక్తు. ఆ అడవిలో కాలినడకన ప్రయాణించడమంటే పార్వతమ్మ వెచ్చటి పొత్తిళ్లలో తలదాచుకోవడమే... ఆ పాద యాత్ర తర్వాత మల్లికార్జునుని కొలవడమంటే అమ్మ ఒడి నుంచి వచ్చి అయ్య దీవెననిండారా అందుకోవడమేనని భావిస్తారు భక్తు. అందుకే శివరాత్రికి కాస్త ముందు ఈ పాదయాత్రకి అటవీశాఖ అనుమతించగానే వేలాదిమంది తరలివస్తుంటారు.. అటవీశాఖ ప్రస్తుతం అనుమతిస్తున్న వెంకటాపురం– నాగూటి– భీముని కొలను పాదయాత్ర మార్గం... శ్రీశైలాన్ని చేరుకునే ప్రాచీన దారుల్లో ఒకటి. రాయలసీమ నూలల నుంచీ వచ్చేవాళ్లు కర్నూజిల్లా వెంకటాపురానికి వాహనాల్లో చేరుకుంటారు. అక్కడి నుంచే పాదయాత్ర మొదలవుతుంది. అలా... ఓ మూడు కిలోమీటర్లు పంటపొలాల దారిలో నడిచి ముర్తుజావలి దర్గావద్దకు చేరుకుంటారు భక్తు. హిందూ ముస్లిముల ఐక్యతకి సంకేతంలా భక్తుఇక్కడ మొక్కుతీర్చుకోవాలన్నది ఐతిహ్యం. ఇక్కడి నుంచి నాగు అడుగువేస్తే... దట్టమైన అరణ్యంలోకి అడుగుపెడుతున్నామనడానికి సంకేతంగా కీచురాళ్ల రొద మొదలవుతుంది.

# నమీబియాపై భారత్ ఫోకస్



ఫిబ్రవరి 12న నమీబియాతో జరిగే మ్యాచ్ కోసం భారత్ ఢిల్లీకి చేరుకుంటుంది, రెండు పాయింట్లు భద్రంగా ఉండి, బాహ్యంగా ఆత్మవిశ్వాసం చెక్కుచెదరకుండా ఉంటుంది. అయినప్పటికీ, ఖూూపై విజయం వెనుక ఓదార్పు కంటే ఉపయోగకరమైన విషయం ఉంది: ముఖ్యమైనంత ముందుగానే ఇచ్చిన హెచ్చరిక.ట20 ప్రపంచ కప్ పోటీదారులు ఎక్కడ దుర్బలంగా ఉన్నారో ముందుగా సూచించకుండా అరుదుగా తొలగిస్తుంది. వాంఖడేలో, భారతదేశం అలాంటి సంకేతాన్ని తట్టుకుంది. అనుభవం, లోతు మరియు ఒత్తిడిలో ప్రశాంతత ద్వారా విజయం రూపొందించబడింది, కానీ బలమైన ప్రత్యర్థులు దాడి చేయడానికి వెనుకాడరని ఇది తప్పు రేఖలను కూడా బహిర్గతం చేసింది.ఇది బేషరతుగా జరుపుకోవడానికి ఒక విజయం కాదు. ఇది ఒత్తిడి పరీక్ష - మరియు స్పష్టతను అందించేది.బ్యాటింగ్ ఒ నిర్మాణాత్మక ప్రమాదం భారతదేశం యొక్క బ్యాటింగ్ లోతు కాగితంపై బలంగా ఉంది, కానీ ఖూూతో జరిగిన పతనం నిర్మాణాత్మక ప్రమాదాన్ని వెల్లడించింది. పవర్ప్లేలో ఐదు వికెట్లకు 45 పరుగుల వద్ద, భారతదేశం కొత్తదనం లేదా అదృష్టం ద్వారా ఓడిపోలేదు; క్రమశిక్షణ కలిగిన పేస్-ఆఫ్ బౌలింగ్కు వ్యతిరేకంగా వారు అసహనం మరియు పేలవమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా ఓడిపోయారు.ఆరు వికెట్లు సింగిల్-డిజిట్ స్కోర్ల కోసం, రెండు పరుగులు లేకుండానే పడిపోయాయి. ఇది దశ-నిర్దిష్ట వైఫల్యం కాదు. ఇది క్రమబద్ధంగా ఉంది.భారతదేశం యొక్క టాప్ ఆర్డర్ శోషణ కంటే ఉద్దేశం చుట్టూ రూపొందించబడింది. ఆ విధానం చదునైన ఉపరితలాలు మరియు తక్షణ మొమెంటంపై వృద్ధి చెందుతుంది, కానీ బౌలర్లు పేస్, క్లోజ్ యాంగిల్స్ మరియు వెడల్పును తిరస్కరించినప్పుడు అది పెళుసుగా మారుతుంది. ఆ పరిస్థితులలో, స్పష్టంగా నిర్వచించబడిన ఇన్నింగ్స్ హోల్డర్ లేకపోవడం - 7 నుండి 14 ఓవర్లను స్థిరీకరించే పనిలో ఉన్న బ్యాటర్ - స్పష్టంగా కనిపిస్తుంది.సూర్య కుమార్ యాదవ్ ఆ పాత్రను సహజంగానే స్వీకరించాడు, నియంత్రణతో అధికారం కలిపిన 49 బంతుల్లో 84 పరుగులు చేశాడు. కానీ అలాంటి రెస్క్యూ చర్యలను డిఫాల్ట్ పరిష్కారాలుగా సంస్థాగతీకరించలేము. నమీబియాపై, భారతదేశం ఉద్దేశపూర్వకంగా సంయమనాన్ని దూకుడుగా సాధన చేయడం మంచిది. సరిగ్గా గెలవడం కంటే సౌకర్యవంతంగా గెలవడం ముఖ్యం.అస్థిరమైన మిడిల్ టోర్నమెంట్ తీవ్రతరం కావడానికి ముందు ఒక దశ దృష్టిని కోరితే, అది మిడిల్ ఓవర్లు. వాంఖడేలో 7 మరియు 15 ఓవర్ల మధ్య, భారతదేశం జడత్వం మరియు మితిమీరిన మధ్య ఊగిసలాడింది. సింగిల్స్ సన్నగా ఉన్నాయి, బౌండరీలు బలవంతంగా, దాదాపు అరుదుగా ఉన్నాయి మరియు స్కోర్బోర్డ్ ఒత్తిడి గణితశాస్త్రం కంటే మానసికంగా మారింది.నమీబియా, తక్కువ అనుభవం ఉన్నప్పటికీ, క్రమశిక్షణ మరియు ఓపికతో ఉంటుంది. వారు ఫలితాలను బలవంతంగా రాబట్టడం కంటే తప్పుల కోసం వేచి ఉంటారు. కాబట్టి, భారతదేశం ఈ మ్యాచ్ను నియంత్రణ కోసం ఒక ప్రయోగశాలగా పరిగణించాలి.లక్ష్యం సూటిగా ఉంటుంది: భ్రమణానికి ప్రాధాన్యత ఇవ్వడం, భాగస్వామ్యాలను నిర్మించడం మరియు వేగాన్ని నిర్వహించడం. ఈ దశలో భారత్ స్థిరంగా 45-55 పరుగులు జోడించగలిగితే, ఒక వికెట్ కంటే ఎక్కువ కోల్పోకుండా, వారి ముగింపు శక్తి నిర్ణయాత్మకంగా మారుతుంది.ఇది దూకుడు నుండి వెనక్కి తగ్గడం కాదు, దానికి మెరుగులు దిద్దడం.నాయకత్వ క్షణం ఖూూ మ్యాచ్ యొక్క నిశ్శబ్ద సానుకూల అంశాలలో ఒకటి సూర్య కుమార్ యాదవ్ ముట్టడిలో కెప్టెన్సీ. అతని ఇన్నింగ్స్ వృద్ధి చెందలేదు మరియు పరిస్థితుల అవగాహనతో సమృద్ధిగా ఉంది. అతను ఉపరితలాన్ని చదివాడు, సహనాన్ని విశ్వసించాడు మరియు ముందుగానే కాకుండా ఆలస్యంగా స్పందించాడు. ఆ స్పష్టత ఇప్పుడు శ× అంతటా విస్తరించాలి. ఈ స్థాయిలో, క్రికెట్ స్వేచ్ఛ గురించి తక్కువ మరియు పనితీరు గురించి ఎక్కువ. పాత్రలు ఖచ్చితంగా ఉండాలి మరియు ప్రతిఘటన రేంజ్-హిట్టింగ్ వలె విలువైనది.ఢిల్లీ యొక్క నెమ్మదిగా ఉన్న ఉపరితలం ఆ అవగాహనను మళ్ళీ పరీక్షిస్తుంది.బౌలింగ్ హామీ బ్యాటింగ్ ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, బౌలింగ్ భరోసాను అందించింది. హర్షిత్ రాణా గాయం తర్వాత మహ్మద్ సిరాజ్ తిరిగి రావడం భారతదేశం యొక్క న్యూ-బాల్ అధికారాన్ని పునరుద్ధాటించింది. అర్ష్దీప్ సింగ్తో పాటు, భారతదేశం ఎడమ-కుడి పేస్ కలయికను కలిగి ఉంది, ఇది ప్రారంభంలో ఒత్తిడిని సృష్టించి దానిని నిలబెట్టుకోగలదు.మరింత ముఖ్యంగా, అక్షర్ పటేల్ మరియు వరుణ్ చక్రవర్తి స్పిన్ జత భారతదేశ మిడిల్ ఓవర్ల నియంత్రణను పునరుద్ధాటించింది. వారి ఖచ్చితత్వం, సూక్ష్మ వైవిధ్యాలు మరియు వికెట్-టు-వికెట్ క్రమశిక్షణ ఈ ఫార్మాట్లో భారతదేశానికి గొప్ప ప్రయోజనాలుగా మిగిలిపోయాయి.ఢిల్లీలో మంచు ప్రధాన పాత్ర పోషించే అవకాశం లేనందున, ప్రయోగం కంటే స్థిరత్వం మార్గదర్శక సూత్రంగా ఉండాలి.ఫీల్డింగ్ ఫోకస్ ఖూూ కి వ్యతిరేకంగా భారతదేశం యొక్క ఫీల్డింగ్ పదునైనది మరియు ఉద్దేశపూర్వకంగా ఉంది. ఆ ప్రమాణం చర్చించదగినదిగా ఉండకూడదు. పెద్ద కారణాల వల్ల, తీర్పు మరియు కమ్యూనికేషన్ అథ్లెటిసిజం వలె కీలకం అవుతాయి. నమీబియా ప్రత్యర్థులను అధిగమించడం కంటే బలవంతపు లోపాలపై అభివృద్ధి చెందుతుంది, కాబట్టి ప్రమాదాలలో ఎలాంటి ప్రమాదమూ జరుగుతుంది.గౌరవ ప్రక్రియ నమీబియా ముఖ్యాంశాలను ఆక్రమింపజేయకపోవచ్చు, కానీ అది వ్యవస్థీకృతమైనది, ఓపిక మరియు వ్యూహాత్మకంగా అవగాహన కలిగి ఉంటుంది. కాబట్టి భారతదేశం యొక్క విధానం ప్రదర్శన కంటే వృత్తిపరంగా ఉండాలి.

# ధోనీ లా సూర్య



ఒత్తిడి పరిస్థితులలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శించే ప్రశాంతమైన ఆత్మవిశ్వాసం, దిగ్గజం ఎంఎస్ ధోనీ తన క్రికెట్ కెరీర్లో ప్రదర్శించిన సంయమనాన్ని గుర్తుచేస్తుందని యూఎస్ఏ స్పిన్నర్ హర్మీత్ సింగ్ అన్నాడు. శనివారం ఇక్కడ భారత్, యూఎస్ఏ మధ్య జరిగిన టీ20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్లో సూర్యకుమార్ తన అనుభవాన్ని ఉపయోగించి, ఆతిథ్య జట్టును కష్టాల నుండి గట్టెక్కించాడు. అతని 49 బంతుల్లో 84 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ రెండు జట్ల మధ్య తేడాను స్పష్టంగా చూపింది. "ఖచ్చితంగా, మేమంతా అలాంటివన్నీ ఊహించుకునేవాళ్లం, కానీ అతనికి విజయం ఆలస్యంగా వచ్చింది. అతను ఎప్పుడూ అలాగే ఉండేవాడు... నా ఉద్దేశంలో, ఇప్పుడు అతనిలో ఎంఎస్ ధోనీ తన కెరీర్ చివరి దశలో ప్రదర్శించిన సంయమనం ఉంది," అని సూర్యకుమార్ కెరీర్ ఈ విధంగా మారుతుందని తాము ఊహించామా అని అడిగినప్పుడు హర్మీత్ మ్యాచ్ తర్వాత విలేకరులతో చెప్పాడు. "ఒక స్ట్రోక్ ప్లేయర్గా అతనిలో ఉన్న నైపుణ్యంతో పాటు, అతను ఒక తెలివైన ఇన్నింగ్స్ ఆడి, మ్యాచ్ను ముగించి, ఒక సరైన ఇన్నింగ్స్ ఆడాడు." "విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్లలో ఉండే పరిణితిని నేను ప్రదర్శించాను, నేను ఒక పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాను. అనుభవంతో మరియు అతనికి అప్పగించిన బాధ్యతతో ఇలాగే జరుగుతుంది. అతను గొప్ప పని చేస్తున్నాడు," అని అతను జోడించాడు.వ్యక్తిగతంగా హర్మీత్ కూడా తన సొంతగడ్డపైకి తిరిగి రావడం ఆనందంగా భావించాడు. హార్దిక్ పాండ్యా మరియు అక్షర్ పటేల్లను అవుట్ చేసి 4-0-26-2 అనే అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు."మొదటగా, ఇది చాలా భావోద్వేగంగా ఉంది, కానీ ఇది కేవలం నా కథ మాత్రమే కాదు. ఇది మొత్తం జట్టు కథ, ప్రతి ఒక్కరూ ఆ ప్రయాణాన్ని అనుభవించారు, ప్రతి ఒక్కరూ వివిధ ప్రదేశాలు, నేపథ్యాలు మరియు సంస్కృతుల నుండి వచ్చారు మరియు వారి జీవితంలో ఎత్తుపల్లాలు చూశారు," అని అతను చెప్పాడు."ముఖ్య విషయం ఏమిటంటే, క్రికెట్ మనందరినీ ఏకం చేస్తుంది మరియు ఈ టోర్నమెంట్ను కొన్ని నెలల ముందుగానే ప్రకటించడం మంచిది, దానివల్ల నేను నా భావోద్వేగాలను అదుపులో పెట్టుకోగలిగాను," అని హర్మీత్ జోడించాడు.33 ఏళ్ల హర్మీత్, యూఎస్ఏ కొన్ని అవకాశాలను చేజార్చుకోవడం వల్లే భారత్ మ్యాచ్ను గెలుచుకుందని అన్నాడు.

"మేము కొన్నిసార్లు ఫీల్డింగ్లో తప్పులు చేయకపోయి ఉంటే, (భారత్ ఇన్నింగ్స్) సుమారు 120 పరుగుల వద్ద ముగిసి ఉండేది, అది జట్టుకు సహాయపడి మరిన్ని అవకాశాలను సృష్టించి ఉండేది. మొత్తంగా, ప్రదర్శన పట్ల నేను సంతోషంగా ఉన్నాను, కానీ మ్యాచ్ను ముగించలేకపోయినందుకు బాధగా ఉంది," అని అతను చెప్పాడు.ఇతరులను ప్రోత్సహించడంలో, ముఖ్యంగా షాడ్లీ వాన్ షాల్క్విక్ను షార్ట్ మరియు స్లో బంతులు వేయమని ప్రోత్సహించడంలో కూడా అతను చురుకైన పాత్ర పోషించాడు. అని అతను చెప్పాడు."కానీ ఒక సహచర ఆటగాడు వచ్చి 'ఇది సరైన డెలివరీ' అని చెప్పినప్పుడు, అది ఎప్పుడూ సహాయపడుతుంది మరియు నేను అదే చేయడానికి ప్రయత్నిస్తున్నాను." "ఇది క్రికెట్, ఎవరికైనా ఏదైనా జరగవచ్చు. అభిషేక్ శర్మ ఈరోజు సున్నా పరుగులకే అవుటయ్యాడు.

# ఆఫ్ఘన్‌పై కివీస్ విజయం



సోమవారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో న్యూజిలాండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యాన్ని 13 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. అంతేకాకుండా, టీ20 అంతర్జాతీయ క్రికెట్లో ఆఫ్ఘనిస్తాన్పై అత్యధిక పరుగుల ఛేదనను కూడా పూర్తి చేసింది. ఆసియా కప్ 2022లో శ్రీలంక సాధించిన 176 పరుగుల మునుపటి అత్యధిక ఛేదన రికార్డును అధిగమించింది. టిమ్ సీఫెర్ట్ 42 బంతుల్లో మూడు సిక్సర్లతో సహా 65 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, లాకీ ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే సాంప్రదాయ చెపాక్ పిచ్ లాగా లేదు, కానీ పేసర్లకు కూడా కొంత వేగాన్ని అందించింది.రెండు ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత సునాయాస ఛేదన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే న్యూజిలాండ్ రెండు వికెట్లు కోల్పోయి 14/2 స్కోరుతో కష్టాల్లో పడింది. అయితే, సీఫెర్ట్ ఒక వైపు నుండి బాధ్యత తీసుకుని కేవలం 42 బంతుల్లో 65 పరుగులు చేసి జట్టును పటిష్టమైన స్థితికి చేర్చాడు. అతను గ్లెన్ ఫిలిప్స్తో కలిసి మూడో వికెట్కు 74 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. గ్లెన్ ఫిలిప్స్ 25 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఈ ఇద్దరూ కలిసి జట్టుకు ప్రత్యర్థిపై అద్భుతమైన విజయాన్ని అందించారు.మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ 182/6 పరుగులు చేసింది ఆఫ్ఘన్ జట్టు తరపున గుల్బదిన్ నైబ్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను కేవలం 35 బంతుల్లో నాలుగు సిక్సర్లతో సహా 63 పరుగులు చేశాడు. సెదిఖుల్లా అతల్ 29 పరుగులు చేయగా, రహ్మానుల్లా గుర్బాజ్ 27 పరుగులు అందించాడు. లాకీ ఫెర్గూసన్ తన వేగవంతమైన బౌలింగ్తో ప్రత్యర్థి బ్యాట్స్మెన్లను ఇబ్బంది పెట్టి రెండు వికెట్లు పడగొట్టాడు. మాట్ హెన్రీ, జాకబ్ డఫీ మరియు రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు. న్యూజిలాండ్ గ్రూప్ డిలో అగ్రస్థానానికి చేరుకుంది న్యూజిలాండ్ గ్రూప్ డిలో అగ్రస్థానాన్ని ఆక్రమించింది, ఈ గ్రూప్లో ఆఫ్ఘనిస్తాన్ మరియు దక్షిణాఫ్రికా వంటి జట్లు కూడా ఉన్నాయి. ఈ గ్రూప్ నుండి కేవలం రెండు జట్లు మాత్రమే సూపర్ 8కి చేరుకుంటాయి, కాబట్టి ఈ విజయం బ్లాక్క్యాప్స్కు చాలా కీలకం. ఇప్పుడు వారికి రెండు పాయింట్లతో పాటు ం1.162 నెట్ రన్ రేట్ ఉంది, అయితే ఆఫ్ఘనిస్తాన్ సున్నా పాయింట్లతో -1.162 నెట్ రన్ రేట్ను కలిగి

# ఢిల్లీ ఓపెన్ 2026: నాగల్ హైలైట్



గ్రేట్ బ్రిటన్కు చెందిన జే క్లార్క్ ఢిల్లీ ఓపెన్ 2026లో బలమైన అంతర్జాతీయ లైనప్కు నాయకత్వం వహిస్తాడు, భారత ఆటగాడు సుమిత్ నాగల్ స్థానిక పోటీదారులకు నాయకత్వం వహిస్తాడు. ఙ్యూ ఛాలెంజర్ ఈవెంట్ ఫిబ్రవరి 16 నుండి 22 వరకు ఙూూ కాంప్లెక్స్లో జరగనుంది. భారతదేశంలోని ప్రముఖ సింగిల్స్ ఆటగాడు మరియు సింగిల్స్ మెయిన్ డ్రాలోకి నేరుగా ప్రవేశించిన ఏకైక భారతీయుడు అయిన నాగల్ స్థానిక అభిమానులకు ప్రధాన హైలైట్ అవుతాడు. ఛాలెంజర్ సర్క్యూట్లో క్రమం తప్పకుండా పాల్గొనే నాగల్, స్థిరంగా అగ్ర స్థాయిలో ఆడాడు మరియు న్యూఢిల్లీలోని సుపరిచితమైన పరిస్థితులను ఉపయోగించుకోవాలని చూస్తాడు. సంవత్సరాలుగా, టోర్నమెంట్ బలమైన ఫీల్డ్లు మరియు ఉన్నత స్థాయి పోటీని కలిగి ఉండటంలో ఖ్యాతిని సంపాదించుకుంది, పురుషుల టెన్నిస్లో అగ్ర ర్యాంకుల్లోకి ప్రవేశించడానికి దగ్గరగా ఉన్న ఆటగాళ్లను ఆకర్షిస్తుంది.ఢిల్లీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ (ఙూూ) అధ్యక్షుడు రోహిత్ రాజ్పాల్, ఈవెంట్కు ముందు భారత టెన్నిస్కు టోర్నమెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు."ఢిల్లీ ఓపెన్ ఈ ప్రాంతంలో అత్యంత పోటీతత్వం కలిగిన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే ఛాలెంజర్ ఈవెంట్లలో ఒకటిగా స్థిరపడింది. సంవత్సరాలుగా, ఈ టోర్నమెంట్ భారతీయ ప్రతిభను అంతర్జాతీయ పోటీతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది, మా ఆటగాళ్లకు స్వదేశంలో పోటీ పడటం యొక్క అమూల్యమైన ప్రయోజనాన్ని అందించింది మరియు అభిమానులకు ప్రపంచ స్థాయి టెన్నిస్ను దగ్గరగా అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది" అని రాజ్పాల్ అన్నారు.ఈ మైదానంలో ప్రతిభావంతులైన జపాన్ యువకుడు రే సకామాటో, అతని స్వదేశీయుడుఢిల్లీ ఓపెన్ ఈ ప్రాంతంలో అత్యంత పోటీతత్వం కలిగిన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే ఛాలెంజర్ ఈవెంట్లలో ఒకటిగా స్థిరపడింది. సంవత్సరాలుగా, ఈ టోర్నమెంట్ భారతీయ ప్రతిభను అంతర్జాతీయ పోటీతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది, రియో నోగుచి మరియు కజకిస్తాన్కు చెందిన బీబిట్ జుకాయేవ్ కూడా ఉన్నారు, ఇది బలమైన ఆసియా ఉనికిని హైలైట్ చేస్తుంది."ఙూూ మరియు దేశవ్యాప్తంగా శిక్షణ పొందుతున్న యువ ఆటగాళ్లకు ఇది అందించే ప్రేరణ కూడా అంతే ముఖ్యమైనది, అంతర్జాతీయ వేదికకు మార్గం నిజమైనది మరియు సాధించదగినది ధమ్నే మరియు కరణ్ సింగ్ ఫిబ్రవరి 15న జరిగే సింగిల్స్ క్వాలిఫయర్లో పోటీపడతారు, టోర్నమెంట్కు దేశీయ ఉత్సాహాన్ని జోడిస్తారు.

# బార్సిలోనా 3-0 తో విజయం



శనివారం బార్సిలోనా జట్టు మల్లోర్కాపై 3-0 తేడాతో విజయం సాధించి లా లిగాలో నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉండటంతో రాబర్ట్ లెవాండోవ్స్కీ మరియు లామైన్ యమల్ గోల్స్ చేయడంతో బార్సిలోనా జట్టు లా లిగాలో 3-0 తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. అల్వారో అర్బెలోవా జట్టు ఆదివారం వాలెన్సియాను సందర్శించే ముందు ఛాంపియన్లు రియల్ మాడ్రిడ్ కంటే రెండవ స్థానంలో తేడాను పెంచారు, పాక్షికంగా తిరిగి తెరిచిన క్యాంప్ నౌ స్టేడియంలో మార్క్ బెర్నాల్ కూడా చివరిలో గోల్ చేశాడు. లెవాండోవ్స్కీ గోల్ బ్రేక్ సమయానికి వారిని ముందుకు తీసుకెళ్లినప్పటికీ, బార్సిలోనా మొదటి అర్ధభాగం ప్రదర్శన మందకొడిగా ఉంది. "నేను సంతోషంగా లేను... మేము మా స్థాయిలో లేము, ఆట మరియు పాసింగ్ చాలా నెమ్మదిగా ఉంది" అని ఫ్లిక్ ఒప్పుకున్నాడు, అతను ముందుకు వెళ్లడానికి తన జట్టు నుండి ఎక్కువ డిమాండ్ చేశాడు. "మొదటి అర్ధభాగం బార్సియా ఎలా ఆడాలనుకుంటుందో కాదు, (కానీ) రెండవ అర్ధభాగం చాలా మెరుగ్గా ఉంది."మల్లోర్కా టార్గెట్ మ్యాన్ వేదత్ మురికి ప్రారంభంలోనే దగ్గరగా వచ్చాడు, అతను వెనుక పోస్ట్ వద్ద జారిపడి సైడ్ నెట్టింగ్ను తాకాడు, జాన్ వర్జిలి షాట్ను జోన్ గార్సియా సేవ్ చేశాడు.బార్కా ఆటలో నిర్లక్ష్యంగా ప్రారంభమైన తర్వాత మార్కస్ రాష్ఫోర్డ్ ఆటలో కొంత అత్యవసరతను జోడించాడు, ఎడమ నుండి కట్ చేసిన తర్వాత దూరంగా ఉన్న పోస్ట్కు అంగుళాల వెడల్పులో వంగిపోయాడు.ఇంగ్లాండ్ అంతర్జాతీయ ఆటగాడు కొట్టిన బ్లాక్ షాట్ ఓపెనర్కు దారితీసింది, డాని ఓల్మో రీబౌండ్ను లెవాండోవ్స్కీకి దగ్గరి నుండి కొట్టి ముగించాడు.రాష్ఫోర్డ్ యొక్క ప్రమాదకరమైన ఫ్రీ-కిక్ను మల్లోర్కా స్టాపర్ లియో రోమన్ బార్పైకి వేశాడు మరియు జూల్స్ కౌండే రీబౌండ్ను అతని మార్గంలోకి పంపడంతో యామల్ పాయింట్-బ్లాంక్ రేంజ్ నుండి మిస్ అయ్యాడు.18 ఏళ్ల అతను రెండవ భాగంలో ఏరియా వెలుపల నుండి అద్భుతమైన షాట్తో సరిదిద్దుకున్నాడు, దీని వలన రోమన్కు ఎటువంటి అవకాశం లేకుండా పోయింది.సీజన్లో యామల్ తన అత్యుత్తమ ఫామ్లో ఉన్న నాలుగు ఆటలలో ఇది అతని నాల్గవ గోల్."అతను రెండవ సగం మరియు గోల్ కోసం తన శక్తిని నిలుపుకున్నాడు. లామిన్ అద్భుతమైనవాడు," అని ఫ్లిక్ అన్నాడు.బెర్నాల్ పురోగతి బార్కా విస్తృత ఆధిక్యాన్ని సాధించగలిగే విధంగా మిడ్ఫీల్డర్ మార్క్ కాసాడో క్రాస్బార్ను దారి మళ్లించే ప్రయత్నంతో కొట్టాడు.మరో ఎండ్లో, గార్సియా ఆంటోనియో సాంచెజ్ను అడ్డుకునేందుకు మంచి సేవ్తో తన క్లీన్ షీట్ను సాధించాడు, బెర్నాల్ బార్కా విజయాన్ని ముగించే ముందు.18 ఏళ్ల మిడ్ఫీల్డర్ మల్లోర్కా డిఫెన్స్ వెనుకకు దూసుకెళ్లాడు, షూటింగ్ యాంగిల్ను తెరవడానికి ప్రశాంతతను ప్రదర్శించాడు మరియు డిఫ్లెక్షన్ సహాయంతో ముగించాడు, ఇది క్లబ్ కోసం అతని మొదటి గోల్.గత సీజన్ ప్రారంభంలో బెర్నాల్ మొదటి జట్టులోకి అడుగుపెట్టాడు కానీ ఆగస్టు 2024లో తీవ్రమైన మోకాలి గాయం అతన్ని దాదాపు ఒక సంవత్సరం పాటు జట్టుకు దూరంగా ఉంచింది మరియు అతని పురోగతిని ఆలస్యం చేసింది."ఒక ఆటగాడికి ఇంత తీవ్రమైన గాయం అయినప్పుడు అది అతనికి చాలా ఆనందంగా ఉంది, మనమందరం దానిని అనుభవిస్తున్నాము, మేము అతనితో బాధపడ్డాము... నేను అతని కోసం చాలా సంతోషంగా ఉన్నాను" అని కాసాడో మోవిస్టార్తో అన్నారు.సాధారణంగా మిడ్ఫీల్డ్ బేస్లో ఆడే బెర్నాల్, క్లబ్ కోసం మొదటిసారి స్కోరింగ్ చేయడం తన గాయం తర్వాత భావోద్వేగ క్షణం అని ఒప్పుకున్నాడు."నేను స్కోర్ చేసినప్పుడు గత సంవత్సరం నాకు ఎంత కఠినంగా నా కుటుంబానికి కూడా, నేను వారి గురించి కూడా ఆలోచించాను" అని బెర్నాల్ అన్నారు.



సూర్య www.suryaa.com

# సినిమా

# ఫౌజీ టీమ్ కీలక నిర్ణయం



టాలీవుడ్ లో కొన్ని రోజులుగా హీరోల బాడీ డబుల్స్, డూప్స్ యూజ్ చేయడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా భారీ యాక్షన్ సీన్స్ ఉన్న సినిమాల్లో కొందరు హీరోల స్థానంలో డూప్స్ ఎక్కువగా వాడుతున్నారనే విమర్శలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. రీసెంట్ గా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ మూవీ ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఆ చర్చ మరింత ముదిరింది. థియేటర్లలో పెద్దగా కనిపించని కొన్ని విషయాలు, ఓటీటీలో క్లియర్ గా కనిపించడంతో ఆ మూవీలో బాడీ డబుల్స్ వినియోగం ఎక్కువగా ఉందంటూ నెట్టింట ట్రోల్స్ చక్కర్లు కొడుతున్నాయి. వీడియో క్లిప్స్ షేర్ చేస్తూ.. సినిమాలో అన్ని ఎక్కువ సీన్స్ లో యూజ్ చేయాలా అంటూ నెటిజన్లు, సినీ ప్రియులు.. చాలా మంది ఫ్యాన్స్ కూడా విమర్శిస్తున్నారు. దీంతో ప్రభాస్ నటిస్తున్న కొత్త మూవీ ఫౌజీ టీమ్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఆ సినిమాను హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఎలమంచిలి భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా.. హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తోంది. ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న మూవీలో ప్రభాస్ ఓ సైనికుడిగా కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుగుతుండగా.. సినిమాను రియాలిస్టిక్ గా చూపించడానికే మేకర్స్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారట. ఈ ఏడాదిలోనే మూవీ రిలీజ్ కానుండగా.. సుమారు 100 నుంచి 120 రోజుల షూటింగ్ ఇంకా మిగిలి ఉందని ఇప్పుడు తెలుస్తోంది. అందులో ఎక్కువ రోజులు యాక్షన్ ఎపిసోడ్స్ కే కేటాయించారని సమాచారం. అయితే ఆ యాక్షన్ సన్నివేశాల్లో పాజిబుల్ అయినంత వరకు ప్రభాస్ స్వయంగా యాక్ట్ చేయాలనే కండీషన్ ను మేకర్స్ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప డూప్స్ లేదా బాడీ డబుల్స్ వాడకూడదని డిసైడ్ అయిందట. అయితే ప్రభాస్ సినిమాలకు వరల్డ్ వైడ్ గా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటంతో.. ఆయన స్వయంగా స్టంట్స్ చేస్తేనే అసలైన థ్రిల్ వస్తుందని అభిమానులు, సినీ ప్రియులు ఎప్పుడూ భావిస్తారు. అందుకే రాజా సాబ్ విజయంలో కూడా ట్రోల్స్ వస్తున్నాయి. దీంతో వాటిని దృష్టిలో పెట్టుకునే ఫౌజీ టీమ్ నిర్ణయం తీసుకుందని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. సినిమాను మరింత రియలిస్టిక్ గా చూపించేందుకు ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రభాస్ నటిస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ స్పిరిట్ టీమ్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. యాక్షన్ సన్నివేశాల్లో హీరోకే ఫస్ట్ ఇంపార్టెన్స్ ఇవ్వాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.

## మార్చి రెండో వారంలో

# "ఆర్ కె దీక్ష"



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం "ఆర్ కే దీక్ష". ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో దర్శకనిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – లి మా "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో రిలీజ్ చేయాలని నిర్ణయించాం. అప్పటికి విద్యార్థుల పరీక్షలు కూడా పూర్తవుతాయి. వాస్తవానికి మేము ఈ సంక్రాంతి పండక్కే సినిమా విడుదల చేయాలని అనుకున్నాం కానీ ఇంకా క్వాలిటీగా మూవీ సీజీ వర్క్ చేయించడంతో ఆలస్యమైంది. "ఆర్ కే దీక్ష" అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా. పట్టుదలగా ప్రయత్నిస్తే విజయం సాధ్యమనే మంచి సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుంది. లవ్, యాక్షన్, ఎమోషన్ వంటి అన్ని అంశాలుంటాయి. మా మూవీ సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మధు ప్రియ మూడు పాటలు పాడింది. అక్సఖాన్ చేసిన సాంగ్ స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ మురళీ నాయక్ తో పాటు ఇతర వీర జవాన్ల కీర్తిని ప్రశంసిస్తూ ఒక మంచి పాట రూపొందించాం అన్నారు.

## రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా

# 'వాట్స్ అప్ నరేష్'



యూత్ ఫుల్, కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్ చిత్రాలు ఇప్పుడు థియేటర్లో ఎక్కువగా విజయాన్ని సాధిస్తున్నాయి. యూత్‌ని టార్గెట్ చేసే చిత్రాలకు ఫుల్ డిమాండ్ ఉన్న క్రమంలో తాజాగా అలాంటి ఓ చిత్రమే రూపుదిద్దుకుంటోంది. 'బలగం' తర్వాత కావ్య కళ్యాణ్‌రామ్.. 'కొత్తపోరదు' తర్వాత అన్వేష్ మైఖేల్ జంటగా రాబోతోన్న చిత్రం 'వాట్స్ అప్ నరేష్'. సివివి సినిమా బ్యానర్ మీద భాగ్యలక్ష్మీ చింత నిర్మించిన ఈ చిత్రానికి సివి విశాల్ దర్శకత్వం వహించారు. యూత్ ఫుల్, లవ్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను రిలీజ్ చేసి ఒక్కసారిగా అందరి దృష్టిని తమ వైపుకు తిప్పుకున్నారు. 'వాట్స్ అప్ నరేష్' గ్లింప్స్‌ని గమనిస్తే నరేష్ పాత్రలో అన్వేష్ మైఖేల్ చిల్ గాయ్‌లా కనిపిస్తున్నాడు. ఎనిమిది కోట్లు కట్నం ఇస్తే ఎన్ని కాలాలు అయినా వెయిట్ చేస్తా అనే డైలాగ్‌తో అతని పాత్రని పరిచయం చేశాడు. ఇక సాఫ్ట్ వేర్ లైఫ్, ప్రేమ, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక చివర్లో సింపుల్‌గా హాయ్ అంటూ హీరో, హీరోయిన్ల పాత్రల పరిచయం కూడా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపిస్తోంది.

# ఫిబ్రవరి 13న తెలుగులో రాబోతున్న 'చథా పచ్చ'

రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, ఇషాన్ ప్రధాన పాత్రల్లో షిహాన్ షౌకత్, రితేష్ ఎస్. రామకృష్ణన్ నిర్మాతలుగా అద్వైత్ నాయర్ తెరకెక్కించిన చిత్రం 'చథా పచ్చ : ది రింగ్ ఆఫ్ రౌడీస్'. మలయాళంలో విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోన్న ఈ మూవీని తెలుగులో ఫిబ్రవరి 13న సురేష్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున విడుదల చేస్తోంది. ఈ క్రమంలో టీం మీడియా ముందుకు వచ్చి చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో... రోషన్ మాథ్యూ మాట్లాడుతూ .. 'మా 'చథా పచ్చ' మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ టీంకు థాంక్స్. మేం ఎంతో కష్టపడి ఈ సినిమాని తీశాం. మలయాళంలో ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. అద్వైత్‌కి ఇది మొదటి చిత్రం. కథను చెప్పినప్పుడు నేను చాలా ఎగ్జైట్ అయ్యాను. అయితే ఇందులో ఓ స్పెషల్ కేమియో కారెక్టర్ ఉంది. ఆ పాత్రకి మమ్ముట్టి గారిని అప్రోచ్ అవ్వడం, మా కోసం ఆయన అంగీకరించడం గొప్ప విషయం. ఆయన పాత్ర ఈ సినిమాకి టర్నింగ్ పాయింట్‌లా ఉంటుంది. మా కోసం ముందుకు వచ్చి సపోర్ట్ చేసిన మమ్ముట్టి గారికి థాంక్స్. మేం పాత్రల కోసం, సినిమా కోసం రెజ్లింగ్ నేర్చుకున్నాం. మేం ప్రత్యేకంగా నాలుగు నెలల పాటు శిక్షణ కూడా తీసుకున్నాం. సినిమాని చూసిన ప్రేక్షకులంతా ఎంజాయ్ చేశారు. ఇక తెలుగు ఆడియెన్స్‌కి కూడా మా మూవీ ఆకట్టుకుంటుందని భావిస్తున్నాం. ఫిబ్రవరి 13న మా సినిమా రిలీజ్ అవుతోంది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇలా అందరితో కలిసి ఈ మూవీని చూడండి. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.



# "అమరావతికి ఆహ్వానం" ప్రీ రిలీజ్



శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన సినిమా "అమరావతికి ఆహ్వానం". డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ సినిమాను నిర్మించారు. "అమరావతికి ఆహ్వానం" సినిమా ఈ నెల 13న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు, నిర్మాత మురళి మోహన్, యంగ్ హీరో అశ్విన్ బాబు హాజరయ్యారు...ఈ కార్యక్రమంలో...ప్రముఖ నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ – తెలుగు సినిమా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. మనం ఆస్కార్ రేంజ్ సినిమాలు చేస్తున్నాం. అయితే అలాంటి భారీ చిత్రాలతో పాటు చిన్న సినిమాలు కూడా పరిశ్రమకు అవసరం. అలా రెగ్యులర్ గా చిన్న మూవీస్ నిర్మిస్తూ పరిశ్రమలో అందరికీ ఉపాధి కల్పిస్తున్నారు మా మిత్రులు శివ కంఠంనేని, వెంకటేశ్వరరావు... వారు నిర్మించిన "అమరావతికి ఆహ్వానం" సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

## నవ్వుల మోత మోగించిన

# 'ఫంకీ' ట్రైలర్



వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగు పెట్టనున్న 'ఫంకీ' చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు, 'ధీరే ధీరే', 'రట్టాటటావ్' పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. 'ఫంకీ' ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. కె.వి. అనుదీప్ శైలి కామెడీతో నవ్వులు పూయించింది. ప్రతి ఫ్రేమ్‌లో వినోదం ఉట్టిపడేలా రూపొందించిన ఈ ట్రైలర్, థియేటర్లలో నవ్వుల తుఫాన్ చూడబోతున్నామనే హామీ ఇచ్చింది. విశ్వక్ సేన్, కయాదు లోహర్ కలిసి తెరపై చురుకుగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరి.. చిత్రానికి కొత్త ఉత్సాహాన్ని, మరింత అందాన్ని జోడించింది. ప్రధాన తారాగణంతో పాటు ఇతర పాత్రలు కూడా నవ్వులు పూయిస్తూ 'ఫంకీ'ని పూర్తి స్థాయి వినోదభరిత చిత్రంగా మలిచాయి. మొత్తానికి ట్రైలర్ తో 'ఫంకీ' సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.

## అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కిన

# 'సీతా పయనం'



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ట్రైలర్ అందరినీ ఎమోషనల్‌గా టచ్ చేస్తోంది. 'అతను లిఫ్ట్ అడిగితే ఓకే అన్నాను.. ఇప్పుడు అతను నా పక్కనే కూర్చున్నాడు' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. బ్యూటీఫుల్ విజువల్స్, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ ఆడియెన్స్‌ను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. కారులో హీరో, హీరోయిన్లు చేసే ప్రయాణం.. వారిద్దరి మధ్య వచ్చే సీన్లు చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాయి. ఇక యాక్షన్ కింగ్ అర్జున్ పవర్ ఫుల్ ఎంట్రీ అదిరిపోయింది. యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రంలో మెయిన్ అస్సెట్‌గా నిలిచేట్టున్నాయి. ఈ ట్రైలర్‌లో యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా చేసిన పోరాట సన్నివేశాలు మరింత అట్రాక్షన్‌గా నిలిచాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044